# TELUGU CHRISTIAN LYRICS

పాట:1

అగ్ని మండించు -2

పరిశుద్ధాత్ముడా - నాలో అగ్ని మండించు -2

1. అగ్ని మండుచుండెనే - పొద కాలిపోలేదుగా
ఆ అగ్ని లో నుండే - నీవు మోషేను దర్శించినావే "అగ్ని"
2. అగ్ని కాల్చి వేసెనే - సిద్ధం చేసిన అర్పణను
ఆ అగ్ని ద్వారానే - నీవు గిద్యోన్ని ధైర్యపరచితివే "అగ్ని"
3. అగ్ని కాన రానందునా - వారు సిగ్గు పడిపోయిరే
నీ అగ్ని దిగిరాగా - నీవు ఏలియాను ఘన పరచినావే "అగ్ని"
4. ప్రాణ ఆత్మ శరీరము - నీకే అర్పించు చున్నానయ్యా
నీ ఆత్మ వరములతో - నను అలంకరించుమయా "అగ్ని"

పాట:2

అలల పైనే నడచినా నాదు యేసయ్యా- ఆదు కోవయ్యా .. (2)

గలిబిలిని నా కలవరములను - తొలగచేసిన కలుషహరుడా (2)

నాదు యేసయ్యా... ఆదు కోవయ్యా... నాదు యేసయ్యా

1. శుద్ధుడా నీ పిలుపు వింటిని - అద్దరికి నే పయన మైతిని (2)
ప్రొద్దుపోయెను భయము లాయెను - ఉద్ధరించగ స్వామి

రావా "ఆదు "

2. నట్టనడి సంద్రాన రేగెను- అట్టహాసపు పెనుతుఫాను (2)
 గట్టుచూడగా చాల దూరము - ఇట్టి శ్రమలలో చిక్కు కొంటిని
"ఆదు "

3. అలలు నాపై విసరి కొట్టగా - నావ నిండుగా నీరు చేరెను
(2)
 బ్రతుకులెంతో భారమాయెను - రేవు చేరే దారి లేదా "ఆదు "

4. మాట మాత్రపు సెలవు చేత - సూటిగా అద్భుతములెన్నో
(2)
 చాల చేసిన శక్తి మంతుడా - జాలి చూపి మమ్ము బ్రోవుమా
"ఆదు "

5. చిన్న జీవిత నావ నాది - నిన్నే గురిగా పయనమైతిని
 ఎన్నో శోధన లెన్నో భయములు - కన్న తండ్రి కానరావా
"ఆదు "

పాట:3

 అందాల తార అరుదించెనాకై - అంబర వీధిలో
 అవతారమూర్తి యేసయ్య కీర్తి - అవనిజాటుచున్
 ఆనందసంద్ర ముప్పొంగెనాలో - అమర కాంతిలో
 ఆది దేవుని చూడ ఆశింప మనసు - పయనమైతిని "అందాల"

1. విశ్వాశయాత్ర దూరమెంతైన - విందుగదోచెను
 వింతైన శాంతి వర్షించెనాలో - విజయ పథమున
 విశ్వాలనేలేడి దేవ కుమారుని - వీక్షించు దీక్షతో
 విరజిమ్మె బలము ప్రవహించె ప్రేమ విశ్రాంతి నొసగుచున్

"అందాల"
2. యెరూషలేము రాజనగరిలో - యేసుని వెదకుచు
ఎరిగిన దారి తొలగినవేళ - యెదలో కృంగితి
యేసయ్య తార యెప్పటివోలె - ఎదురాయె త్రోవలో
ఎంతో యబ్బుర పడుచు విస్మయ మొందుచు -
యేగితిస్వామి కడకు "అందాల"
3. ప్రభు జన్మ స్థలము పాకయేగాని - పరలోక సౌధమే
బాలుని జూడ జీవితమంత - పావనమాయెను
ప్రభు పాద పూజ ధీవెనకాగ - ప్రసరించె పుణ్యము
బ్రతుకే మందిరమాయె అర్పణలే సిరులాయె - ఫలియించె
ప్రార్థన "అందాల"

పాట: 4
అన్ని నామముల కన్న పై నామము యేసుని నామము
ఎన్ని తరములకైన ఘనపరచదగినది క్రీస్తేసు నామము
అ.ప: యేసు నామము - జయం జయము
సాతాను శక్తుల్ - లయం లయము
హల్లేలూయా - హోసన్న హల్లేలూయ - హల్లేలూయా -
ఆమేన్
1. పాపముల నుండి విడిపించును యేసుని నామము (2)
నిత్య నరకాగ్నిలో నుండి రక్షించును క్రీస్తేసు నామము (2)
2. సాతాను పై అధికారమిచ్చును శక్తి కలిగిన యేసున
నామము (2)
శత్రు సమూహం పై జయమునిచ్చెను జయశీలుడైన యేసుని

నామము (2)

పాట:5

అత్యున్నత సింహాసనముపై ఆసీనుడవైన నా దేవా
అత్యంత ప్రేమా స్వరూపివి నీవే ఆరాధింతును నిన్నే
ఆహాహా - హల్లెలూయా (3)అహాహా ఆమేన్ ...

1. ఆశ్చర్య కరుడా స్తోత్రం - ఆలోచన కర్త స్తోత్రం
బలమైన దేవా నిత్యుడగు తండ్రి - సమాదాన అధిపతి స్తోత్రం
2. కృపాసత్య సంపూర్ణుడా స్తోత్రం - కృపతో రక్షించితివే స్తోత్రం
నీ రక్తమిచ్చి విమోచించినావే - నా రక్షణ కర్త స్తోత్రం
3. మృత్యుంజయుడా స్తోత్రం - మహా ఘనుడా స్తోత్రం
మమ్ములను కొనిపోవా త్వరలో రానున్న - మేఘ వాహనుడా స్తోత్రం
4. ఆమేన్ అనువాడ స్తోత్రం - అల్ఫా ఓమేగా స్తోత్రం
అగ్నిజ్వాలల వంటి కన్నుల గలవాడా - అత్యున్నతుడా స్తోత్రం

పాట:6

ఆశ్చర్యమైన ప్రేమ కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది - 2
నన్ను జయించే నీప్రేమ

1. పరమును వీడిను ప్రేమ ధరలో -పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి, ఆదరించి, సేదదీర్చి, నిత్య జీవమిచ్చె

2. పావన యేసుని ప్రేమ సిలువలో పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి,జీవమిచ్చి జయమిచ్చి తన మహిమనిచ్చే
3. నాస్థితి జూపిన ప్రేమ నాపై జాలిని చూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగిలించి ముద్దాడి, కన్నీటిని తుడిచెను
4. శ్రమను సహించిన ప్రేమ నాకై శాపము నోర్చిన ప్రేమ
విడనాడనీ,ప్రేమదీ ఎన్నడు ఎడబాయనిది

పాట:7

ఆకాశ వాసులారా యెహోవాను స్తుతియించుడీ
ఉన్నత స్థలముల నివాసులారా యెహోవాను స్తుతి
యించుడీ...హల్లెలూయ "ఆకాశ"
1. ఆయన దూతలారా మరియు ఆయన సైన్యములారా
సూర్య చంద్ర తారలారా యెహోవాను
స్తుతియించుడీ..హల్లెలూయ "ఆకాశ"
2. సమస్త భుజనులారా మరియు జనముల అధిపతులారా
వృద్ధులు బాలురు, యవ్వనులారా యెహోవాను
స్తుతియించుడీ హల్లెలూయ "ఆకాశ"

పాట:8

ఆకశాన తార ఒకటి వెలసింది - ఉదయించెను రక్షకుడని
తెలిపింది
1. యూద దేశపు బెత్లెహేములో - కన్య మరియ గర్భమున
జన్మించె
తూర్పు దేశపు గొప్ప జ్ఞానులు - యూదుల రాజు ఎక్కడని

వెతికారు
తూరుపు దిక్కున చుక్కను కనుగొని - ఆనందభరితులై యేసుని చేరిరి
కానుకలిచ్చిరి పూజించిరి -

2. రాత్రివేళలో మంద కాసెడి - కాపరులకు ప్రభువు దూత ప్రకటించే
లోక ప్రజలకు మిగుల సంతసం - కలిగించెడి వర్తమానమందించే
క్రీస్తే శిశువుగా యేసుని పేరట - ముక్తిని గూర్చెడి రక్షకుడాయెగా
సంతోషగానముతో స్తుతియింతుము
"ఆకశాన"

పాట:9
ఆయనే నా సంగీతము - బలమైన కోటయును
జీవాధిపతియు ఆయనే జీవిత కాలమెల్ల స్తుతించెదను " ఆయనే"
1. స్తుతుల మధ్యలోన నివాసం చేసే - దూతలెల్ల పొగడే దేవుడాయనే
వేడుచుండు భక్తుల స్వరము విని - దిక్కులేని పిల్లలకు దేవుడాయనే "ఆయనే"
2. ఇద్దరు ముగ్గురు నామంబున - ఏకీభవించిన వారి మధ్యలోన

ఉండేదనినా మనదేవుని - కరములు తట్టి నిత్యం స్తుతించెదము "ఆయనే"
3. సృష్టికర్త క్రీస్తు యేసు నామమున - జీవితకాలమెల్ల కీర్తించెదను
ప్రభురాకడలో నిత్యముందును - మ్రొక్కెదం స్తుతించెదం పొగడెదము "ఆయనే"

పాట:10

ఆనంద యాత్ర ఇది ఆత్మీయ యాత్ర
యేసుతో నూతన యెరుషలేము యాత్ర

1. యేసుని రక్తము పాపములనుండి విడిపించును (2)
వేయి నోళ్ళతో స్తుతియించినను (2)
తీర్చ లేము ఆ ఋణమును (2)
2. రాత్రియు పగలును పాదములకు రాయి తగులాకుండ (2)
మనకు పరిచర్య చేయుటకొరకై (2)
దేవదుతలు మనకుండగా (2)
3. కృతజ్ఞత లేనివారు వేలకొలదిగ కూలినను (2)
కృపా వాక్యమునకు సాక్షులమై (2)
కృపవెంబడి కృపను పొందెదము (2)
4. ఆనందం ఆనందం యేసుని చూసే క్షణమాసనం (2)
ఆత్మానంద భరితులమై (2)
ఆగమన కాంక్షతో సాగెదం (2)

పాట: 11
ఆధారం నీవేనయ్యా ఆధారం నీవేనయ్యా
కాలం మారినా కష్టాలు తీరినా కారణం నీవేనయ్యా
యేసయ్యా కారణం నీవేనయ్యా
1. లోకం లో ఎన్నో జయాలు చూసాను నేనింత కాలం
అయినను ఎందుకో నెమ్మది లేదు (2)
సమధానం కొదువైనది యేసయ్యా (2) "ఆధారం"
2. ఐశ్వర్యం కొదువేమి లేదు కుటుంభములో కలతేమి లేదు (2)
అయినను ఎందుకో నెమ్మది లేదు (2)
సమధానం కొదువైనది యేసయ్యా (2) "ఆధారం"
3. నీ సేవకునిగా జీవింప హృదయంలో ఉన్నకోర్కెలను (2)
హృదయము నిచ్చావు నెమ్మది నొందా (2)
సాక్షిగా జీవింతును హల్లేలూయ సాక్షిగా జీవింతును

పాట:12
ఆరాధన ఆరాదన - స్తుతి ఆరాధన ఆరాధన
సత్యవంతుడా ఆరాధన - నిత్యుడగు దేవుడా ఆరాధన
1. యెహోవాయీరే ఆరాధన - చూచుకొను దేవుడా ఆరాధనా
2. యెహోవా రాఫా ఆరాధన - స్వస్థపరచు దేవుడా ఆరాధనా
3. యెహోవా షాలేం ఆరాధన - శాంతినిచ్చు దేవుడా ఆరాధనా

4. యెహోవా నిస్సీ ఆరాధన - జయమునిచ్చు దేవుడా ఆరాధనా

పాట:13

ఆరాధనా.... ఆరాధనా....స్తుతి ఆరాధనా.... ఆరాధనా....
ప్రభావముతో, సర్వశక్తితో తండ్రి నీకే ఆరాధనా.....

1. పరిశుద్ధాత్ముడా - నిన్నే ఆరాధింతును
ఆత్మనాధుడా - నిన్నే ఆరాధింతును (2)
జీవదాతవే - నిన్నే ఆరాధింతును
మహిమస్వరూపి - నిన్నే ఆరాధింతును(2) “ఆరాధనా”

2. యేసునాధుడా - నిన్నే ఆరాధింతును
పరిశుద్ధుడా - నిన్నే ఆరాధింతును(2)
మృత్యుంజయుడా - నిన్నే ఆరాధింతును
జీవనాధుడా - నిన్నే ఆరాధింతును(2) “ఆరాధనా”

3. సర్వశక్తుడ - నిన్నే ఆరాధింతును
ప్రేమనాధుడా - నిన్నే ఆరాధింతును(2)
మహోన్నతుడా - నిన్నే ఆరాధింతును
అత్యున్నతుడా - నిన్నే ఆరాధింతును(2) “ఆరాధనా”

పాట : 14

ఆరాధ నీయుడా నా చాలిన దేవుడా (2)
దివా రాత్రులు నీ నామస్మరణ "2" చేసినా నా కెంతోమేలు
స్తోత్రము స్తుతి స్తోత్రము - స్తోత్రము స్తుతి స్తోత్రము (2)

1. దూతలు నిత్యము స్తుతియింపగా- నాలుగు జీవులు కీర్తింపగా (2)
స్తుతుల మధ్యలో నివసించు దేవా(2) నాస్తుతి గీతము నీకే ప్రభువా
స్తోత్రము స్తుతి స్తోత్రము, స్తోత్రము స్తుతి స్తోత్రము (2)
2. సిలువలో మాకై మరణించినా- పరిశుద్ధ రక్తము చిందించినా (2)
వధింప బడినా ఓ గొర్రెపిల్ల (2) - యుగ, యుగములు నీకే మహిమ(2)
స్తోత్రము స్తుతి స్తోత్రము, స్తోత్రము స్తుతి స్తోత్రము (2)

పాట: 15

ఆరాధన అధిక స్తోత్రము - నాయేసుకే
నేనర్పింతును నా యేసుకే - నా సమస్తము "2"
1. పరమ దూత సైన్యము - నిన్ను కోరి స్తుతింపగా
వేనోళ్ళతో నే పాడెదన్ - నే పాపిని నన్ను చేకొనుము "2"
2. కరుణ ధార రుధిరము - నన్ను తాకి ప్రవహింపగా
నా పాపమంతయు తొలగిపోయెను - నా జీవితం నీకే అంకితం

పాట:16

ఆశ్రయదుర్గమా.... నా యేసయ్యా....
నవజీవన మార్గమునా.. నన్ను నడిపించుమా...
ఊహించలేనే నీ కృపలేని క్షణమును

కోపించుచునే వాత్సల్యమునాపై చూపినావే
ఆశ్రయదుర్గమా.... నా యేసయ్యా
1. లోక మర్యాధలు - మమకారాలు -గతించి పోవునే
ఆత్మీయులతో అక్షయ అనుబంధం అనుగ్రహించితివే... (2)
అందుకే ఈ స్తుతి, ఘన, మహిమల స్తోత్రాంజలి.....2
"ఆశ్రయ"
2. నాతో నీవు చేసిన నిబంధనలన్నియు నెర వేర్చు చుంటినే
నీతో చేసిన.. తీర్మానములు స్థిరపరచితివే...(2)
అందుకే ఈ స్తుతి, ఘన, మహిమల స్తోత్రాంజలి.....2
"ఆశ్రయ"
3. పరవాసినైతిని వాగ్ధానములకు వారసత్వమున్నను
నీ శిక్షణలో అనుకవతోనే నీకృ పొందెద...(2)
అందుకే ఈ స్తుతి, ఘన, మహిమల స్తోత్రాంజలి.....2
"ఆశ్రయ"
4. నిత్య నివాసినై నీముఖము చూచుచు పరవశించెదనే
ఈ నిరీక్షణయే ఉత్తేజము నాలో కలిగించు చున్నది (2)
స్తుతి, ఘనమహిమలు నీకే చెల్లును నా యేసయ్యా
హల్లేలూయా - హల్లేలూయా - హల్లెలూయా.... 2
"ఆశ్రయ"

పాట:17
ఆరాధన ఆరాధన ఆత్మతో ఆరాధనా
ఆరాధన ఆరాధన కృతజ్ఞత స్తుతి ప్రార్ధన
నీకే నా దేవా... తండ్రి అందుకోవా....

1. అన్నిటికీ అధారమైనవాడా నీకే ఆరాధన
ఎన్నటికి మారని మంచివాడా కృతజ్ఞత స్తుతి ప్రార్ధన
2. నోటను కపటము లేనివాడా నీకే ఆరాధన
మాటతో మహిమలు చేయువాడా కృతజ్ఞత స్తుతి ప్రార్ధన
3. అంతయు వ్యాపించియున్నవాడా నీకే ఆరాధన
చింతలు తీర్చేటి గొప్పవాడా కృతజ్ఞత స్తుతి ప్రార్ధన

పాట:18

అపరాదిని యేసయ్యా - కృప జూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయె నీ కృపలో - నపరాధములను క్షమించు
1. సిలువకు నిను నే గొట్టితిని - తులవలతో జేరితిని
కలుషంభులను మోపితిని - దోషుండనేను ప్రభువా
2. ప్రక్కలో బల్లెపుపోటు - గ్రక్కున పొడిచితి నేనే
మిక్కలి బాధించితిని - మక్కువ జూపితివయ్యా
3. ముళ్ళతో కిరీటంబు - నల్లి నీ శిరమున నిడితి
నా వల్ల నేరమాయె - చల్లని దయగల తండ్రీ
4. దాహంబు గొనగా చేదు - చిరకను ద్రావనిడితి
ద్రోహుండనై జేసితినీ - దేహంబుగాయములను
5. గోరంబుగా దూరితిని -నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని - ఘోరంపు పాపిని దేవా
6. చిందితి రక్తము నాకై - పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యో - సందేహమేలనయ్యా
7. శిక్షకు పాత్రుడనయ్యా - రక్షణ దెచ్చితివయ్యా
అక్షయభాగ్యము నియ్యా - మోక్షంబు జూపితివయ్యా

(సిరిపురపు కృపానందము )

పాట:19

ఆలయంలో ప్రవేశించండి అందరూ
స్వాగతం సుస్వాగతం యేసునామంలో
మీ బ్రతుకులో పాపమా కలతలా
మీ హృదయంలో బాధలా కన్నీరా
మీ కన్నీరంతా తుడిచి వేయు రాజు యేసు కోసం

1. దీక్ష స్వభావంతో ధ్యాన స్వభావమై
వెదకే వారికంతా కనబడు దీపము
యేసురాజు మాటలే వినుట ధన్యము
వినుట వలన విశ్వాసం అధికమధికము
ఆత్మలో దాహము తీరెను రారండి
ఆనందమనందం హల్లెలూయా ||ఆలయంలో||

2. ప్రభు యేసు మాటలే పెదవిలోమాటలై
జీవ వృక్షంబుగా ఫలియించాలని
పెదవితో పలికెదం మంచి మాటలే
హృదయమంతా యేసు ప్రభుని ప్రేమ మాటలై
నింపెదం నిండెదం కోరేదం పొందెదం
ఆనదంమానదం హల్లెలూయా ||ఆలయంలో||

పాట 20

ఇరుకులో విశాలత కలుగజేసి నావు - ఎన్నెన్నో మేళ్ళతో
నన్ను నింపినావు "2"
ఎన్నతరమే ప్రేమా వర్ణింపతరమే నీప్రేమా "2" " ఇరుకులో"

1. ఇబ్బంది కొలిమిలో నన్ను కాల్చి నావు - పరిశుద్ధాత్మతో నన్ను నింపినావు "2"
నిన్ను వెంబడించెదా వెన్నంటి నిడిచెదా- నీ పనిలో మెండుగా ఫలియింప చేసినావు"2"
2. నీ తోటలో పనివానిగా ఎంచినావు నన్ను - నీ సేవలో జీవింపచేసినావు నన్నూ "2"
బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమే - పరమ కానానులో నన్ను చేర్చు నీ ధరికి "2"
3. కంటికి కనబడవు నీ అద్భుత కార్యములు - చెవికి వినబడవు ఆశ్చర్యక్రియలు "2"
నన్ను వెంభడించితివి ప్రతి స్థలముయందునా - శాశ్వత ప్రేమతో నన్ను దీవించితివి "2"

పాట:21
ఇంతకాలం నీదు కృపలో కాచిన దేవా (2)
ఇకను కూడా మాకు తోడు నీడ నీవేగదా (2) " ఇంతకాలం"
1. ఎన్ని ఏళ్ళు గడచినా... ఎన్ని తరాలు మారినా...
మారని వీడని ప్రేమే నీదయ్యా
మార్చినా నాజీవితం నీకే యేసయ్యా "2" "ఇంతకాలం"
2. నీవుచేసిన మేలులు తలంచు కొందును అనుదినం (2)
నాస్తుతి స్తోత్రముల్ నీకే యేసయ్యా
వేరుగా ఏమియు చెల్లించలేనయ్యా "2" " ఇంతకాలం"
3. దూరమైతిరి ఆప్తులు విడచి పోతిరి నాహితులు

సోధన వేధన తీర్చిన యేసయ్యా
తల్లిలా తండ్రిల కాచిన యేసయ్యా "2" " ఇంతకాలం"

పాట:22
ఇది కోతకు సమయం - పని వారి తరుణం ప్రార్ధన చేయుదమా
పైరును చూచెదమా పంటను కోయుదమా "ఇదికోతకు"
1. కోతెంతో విస్తారమాయెను కోతకు పనివారు కొదువాయెనే
ప్రభు యేసు నిధులన్ని నిలువాయెనే (2) "ఇదికోతకు"
2. సంఘమా మౌనము ధాల్చకుమా - కోసేటి పనిలోన పాల్గోందుమా
యజమాని నిదులన్ని నీకేగదా (2) "ఇదికోతకు"
3. శ్రమలేని ఫలితంబు నీకియ్యగా - వలదంచు వెనుదీసి విడిపోదువా
జీవార్ధ ఫలములను భుజియింపవా (నిత్య ) (2) "ఇదికోతకు"

పాట: 23
ఇదే...నాకోరిక నవ జీవన రాగ మాలిక -2
యేసులాగా ఉండాలని - యేసుతోనే నడవాలని -2
నిలవాలనీ గెలవాలనీ-2 యేసుతోనే ఉండి పోవాలని
ఇదే...నాకోరిక నవ జీవన రాగ మాలిక
1. ఈ లోకములో పరలోకంలో - నీతోనే నివసించాలని
ఇంటా బయటా యేసునాధుని - కంటి పాపనై వెలిగి

పోవాలని -2
ఇదే...నాకోరిక నవ జీవన రాగ మాలిక
2. యాత్రను ముగించిన వేళ - ఆరోహణమై పోవాలని -2
క్రీస్తు యేసుతో సింహాసనము - పైకెగసి కూర్చోవాలని - 2
ఇదే...నాకోరిక నవ జీవన రాగ మాలిక

పాట:24

ఇదిగో దేవా నా జీవితం ఆపాదమస్తకం నీ కంకితం
శరణం ..........నీ చరణం........... "ఇదిగో"
1. పలుమార్లు వైదొలిగినాను - పరలోక దర్శనము నుండి
విలువైన నీ దివ్య పిలుపునకు - తగినట్లు జీవించనైతి
అయినా నీ ప్రేమతో - నన్ను దరిచేర్చినావు
అందుకే గైకొనుము దేవా - ఈ నా శేషజీవితం - 2
2. నీ పాదములచెంత చేరి - నీ చిత్తంబు నే నెరుగ నేర్పు
నీ హృదయ భారంబు నొసగి - ప్రార్ధించి పని చేయనిమ్ము
ఆగిపోక సాగిపోవు ప్రియ - సుతునిగా పని చేయనిమ్ము
ప్రతి చోట నీసాక్షిగా - ప్రభువా నన్నుండనిమ్ము - 2
3. విస్తార పంట పొలము నుండి- కష్టించి పనిచేయ నేర్పు
కన్నీటితో విత్తు మనసు - కలకాలం మరి నాకు నొసగు
క్షేమ క్షామ కాలమైన నిన్ను - ఘనపరచ బ్రతుకు నిమ్మయ
నశియించు ఆత్మలన్ నీ - దరి చేర్చ కృపనిమ్మయ - 2

పాట:25

ఇదిగో దేవుని గొర్రెపిల్ల - ఇవేగా మా కృతాజ్ఞత స్తుతులు

అర్హుడవు అర్హుడవు గొర్రెపిల్లా - నీవేయోగ్యుడవు
రక్తమిచ్చి, ప్రాణమిచ్చి - నీదు ప్రజలను కొనినావు
అర్హుడవు అర్హుడవు గొర్రెపిల్లా - నీవేయోగ్యుడవు
మహిమయు, ఘనతయు - నీకే చెల్లును ఎల్లప్పుడు "ఇదిగో"
1. పాపమునంతా పోగొట్టి - ప్రాచీన స్వభావము తొలగించి
సిలువ శక్తితోనే - నూతన జీవులుగా మార్చెను ఆ.. " అర్హుడవు "
2. దేవుని ప్రేమ విస్తరింపగా - కృపావరమునే దానముగా
యేసుక్రీస్తులోనే - నీతిమంతులుగా మార్చెను ఆ.. " అర్హుడవు "

3. దేవునికి ఒక రాజ్యముగా - యాజకులనుగా చేసితిని
క్రీస్తుతో రాజ్యమేలగ - జయించు వానిగా మార్చును ఆ.. " అర్హుడవు "

పాట:26
ఈ దినం సదా - నా యేసుకే సొంతం
నా నాధుని ప్రసన్నత - నాతోడ నడచును
రానున్న కాలము - కలత నివ్వదు
నామంచికాపరీ సదా - నన్ను నడుపును "ఈ"
1. ఎడారులు లోయలు ఎదురు నిలచిన
ఎన్నడెవరు నడువని బాటయైనను
వెరవదెన్నడైనను నాదు హృదయము
గాయపడిన యేసుపాదం అందు నడచెను "ఈ"
2. ప్రవాహం వోలె శోదకుండు ఎదురు వచ్చినా

యుద్ధకేక నా నోట యేసు నామమే
విరోధమైన ఆయుధాలు యేవిఫలించవు
యెహోవా నిస్సియే నాదు విజయము "ఈ"

పాట:27
ఈ లోకం నీది కాదు - శాశ్వతము అసలు కాదు - 2
ఈ జీవం నీది కాదు - శాశ్వతము అసలు కాదు - 2
1. నీ ధనము ఘనము మాయ - నీ చదువు పదవి మాయ - 2
నీకు ఉన్నవి అన్ని క్షయము - ప్రభు యేసే నిత్యజీవం
"ఈలోకం"
2. నీ అందము చందము మాయ - నీ దేహము ప్రాణము
మాయ - 2
భాంధవ్యం అన్ని క్షయము - ప్రభు యేసే
అక్షయము"ఈలోకం"
3. నీ తనువు మంటికి మన్నె - పోవును ఎపుడో ఎరుగవు - 2
ప్రభు చెంతకు చేరుము ఇపుడే - ప్రభు రాజ్యం నీది అగును
"ఈలోకం"
4. కనిపించేదంత మాయ – కనుగొనుము నిత్య మోక్షం - 2
పరుగిడుమా ప్రభుని చెంతకు - ప్రార్ధించు రక్షణ కొరకు
"ఈలోకం"
5. ప్రభు యేసు పరమునుండి - నీకొరకే భువికి వచ్చేన్ - 2
కల్వరిలో ప్రాణము ఇచ్చి - మృత్యువునే గెల్చి
లేచెన్"ఈలోకం"

పాట 28

ఎవరు నన్ను చేయి విడచినన్ - యేసు చేయి విడువడు "2"
చేయి విడువడు - చేయి విడువడు - చేయి విడువడు నిన్ను
చేయి విడువడు

1. తల్లి ఆయనే తండ్రి ఆయనే - లాలించును పాలించును "2" "ఎవరు"

2. వేదన శ్రమలూ ఉన్నప్పుడెల్లా - వేడు కోందునే కాపాడునే “2" "ఎవరు"

3. రక్తముతోడా కడిగి వేసాడే - రక్షణ సంతోషం నాకు ఇచ్చాడే "2" "ఎవరు"

4. ఆత్మ చేత అభిషేకించి - వాక్యముచే నడుపుచున్నాడే "2" "ఎవరు"

పాట:29

ఎగురుచున్నది విజయ పతాకం
యేసు రక్తమే మా జీవిత విజయం
రోగ ధు:ఖ వ్యసనములను తీర్చివేయును
సుఖజీవనం చేయుటకు శక్తినిచ్చును
రక్తమే - రక్తమే - రక్తమే - యేసు రక్తమే
రక్తమే జయం - యేసు రక్తమే జయం

1. యేసునినామం ఉచ్చరింపగనే - సాతాను సైన్యము వణుకు చున్నది

వ్యాధుల బలము నిర్మూలమైనది
జయం పొందెడి నామము నమ్మినప్పుడే "రక్తమే"
2. దయ్యపు కార్యాలను గెలిచిన రక్తం - ఎడతెగకుండగ మనము స్మరణచేయుదం
పాపపు క్రియలన్నిటిని చెదర గొట్టిన
క్రీస్తుని సిలువను మనము అనుసరించెదం "రక్తమే"
3. మా ప్రేమ వైద్యుడా ప్రాణనాథుడా - ప్రీతితోను నీ హస్తము చాపుము దేవా
నీ పాద పద్మముపై చేరియున్న ప్రజలను
స్వస్థపరచుము తండ్రి ఈ క్షణమందే "రక్తమే"

పాట 30

ఎన్న తరమా నీ కృపలను - ఎన్న తరమా నీవు చేసిన మేళులు
ఎన్న తరమా నీ ఆలోచనలను - ఎన్న తరమా నా దైవమా "2"
పూజించి కీర్తింతునూ - ఆరాధించి ఆర్భాటింతును
1. నీ సన్నిదిలో సంతోషమిచ్చావు - నీ సన్నిధిలో నిరీక్షణిచ్చావు
నీ సన్నిధిలో ధర్శనమిచ్చావు - విడుదలనిచ్చావు "2"
వాగ్ధానమిచ్చి కన్నీరుతుడిచి - నీ బిడ్డగా ఉండు భాగ్యమిచ్చావు "2" " పూజి"

2. నీకృపయే రక్షణకాధారం - నీకృపయే నాకున్న ధైర్యం
నీ కృపయే నీకున్న సుగుణం - నీవే నా అతిశయమూ "2"
నీ ప్రేమ మధురం నీప్రేమ అమరం - నీకృపయే నన్ను
బ్రతికించెను "2" " పూజి"

పాట:31

ఎంత మధురము యేసుని ప్రేమా -
ఎంత మధురము నా యేసుని ప్రేమ..
ప్రేమా....ప్రేమా.....ప్రేమా.....ప్రేమా....
1. అందకార బంధము నన్నావరించగా -
అందుడనై యేసయ్యను ఎరుగకుంటిని
(బంధము తెంచెను - బ్రతికించెను నన్ను) "ఎంత"
2. రక్షించువారు లేక పక్షినైతిని -
భక్షకుడు భాణము గురి పెట్టియుండెను "బంధము"
3. ఎన్నో పాపములు చేసి మూటకడితినీ -
ఎన్నో దోషములు చేసి దోసినైతిని "బంధము"
4. కుష్టు బ్రతుకుతో నేను కృంగియుండగా -
బ్రష్టుడనైన నన్ను బ్రతికించితివి "బంధము"

పాట:32

ఎన్ని తలచినా ఏది అడిగినా - జరిగేది నీ చిత్తమే ప్రభువా !

(2)
నీ వాక్కుకై వేచి యుంటిని- నాప్రార్ధన ఆలకించుమా ! (2)
1. నీ తోడు లేక నీ ప్రేమ లేక - ఇలలోనా ఏ ప్రాణి నిలువలేదు (2)
అడవిపూవులే నీ ప్రేమ పొందగా (2)
నాప్రార్ధన ఆలకించుమా ప్రభువా - నాప్రార్ధన ఆలకించుమా "ఎన్ని"
2. నా ఇంటి దీపం, నీవేయని తెలసి - నా హృదయం నీ కొరకు పదిల పరచితి (2)
ఆరిపోయినా నావెలుగు దీపము (2)
వెలిగించుము నీ ప్రేమతో ప్రభువా - వెలిగించుము నీ ప్రేమతో "ఎన్ని"
3. ఆపదలో నన్ను వెన్నంటి యున్న - నాకాపరివై నన్ను ఆదు కొంటివి
లోకమంతయు నన్ను విడచినా (2)
నీ నుండి వేరు చేయవు ప్రభువా - నీ నుండి వేరుచేయవు "ఎన్ని"
4. నా స్థితి గమనించి నన్ను ప్రేమించి - నా కొరకై కలువరిలో యాగమైతివా
నీదు యాగమే నా మోక్ష మార్గము (2)
నీ యందే నిత్య జీవము ప్రభువా - నీయందే నిత్య జీవము

"ఎన్ని"

పాట:33

ఎవరో తెలుసా యేసయ్యా - చెబుతా నేడు వినవయ్యా
పెడచెవి పెట్టక త్వరపడి వచ్చి - రక్షణ పొందవయ్యా
1. దేవాది దేవుడు యేసయ్యా - మానవ జన్మతో వచ్చాడయ్యా
మరణించాడు మరి లేచాడు - నీనా పాప విమోచనకై "ఎవరో"
2. ధనవంతుడై యుండి యేసయ్యా - దరిద్రుడై ఇల పుట్టాడయ్యా
రూపు రేఖలు కోల్పోయాడు - నీనా పాపవిమోచనకై "ఎవరో"
3. పాపుల రక్షకుడేసయ్యా - కార్చెను రక్తము పాపులకై
తన ధరి చేరిన పాపుల నెల్ల - కడుగును తనదు రక్తముతో "ఎవరో"
4. యేసే దేవుడు ఎరుగవయ్యా - రాజులరాజుగా వస్తాడయ్యా
నమ్మినవారిని చేర్చును పరమున - నమ్మని వారికి నరకమేగా "ఎవరో"
5. యేసుని తరుపున ప్రతినిధినై - దేవుని ప్రేమకు ప్రతిరూపమై
అతి వినయముగా బతిమాలుచున్నాను - నేడే నమ్ముము ప్రభు యేసుని "ఎవరో"

పాట:34

ఎవరికోసమో ఈ ప్రాణ త్యాగము - 2
నీకోసమే నాకోసమే కలువరి పయనం
ఈ కలువరి పయనం ....."ఎవరికోసమో"

1. ఏ పాపము ఎరుగని నీకు - ఈ పాపలోకమే సిలువ వేసిందా
ఏ నేరము తెలియని నీకు - అన్యాయపు తీర్పునే ఇచ్చిందా - 2
మోయలేని మ్రానుతో మోముపైన ఉమ్ములతో నడువలేని నడకలతో
తడబడుతూ పోయావా... - సోలి వాలి పోయావా....

2. జీవకిరీటం మాకు ఇచ్చావు - ముళ్ళకిరీటం నీకు పెట్టాము
జీవ జలములు నాకు ఇచ్చావు - చేదు చిరకను నీకు ఇచ్చాము
మా ప్రక్కన ఉండి మమ్ము కాపాడు చుండగా
నీ ప్రక్కలో బళ్ళెముతో - ఒక్క పోటూ పొడిచితిమి
*తండ్రీ వీరు చేయునదేదో వీరెరుగరు వీరిని క్షమించు, వీరిని క్షమించు *
అని వేడుకొన్నావా.... పరమ తండ్రిని

పాట:35

ఆ...............ఆ..........ఆ.............

ఎన్నాళ్ళు ఎదురీత నా యేసువా - ఎన్నేళ్ళ యెదకోత నా ప్రభువా

కలనైన నిన్ను నే వీడిపోను - నా నేస్తమై నీవురా..నా నీడవై నిలువరా

1. కన్నీటి మేఘాలు నను కమ్ముకోగా - కష్టాల కనుమల్లో నే కూరుకోగా

నీ చేతి నందించి నను లేపుమా - యెదలోని చీకట్లు ఇక మాపుమా

రా... రా... నాజీవమా...నీవే నాదైవమా...

2. పాపల్లే అడుగేస్తు నీ చెంతకొచ్చా - రెప్పల్లే నను నీవు కాపాడు స్వామి

నాలోని శాపాలు తొలగించవా - నా సూన్య బంధాలు చెరిపేయవా

దేవా... మన్నించవా...రావా...దయచూపవా...

పాట:36

ఎందుకో...నన్నింతగా నీవు - ప్రేమించితివో దేవా

అందుకో నా దీన స్తుతి పాత్ర - హల్లేలూయ యేసయ్యా - 2

1. నా పాపము బాప నర రూపివైనావు -

నా శాపము బాప నలిగి ప్రేలాడితివి
నాకు చాలిన దేవుడవు నీవే నా స్థానములో నీవే - 2

2. నీ రూపము నాలో నిర్మించి యున్నావు -
నీ పోలికలోనే నివశించమన్నావు
నీవు నన్ను ఎన్నుకొన్నావు - నీ కొరకై నీకృపతో- 2

3. నా శ్రమలు సహించి నా ఆశ్రయమైనావు -
నా వ్యధలుభరించి నన్నాదుకొన్నావు
నన్ను నీలో చేర్చుకొన్నావు - నను దాచియున్నావు - 2

4. నా మనవులు ముందే నీమనసులో నెరవేరే -
నా మనుగడముందే నీగ్రంధములో నుండే
యేమి అద్భుత ప్రేమ సంకల్పం - నేనేమి చెల్లింతు - 2

5. నీ చేతులతోనే నన్ను చేసి యున్నావు -
నీ గాయములోనే నను దాచి యున్నావు
నీదు సేవను చేయుచున్నాను - నీ కొరకై జీవింతున్

పాట: 37

ఎంతమంచిదేవుడ వేసయ్యా "2"
చింతలన్ని తీరనయ్యా నిన్నుచేరగా - ఎంతమంచిదేవుడ వేసయ్యా

నా చింతలన్ని తీరనయ్యా నిన్నుచేరగా - ఎంతమంచిదేవుడ వేసయ్యా

1. గోరపాపినైన నేనూ - నీకు దూరంగా పారిపోగ “2”
నీప్రేమతో నన్ను క్షమియించీ - నన్ను హత్తుకొన్నావేసయ్యా ”“2

2. నాకున్నవారందరూ - నన్ను విడచిపోయిననూ “2”
నన్నెంతోఇబ్బందులకు గురిచేసినా -నన్ను నీవు ”విడువలేదయ్యా“2

3. నీవు లేకుండ నేనూ - ఈలోకంలో బ్రతుకలేనయ్యా “2”
నీతో కూడా ఈలోకం నుండీ - పరలోకం చేరెదనేసయ్యా ”“2

పాట:38

ఏమని వివరింతు నీ ప్రేమ - ఏమని వర్ణింతు నీ మహిమ
హల్లెలూయ - ఆమేన్ హల్లెలూయ యేసయ్యా - యేసయ్యా - 2

1. యేసు జననమే వసంతమూ - యేసులో వేదాంతము - 2
వేదాంతము - వసంతము "హల్లెలూయ"

2. యేసు మరణమే నిశాంతమూ - యేసులో ప్రశాంతమూ - 2
ప్రశాంతమూ - నిశాంతమూ "హల్లెలూయ"

3. కలవరియాగమే లోకకళ్యాణము - శిలువరుధిరమే పాపపరిహారము - 2
పరిహారము - కళ్యాణము"హల్లెలూయ"

పాట:39
ఏ రీతి స్తుతియింతునో - ఏ రీతి సేవింతునో
నేరములెంచని వాడా - నాదు నజరేయుడా
తీరము దాటిన వాడా - నాదు గలలీయుడా
నాప్రాణ నాథుండా నీదు ప్రాణమిచ్చితివి నేను నీవాడనో యేసువా "ఏరీతి "
1. వెదకినను, ఇల చేరితివి - వెంబడించగ పిలచితివి
రోత బ్రతుకును మార్చితివి - నీదు సుతునిగ జేసితివి "నాప్రాణ"
2. మహిమ నగరిని విడిచితివి - మంటి దేహము దాల్చితివి
సకల సంపద విడిచితివి - సేవకునిగా మారితివి "నాప్రాణ"
3. ఇంత ప్రేమకు కారణము - ఎరుగనైతిని నా ప్రభువా
ఎన్నతరమా నీ ప్రేమ - సన్నుతించుచు సాగెదను "నాప్రాణ"

పాట: 40
ఎందరో! ఎందరు ఏందరో!! యేసుని ఎరుగనివారు

చెబుతారా వారికి మీరు

రాయబారులై బారులుతీరి తరలండి - క్రీస్తుకు రాయబారులై సిలువధ్వజం చేబూనండి - 2

వందలు వేలు ఏళ్ళుగడుస్తున్నాయి - సువార్త అందని స్థలాలు ఎన్నో ఉన్నాయి "ఎందరో"

1. పల్లె పల్లిలో పట్టణాలలో క్రీస్తు మార్గమే చూపుదాం - 2

వాగులు వంకలే దాటుదాం యేసు శిలువ ప్రేమనే చాటుదాం - 2

వందలు వేలు ఏళ్ళుగడుస్తున్నాయి - సువార్త అందని స్థలాలు ఎన్నో ఉన్నాయి "ఎందరో"

పాట:41

ఓ క్రైస్తవ యువకా- నిజమంతయు గనుమా

నీ బ్రతుకంతా మారుటమేలు - కోరుము జీవమునే -2

1. పాపపు చీకటి బ్రతుకేలా - శాపము భారము నీకేలా

పావన యేసుని పాదము జేరిన - జీవము నీ దగురా "ఓ"

2. మారిన జీవిత తీరులలో - మానక నీప్రభు సేవకురా

మహిమ కిరీటము మనకొసగును - ఘనమే నీ దగురా "ఓ"

3. భయపడి వెనుకకు పరుగిడక - బలమగు వైరిని గెలిచెదవా

బలమగు ప్రభుని వాక్యము నమ్మిన - గెలుపే నీదగురా "ఓ"

పాట:42

1. ఓ...మానవుండ నీ గతి ఏమౌనో తెలియునా
ఏమేమి చేయుచుంటివో తప్పించుకొందువా ?
ఆహా.... ఆ...ఆ...అంత్య తీర్పునందునా.. యేసు నీ రక్షకుడే
మహా భయంకరమో - సింహంబుగా నుండు

2. లోకాలు పుట్టి నప్పటి - నుండి మృతులైనా
ఏ కులాజుడైన నాటికి - తీర్పులో నిలచును

3. మృతులైన ఘనులు హీనులు - యేసయ్య యెదుటను
ప్రతివారు నిలచి యుందురు - బ్రతికిన రీతిగనే

4. గ్రంథాలు విప్ప బడగ - గ్రంథాలలో వారి
గ్రంథంబు బట్టబయలై - పొందుదురు తీర్పును

5. నరులెల్ల క్రియల చొప్పున - మరి తీర్పు పొందుదురు
మరణము మృతుల లోకము - గురియౌను అగ్నికి

6. ఈ నాడు నీవు కూడను - యేసుని విడచినచో
ఆనాడు నీవు కూడను - అందుండి యేడ్చెదవు

7. దేవుని జీవ గ్రంథము - దేవుడు తెరచును
ఎవ్వని పేరందుండదో - వాడగ్నిలో బడును

పాట:43

ఓ యేసు నీ ప్రేమా ఎంతో మహానీయము

ఆకాశ తార పర్వత సముద్ర - ములకన్న గొప్పది "ఓయేసు"

1. ఆగమ్య ఆనందమే హృదయము నిండెను ప్రభుని కార్యములు

గంభీరమైన ప్రతి ఉదయ సాయంత్రములు స్తుతికి యోగ్యములు "ఓయేసు"

2. సంకట సమయములో సాగలేకున్నాను - దయచూపు నామీద అని నేను మొరపెట్టగా

వింటి నంటివి నా మొరకు ముందే తోడునుందునంటివి "ఓయేసు"

3. మరణాంధకారపు - లోయనే సంచరించిన నిరంతరమేసు

నాదు కాపరివై - కరము నిచ్చి నన్ను గాయుచు - నడుపు కరణగల ప్రభువు "ఓయేసు"

4. కొదువలెన్ని యున్న భయపడను నేనెప్పుడు పచ్చిక బయలలో పరుండజేయును

భోజన జలములతో తృప్తి పరచు నాతో నుండు యేసు "ఓయేసు"

పాట 44

ఓ ప్రభువా...... ఓ ప్రభువా ......నీవే నా మంచి కాపరివి

నీవే నా మంచి కాపరివి

1. దారి తప్పిన నన్నును నీవు వెదకి వచ్చి రక్షించితివి "2"
 నిత్య జీవము నిచ్చిన దేవా "2" నీవే నామంచి కాపరివి "3" "ఓప్రభువా"

2. నీవు ప్రేమించిన గొర్రెలన్నిటిని ఎల్లపుడు చేయి విడువక "2"
 అంతము వరకు కాపాడు దేవా "2" నీవే నామంచి కాపరివి "3" "ఓప్రభువా"

3. ప్రాధాన కాపరిగా నీవు నాకై ప్రత్యక్షమగు ఆఘడియలలో "2"
 నన్ను నీవు మరువని దేవా "2" నీవే నామంచి కాపరివి "3" "ఓ ప్రభువా"

పాట:45

 ఓరన్న ఓరన్న యేసుకు సాటివేరే లేరన్న లేరన్న
 యేసే ఆ దైవం చూడన్నా- చూడన్నా (2)

1. చరిత్రలోనికి వచ్చాడన్నా - పవిత్ర జీవం తెచ్చాడన్నా (2)
 అద్వితీయుడు ఆదిదేవుడు - ఆదరించెను ఆదుకొనును (2)

2. పరమును విడచి వచ్చాడన్నా - నరులలో నరుడై పుట్టాడన్నా (2)
 పరిశుద్ధుడు పావనుడు - ప్రేమించెను ప్రాణమిచ్చెను (2)

3. శిలువలో ప్రాణం పెట్టా డ న్నా-మరణం గెలిచి లేచాడన్న

(2)

మహిమ ప్రభూ మృత్యంజయుడు-క్షమియించును
జయమిచ్చును(2)

పాట:46

కన్న తల్లి చేర్చునట్లు - నను చేర్చు నా ప్రియుడు
హల్లేలుయా - హల్లేలుయా -హల్లేలుయా -హల్లేలుయా
1. కౌగిటిలో హత్తుకొనున్ - నా చింతలన్ భాపును (2)
2. చేయి పట్టి నడుపును - శికరముపై నిలుపును (2)
3. నా కొరకై మరణించే- నా పాపముల్ భరియించే (2)
4. చేయి విడువడు ఎప్పుడు - విడనాడడు ఎన్నడు (2)

పాట:47

కడవరి దినములలో రావాలి ఉజ్జీవం
యేసుని అడుగులలో నడవాలి యువతరం
భావి భారత పౌరులారా - కదలిరండి ఉత్తేజంతో
క్రీస్తు రాజ్యవారసులారా - తరలిరండి ఉద్వేగంతో
1. క్రీస్తు సిలువను భుజమును మోస్తు - ఆసేతు హిమాలయం
యేసు పవిత్ర నామం ఇలలో మారు మ్రోగునట్లు
విగ్రహారాధనను భువిపై రూపు మాపే వరకు
భారత దేశం క్రీస్తు రాకకై సిద్ధమయ్యే వరకు
కదలి రావాలి యువజనము - కలసి తేవాలి చైతన్యం (2)
భావి భారత పౌరులారా - కదలిరండి ఉత్తేజంతో

క్రీస్తు రాజ్యవారసులారా - తరలిరండి ఉద్వేగంతో
2. కులము, మతము మనిషికి రక్షణ ఇవ్వవని నినదించండి
యేసుక్రీస్తు ప్రభువే ఇలలో లోక రక్షకుడనుచు
మూఢ నమ్మకాలు భువిపై సమసిపోయే వరకు
అనాగరికులు, మతోన్మాదులు - మార్పు చెందేవరకు
కదలి రావాలి యువజనము - కలసి తేవాలి చైతన్యం (2)
భావి భారత పౌరులారా - కదలిరండి ఉత్తేజంతో
క్రీస్తు రాజ్యవారసులారా - తరలిరండి ఉద్వేగంతో

పాట:48

కలవంటిది నీజీవితం - కడు స్వల్పకాలము
యువకా అది ఎంతో స్వల్పము
బహు విలువైనది నీజీవితం - వ్యర్ధముచేయకుమా
యువకా వ్యర్ధము చేయకుమా - యువతీ వ్యర్ధము చేయకుమా

1 నిన్ను ఆకర్షించే ఈలోకము - కాటువేసే విషసర్పము
యువకా అది కాలు జారే స్థలము - ఉన్నావు పాపపు పడగనీడలో
నీ అంతము ఘోరనరకము - యువకా అదియే నిత్య మరణము

2 నిన్ను ప్రేమించె యేసు నీ జీవితం - నూతనా సృష్టిగా మార్చును

పాపం క్షమియించి రక్షించును - ఆమోక్షమందు నీవుందువు
యుగయుగములు జీవింతువూ - నీవు నిత్యము
ఆనందింతువు

పాట:49

కన్నీళ్ళు విడిచీ నీపాదాలనే కడుగనా నా ప్రాణప్రియుడా
నిన్నే ఆరాధన చేయనా
నా సర్వమా... నా యేసయ్యా... ఆరాధన చేయనా నిన్నే
ఆరాధన చేయనా

1. ప్రతి ఉదయం నీ పాదములే దర్శించనా యేసయ్యా
నా హృదయం నా ఆత్మతో కుమ్మరించనా దేవా
ఎలుగెత్తి ప్రార్ధన చేసి నీ కృపను పొందెద దేవా - 2
నా కళ్ళలో ఇక నీ రూపమే నిండనీ - 2
ఆరాధన చేయనా నిన్నే ఆరాధన చేయనా
ఆరాధనా...ఆరాధనా....ఆరాధనా...ఆరాధనా "ఆరాధన"

2. నా తలవంచి నీ సన్నిధిలో గోజాడి ప్రార్ధించనా
బహు వినయముతో నీ చెంతే బ్రతుకంత నేనుండనా
నీ నామ స్మరణలోనే ప్రతి ఫలము పొందెదనయ్యా - 2
బ్రతుకంతయు అర్పించి ప్రార్ధించెదా - 2
ఆరాధన చేయనా నిన్నే ఆరాధన చేయనా
ఆరాధనా...ఆరాధనా....ఆరాధనా...ఆరాధనా "ఆరాధన"

3. నా సర్వం నీకర్పించి నీతోనే నే సాగెదా
ప్రియమైన నీ సన్నిదిలో ఆరాధనా చేయనా
ఘనమైన నీదు ప్రేమా నే చాటెద లోకములోన - 2
నీ సాక్షిగా.. జీవించెదా యేసయ్యా - 2
ఆరాధన చేయనా నిన్నే ఆరాధన చేయనా
ఆరాధనా...ఆరాధనా....ఆరాధనా...ఆరాధనా "ఆరాధన"

పాట:50
కల్వరిలో సిల్వ వేయబడిన క్రీస్తును - మరతువా నీ జీవిత యాత్రలో
మరతువా......మరతువా..... నీకై యేసు సిలువ మృతినొందెను
1. పాపిని రక్షించుటకు పాప రహితుడు - యాగమై ప్రాణమిచ్చె సిలువలో
యాగమై.....యాగమై....యేసు శుద్ధి చేసినది మరతువా "కల్వరిలో"
2. ప్రేమయైన దేవుని యేక తనయుడు - యేసుని ప్రేమ నీవు మరతువా
యేసునీ.....యేసునీ.... రక్తమే రక్షించెనని మరతువా "కల్వరిలో"
3. అనుదినం స్వజనమును నడుపుట కొరకు - నింపె పరిశుద్ధాత్మతో నిన్ను
ఆత్మతో....ఆత్మతో.... నింపె తన పరిశుద్ధాత్మతో

పాట:51
కీర్తించి కొనియాడి ఘన పరతును - స్తోత్రించి స్తుతియించి నిను పాడెదన్
యేసయ్య హల్లేలూయా నా యేసయ్య హల్లేలూయా "2"
ఆరాధన స్తుతి ఆరాధనా -ఆరాధన ఘన ఆరాధన "2"
1. దేవాది దేవుడవు పరలోకమును వీడి - మానవ రూపాన్ని ధరియించినావు
రాజులకు రాజువు ప్రభులకు ప్రభుడవు - నీవే మా రక్షణ విమోచకుడా "2" "యేసయ్య"
2. మమ్మెంతగానో ప్రేమించినావు - నీ ప్రాణములనే అర్పించినావు "2"
మా ప్రాణ నాధుడవు ఆధారభూతుడవు - నీవే మా రక్షణ విమోచకుడా "2" "యేసయ్యా"
3. ఆశ్చర్య కరుడవు ఆలోచనా కర్త - భలవంతుడైన మా దేవుడా "2"
నిత్యుడగు తండ్రీ సమాదాన కర్తా - నీవే మా రక్షణ విమోచకుడా "2" "యేసయ్యా"

పాట:52
కుతుహలమార్భాటమే నాయేసుని సన్నిధిలో
ఆనంద మానందమే నాయేసుని సన్నిధిలో

1. పాపమంతపోయెను రోగమంత తొలగెను - యేసుని రక్తములో
క్రీస్తునందు జీవితం - కృపద్వార రక్షణ - పరిశుద్ధాత్మలో
2. దేవాది దేవుడు ప్రతిరోజు నివసించె దేవాలయము నేనే
ఆత్మతోను దేవుడు గుర్తించె నన్ను - అద్భుత మద్భుతమే
3. శక్తినిచ్చు యేసు జీవమిచ్చు యేసు - జయం పై జయమిచ్చును
ఏకముగా కూడీ హోసన్నా పాడి - ఊరంతా చాటెదము
4. బూరధ్వనితో పరిశుద్ధులతో - యేసు రానైయుండే
ఒక్క క్షణములోనే రూపాంతరం పొంది - మహిమలో ప్రవేశిద్ధాం

పాట:53

కృప వెంబడి కృపతో నను ప్రేమించిన నా యేసయ్యా
నను కరునించిన నాయేసయ్యా -2
1. నా యెడల నీకున్న తలంపులు - బహు విస్తారముగ ఉన్నవి నీలో దేవా
అవి వర్ణించలేను నా యేసయ్యా - అవి వివరించలేను నాయేసయ్యా
నా యెడల నీకున్న వాంఛలన్నియు -2 "కృప"
2. ఎన్నో దినములు నిన్ను నే విడచితిని - ఎన్నో దినములు

నిన్ను నే మరచితిని
 విడువక ఎడబాయని నాయేసయ్యా - మరువక ప్రేమించిన నా యేసయ్యా
 ఏమిచ్చి నీ రుణము తీర్చెదనయ్యా -2 "కృప"

పాట 54
 కృపవెంబడి కృప పొందితిని నీ కృపలో తలదాచితిని
 యేసయ్య హాల్లేలూయా యేసయ్యా హాల్లేలూయా
 క్షమవెంబడి క్షమ పొందితిని నీ క్షమలో కొనసాగితిని
 మెస్సియ్యా హాల్లేలూయా మెస్సియ్యా హాల్లేలూయా
 కృపా సత్య సంపూర్ణుడా - క్షమా ప్రేమ పరిపూర్ణుడా "కృప "

1. పాపములో పరి తాపమును - పరితాపములో పరివర్తనను
 పరివర్తనలో ప్రవర్తనను-ప్రవర్తనలో పరిశుద్ధతను
 ప్రశవించెను పరిశుద్ధాత్ముడు - ప్రశరించెను శిలువ శిక్షణలో "2" "కృప"
2. ఆత్మలో దీనత్వమును - దీనత్వములో సాత్వీకతను
 సాత్వీకతలో మానవత్వమును - మానవత్వములో దైవత్వమును
 ప్రసవించెను పరిశుద్ధాత్ముడు - ప్రసరించెను దైవ రక్షణలో "2" కృప"

పాట:55

కోటి కంఠాలతో నిన్ను కీర్తింతును - రాగ భావాలతో నిన్ను ధ్యానింతును
గాత్రవీణ నే మీటి నేను పాడనా - స్తోత్రగీతమే బ్రతుకంత నేపాడనా
1. రాగాల నేను కూర్చనా - స్తుతిగీత గానాలు నేపాడనా (2)
హృదయమే నీ ఆలయం - నాలోనవసియించు నాయేసువా "కోటి"
2. యాగంబునై నేను వేడనా - సనుతించు గీతాలు నే పాడనా (2)
జీవితం నీ కంకితం - స్తుతియాగమై నేను కీర్తించెదన్ "కోటి"
3. సువార్త నేను చాటనా - నీ సాక్షిగా నేను జీవించనా (2)
ప్రాణార్పణముగా పోయ బడినా - నన్నిలలో నడిపించు నా యేసువా "కోటి"

పాట:56
పల్లవి:
కాచి కాపాడినావు - నన్ను రక్షించినావు - 2
గడచిన కాలమంతా - నన్ను దీవించినావు - 2
1. ఇశ్రాయేలీల జనాంగమును - ప్రేమతో నీవు పిలిచినావు - 2
నలభై ఏళ్ళ ప్రయణములో - కొరతలేక నడిపినావు - 2
నీవే నాతోడుగా... అండగా నిలువగా .... - 2
గడచిన కాలమంతా - నన్ను రక్షించినావు - 2

2. అబ్రాహామును ఆశీర్వదించి - గర్భఫలము ఇచ్చినావు - 2
 ఆస్తి ఐశ్వర్యం సర్వసంపదలిచ్చి - శారా కోరిక తీర్చినావు - 2
 నీవే నాతోడుగా.... అండగా నిలువగా .... 2
 గడచిన కాలమంతా - నన్ను దీవించినావు - 2

పాట:57
 గడచిన కాలము కృపలో మమ్ము - కాచిన దేవా నీకే స్తోత్రము
 పగలు రేయి కనుపాపవలె - కాచిన దేవా నీకే స్తోత్రము "2"
 మము కాచిన దేవా నీకే స్తోత్రము - కాపాడిన దేవా నీకే స్తోత్రము "2" "గడచిన"
1. కలచెందినా కష్ట కాలమున - కన్న తండ్రివై నను ఆదరించినా
 కలుషము నాలొ కానవచ్చిన - కాదనక నను కరుణించినా "2"
 కరుణించిన దేవా నీకే స్తోత్రము - కాపాడిన తండ్రీ నీకే స్తోత్రము "గడచిన"
2. లోపములెన్నో దాగివున్నను - కాదనకా నను నడిపించినా
 అవిదేయతలే ఆవరించినా - దీవెనలెన్నో దయచేసినా "2"
 దీవించిన దేవా నీకే స్తాత్రముల్ కాపాడిన తండ్రీ నీకే స్తోత్రము "2" "గడచిన"

పాట:58
 గగనము చీల్చుకొని యేసు ఘనులను తీసుకొని

వేలాది దూతలతో భువికి - వేగమే రానుండే -2
1. పరలోక పెద్దలతో - పరివారముతో కదలి
ధరసంఘ వదువునకై - తరలెను వరుడదిగో
2. మొదటగను గొర్రెగను - ముదమారగ వచ్చెను
కొదమ సింహపు రీతి - కదిలెను ఘర్జనతో
3. కని పెట్టు భక్తాళి - కనురెప్పలో మారెదరు
ప్రదమమున లేచెదరు - పరిశుద్దులు మృతులు

పాట:59
గాలి సముద్రపు అలలతో నేను - కొట్ట బడి, నెట్టబడి ఉండినప్పుడు(2)
ఆదరించెనూ నీ వాక్యము - లేవనెత్తెనూ నీ హస్తము...(2)
1. శ్రమలలో నాకు తోడుంటివి - మొర్ర పెట్టగా నా మొర్ర వింటివి
ఆదు కొంటివి నన్నాదు కొంటివీ - నీ కృపలో నను బ్రోచితివి (2)
2. వ్యాధులలో నిన్ను వేడు కొనగా - ఆపదలలో నిన్ను ఆశ్రయించగా
చూపితివీ నీ మహిమన్ - కొని యాడెదము ప్రియయేసుని (2)

పాట:60

గీతం గీతం జయ జయ గీతం చేయి తట్టి పాడెదము ఆ ఆ
యేసు రాజు గెల్చెను హల్లెలూయ జయ మార్భటించెదము
1. చూడు సమాధిని మూసినరాయి - దొరలుచు పొరలిడెను
అందు వేసిన ముద్ర కావలి నిల్చెన- దైవ సుతుని ముందు
"గీతం"
2. వలదు వలదు ఏడవ వలదు - పరుగిడి ప్రకటించుడి
తాను చెప్పిన విధమున తిరిగి లేచెను - వెళ్ళుడి గలిలయకు
"గీతం"
3. అన్న కయప వారల సభయును అదురుచు పరుగిడిరి
అందు దూత గణముల ధ్వనిని వినుచు - వణకుచు
భయపడిరి "గీతం"
4. గుమ్మముల్ తెరచి చక్కగ నడువుడి - జయ వీరుడు
రాగా
మీ మేళ తాల బూర వాద్యముల్ - లెత్తి ధ్వనించుడి "గీతం"

పాట:61

చిరకాల స్నేహితుడా - నా హృదయాన సన్నిహితుడా (2)
నా తోడు నీవయ్యా - నీ స్నేహం చాలయ్యా
నా నీడ నీవయ్యా - ప్రియ ప్రభువా యేసయ్యా
చిరకాల స్నేహం - ఇది నా యేసు స్నేహం (2)

1. బంధువులు వెలివేసిన - వెలివేయని స్నేహం
లోకాన లేనట్టి ఓ దివ్య స్నేహం, నాయేసుని స్నేహం
“చిరకాల”
2. కష్టాలలో, కన్నీళ్లలో, నను మోయు నీ స్నేహం
నను ధైర్యపరచి ఆదరణ కలిగించు, నాయేసుని స్నేహం
“చిరకాల”
3. నిజమైనది, విడువనిధి - ప్రేమించు నీ స్నేహం
కలువరిలొ చూపిన, ఆ సిలువ స్నేహం, నాయేసుని స్నేహం
“చిరకాల”

పాట:62

జయము నీదే, జయము నీదే - ఓ సేవకుడా (సోదరుడ)
భయములేదు, భయములేదు - ఓ..సైనికుడా - 2
హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ
హల్లెలూయ - హల్లెలూయ -హల్లెలూయా.......
1. యేసు క్రీస్తు నీతో ఉండి - చేయి పట్టి నడపగా
భయమేంటి?- నీకు భయమేంటి? - 2 "జయము"
2. రాజులే అయిన - అధికారులే అయిన
భయమేంటి ?- నీకు భయమేంటి? - 2 "జయము"
3. ముందు సముద్రమే ఉన్న - వెనుక శత్రువే తరిమిన
భయమేంటి - నీకు భయమేంటి? - 2 "జయము"

4. తుఫానులెన్ని ఎదురైనా- సుడిగాలులెదురైన
భయమేంటి ?- నీకు భయమేంటి? - 2 "జయము"
5. వేయిమంది పడిన - పది వేలమంది కూలిన
భయమేంటి ?- నీకు భయమేంటి? - 2 "జయము"

పాట:63
జయహే.. జయహే.. జయహే.. జయహే..
జయ జయ దేవసుతా జయ జయ విజయసుతా
1. సిలువలో పాపికి విడుదల కలిగెను- విడుదల కలిగెను
కలువరిలో నవ జీవన మొదవెను - జీవన మొదవెను
సిలువ పతాకము జయమును గూర్చెను
జయమని పాడెదను-నా విజయము పాడెదను
నా విజయము పాడెదను
2. మరణపు కోటలో మరణమే సమసెను - మరణమే సమసెను
ధరణిలో జీవిత భయములు దీరెను - భయములు దీరెను
మరణములో సహ జయములు నావే (2) "జయమని"
3. శోదనలో ప్రభుసన్నిది దొరికెను - సన్నిది దొరికెను
వేధనలే రణభూమిగా మారెను భూమిగ మారెను
శోధన భాధలు బలమును గూర్చెను (2) "జయమని"
4. ప్రార్థనకాలము బహుప్రియమాయెను - బహుప్రియ
మాయెను

సార్ధకమాయెను దేవుని వాక్యము - దేవుని వాక్యము
ప్రార్ధనలే భలి పీఠములాయెను (2) "జయమని"
5. పరిశుద్ధాత్ముని ప్రాపక మొదవెను - ప్రాపక మొదవెను
వరుడగు యేసుని వధువుగ మారితి - వధువుగ మారితి
పరిశుద్ధుడు నను సాక్షిగ పిలచెను (2) "జయమని"

పాట:64
జయహే జయహే - క్రీస్తేసు ప్రభువుకే జయహే
జయహే జయహే - రారాజు ప్రభువుకే జయహే
నరులను చేసిన దేవునికి - జయహే జయహే
మరణము గెలిచిన వీరునికి - జయహే జయహే
త్రిత్వ దేవునికి జయహే - తండ్రి దేవునికి - జయహే
ఆత్మనాదునికి - జయహే - మన అన్న యేసునకు -జయహే
- జయహే
1. తన మాటతో ఈ సృష్టిని - చేసిన దేవునికి జయహే
తన రూపుతో మానవులను - సృజించిన ప్రభువునకు జయహే
ఆది అంతముకు - జయహే - అద్వితీయునకు - జయహే
అత్యున్నతునకు - జయహే - అనాది దేవునికి - జయహే
2. దహించేడి మహిమన్వితో వసించేడి రాజునకు - జయహే
పరిశుద్దుడు పరిశుద్దుడని దూతలు పొగడే ప్రభువుకు -
జయహే

అగ్ని నేత్రునకు -జయహే - ఆత్మ రూపునకు - జయహే
అమరత్వునకు - జయహే అనంతదేవునకు - జయహే
3. తన రక్తమున్ మానవులకై కార్చిన యేసునకు-జయహే
తన బలముతో మరణంబును జయించిన వీరునకు - జయహే
సిల్వదారునకు -జయహే - త్యాగసీలునకు -జయహే
మరణ విజయునకు -జయహే - జీవించు దేవునకు -జయహే
4. తన మహిమతో మేఘాలపై వచ్చెడి యేసునకు - జయహే
తనుండేడి స్థలమందున మనలను ఉంచెడిప్రభువుకు -
జయహే
న్యాయ తీర్పరికి - జయహే - సర్వశక్తునకు - జయహే
సర్వోన్నతునకు - జయహే - సైన్యముల అధిపతికి -
జయహే

పాట:65
జయశీలుడా మా యేసయ్యా జీవించు వాడా మెస్సయ్యా
జయమిచ్చు వాడా స్తోత్రముల్ నా ప్రాణప్రియుడా వందనం
ఆ...ఆ..ఆ...ఆ...హల్లెలుయా (2)
ఆ.........హల్లెలూయా
1. బలమిచ్చు వాడా బలవంతుడా- శక్తి నిచ్చు వాడా శక్తి
మంతుడా

తృప్తినిచ్చు వాడా తనయులకు - ముక్తి నిచ్చు వాడా
మృత్యుంజయుడా
మాకై మరల రానుంటివా- యేసు (2)
2. ఆదియు అంతము నీవేగా - ఆరాద్యుండవు నీవేగా
అత్యున్నతుడా అతి ప్రియుడా - ఆత్మస్వరూపి ఆశ్రయుడా
అనిశం నిన్నే కీర్తింతును - యేసు (2)
3. నీవే దిక్కని నమ్మితిని - నిన్నే గురిగా ఎంచితిని
నీవే మాకు తండ్రివి - నీకు సమస్తము సాద్యమే
నీపై సర్వం మోపితిని - యేసు (2)

పాట:66
జుంటె తేనె ధారలకన్న యేసు నామమే మధురం
యేసయ్యా సన్నిధినే మరువజాలను
జీవిత కాలమంతా ఆనదించెదా- యేసయ్యనే ఆరాధించెదా
1. యేసయ్య నామమే బహు పూజ్యనీయము
నాపై దృష్టి నిలిపి సంతుష్టిగ నను ఉంచి
నన్నెంతగానో దీవించి - జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసెనే
2. యేసయ్య నామమే బలమైన ధుర్గము
నాతోడై నిలచి క్షేమముగా నను దాచి
నన్నెంతగానో కరుణించి - పవిత్ర లేఖనాలతో ఉత్తేజింపజేసెనే

3. యేసయ్య నామమే పరిమళ తైలము
నాలో నివసించె సువాసనగా నను మార్చె
నన్నెంతగానో ప్రేమించి - విజయోత్సవాలతో ఊరేగింపజేసెనే

పాట:67
జీవిత యాత్రలో నాదు గురి నీవెగా - నీకు సాటియెవ్వరు యేసువా
నీవు నడిచావు కెరటాలపై - నన్ను నడిపించుమో యేసువా "జీవిత"
1. నన్ను నడిపించు చుక్కాని నీవేకదా - నీవేకదా
నన్ను కాపాడు దుర్గంబు నీవేగదా - నీవేకదా
నీదు వాక్యంబు సత్యంబుగా - నాకు నిరతంబు జీవంబెగా
నేను పయనించు మార్గంబెగా - నన్ను నడిపించుమో యేసువా "జీవిత"
2. నాకు నిరతంబు మధిలోన నీద్యానమే - నీద్యానమే
నేను స్వరమెత్తి వినిపింతు నీ గానమే - నీ గానమే
నాకు నీవేగా సర్వస్వము - నీదు నామంబె ఆధారము
నాకు సర్వేశ్వరుడనీవెగా - నిన్ను స్తుతియింతుమో యేసువా "జీవిత"

పాట:68
జీవనదిని నా హృదయములో ప్రవహింప చేయుమయా (2)
1. శరీరక్రియులన్నియు నాలో నశియించేయుమయు (2)

2. బలహీన సమయములో నీ బలము ప్రసాదించుము (2)
3. ఆత్మీయవరములతో నన్ను అభిషేకం చేయుమయ (2)
4. ఎండిన ఎముకలన్నియు తిరిగి జీవింపచేయుమయ (2)

పాట:69

జ్యోతిర్మయుడా - నా ప్రాణ ప్రియుడా - స్తుతి మహిమలు నీకే .....

నా ఆత్మలో అనుక్షణం - నా అతిశయము నీవే
నా ఆనందము నీవే - నా ఆరాధన నీవే..... - 2 " జ్యోతి"

1. నా పరలోకపు తండ్రీ - వ్యవసాయకుడా
నీ తోటలోని ద్రాక్షావల్లితో - నను అంటుకట్టి స్థిరపరిచావా
2. నా పరలోకపు తండ్రీ - నా మంచి కుమ్మరి
నీ కిష్టమైన పాత్రను చేయ నను విసిరేయక సారెపై ఉంచావా
3. నా తండ్రి కుమార - పరిశుద్ధాత్ముడా
త్రియేక దేవా - ఆది సంభూతుడా నిన్ను నేనేమని ఆరాధించెద

పాట:70

తల్లి ఒడిలో పవళించే బిడ్డవలెనే - తండ్రి నీ వడిలో నే ఒదిగితినయ్యా - 2

1. వేదన లేదు శోధనలేదు - నీ హస్తము విడువనయ్యా - 2
భయమన్నది లేనే లేదు - ప్రేమతో నడిపితివి నను ప్రేమతో

నడిపితివి
2. నీ ఉపకారం స్మరియించి - స్తుతిస్తోత్రం తెలిపెదను నే స్తుతిస్తోత్రం తెలిపెదను.
చేయివిడువని నా యేసయ్యా - కల్వరినాయకుడా నా కల్వరి నాయకుడా.
3. మంచికాపరి జీవకాపరి - హృదయా పాలకుడా నా హృదయ పాలకుడా
ఆహారమై వచ్చితివా - ఆత్మతో కలసితివా నా ఆత్మతో కలిసితివా.
4. నిన్ను నేను పట్టుకొంటిని - భుజముపైన సోలెదను నీ భుజముపైన సోలెదను.
నీ రెక్కల నీడలోనుండి - లోకాన్ని మరచితిని ఈ లోకాన్ని మరచితిని
5. రేయింపవలు వెతికానయ్యా - నీకై వేచితిని నే నీకై వేచితిని
నా జీవితకాలమంతా - నీ నామం చాటెదను నే నీనామం చాటెదను

పాట:71
తల్లిలా లాలించును తండ్రిలా ప్రేమించును "2"
ముదిమి వచ్చువరకు ఎత్తుకొని ముద్దాడును
చంక పెట్టుకొని కాపాడును యేసయ్యా "తల్లిలా"
1. తల్లియైన మరచునేమో - నేను నిన్ను మరువను
చూడుము నా అరచేతులలో - నిన్ను చెక్కియున్నాను "2"
నీ పాదము త్రొట్రిల్లనీయను నేను నిన్ను కాపాడువాడు

కునుకడు నిదురపోడు అనిచెప్పి వాగ్దానము చేసిన
యేసయ్యా "తల్లిలా"
2. పర్వతాలు తొలగవచ్చు - తత్తరిల్లు మెట్టలన్నీ
వీడిపోదు నాకృప నీకు - నానిబంధనా తొలగదు "2"
దిగులుపడకు భయపడకు నిన్ను విమోచించెదా
నీదుభారమంతా మోసి నాదు శాంతినొసగెదా
అనిచెప్పి వాగ్దానము చేసిన యేసయ్యా "తల్లిలా"

పాట:72
తరతరాలలో...యుగయుగాలలో...జగజగాలలో...
దేవుడు...దేవుడు...యేసే దేవుడు......
1. భూమిని పుట్టింపక మునుపు - భూమికి పునాది లేనపుడు
దేవుడు...దేవుడు...యేసే దేవుడు......
2. పర్వతములు పుట్టక మునుపు - నరునికి రూపం లేనపుడు
దేవుడు...దేవుడు...యేసే దేవుడు......
3. సృష్టికి శిల్పకారుడు - జగతికి ఆదిసంభూతుడు
దేవుడు...దేవుడు...యేసే దేవుడు......
4. నిన్నా నేడు నిరంతరం - ఒకటైయున్న దేవుడు
దేవుడు...దేవుడు...యేసే దేవుడు......

పాట: 73
ధన్యము ఎంతో ధన్యము - యేసయ్యను కలిగిన జీవితము
ఇహమందున,పరమందున - నూరు రెట్లు ఫలముండును
వారె ధన్యులు - వారెంతో ధన్యులు (2)

1. ఎవరి అతిక్రమములు - పరిహరింపబడెనో
ఎవరి పాపములు - మన్నించబడెనో "వారెధన్యులు"
2. క్రీస్తు యేసుకు సమర్పించు - కరములే కరములు
క్రీస్తుయేసు స్వరము విను - వీనులే వీనులు "వారెధన్యులు"
3. ప్రభు యేసుని సేవచేయు - పాదములే సుందరములు
ప్రభుని గూర్చి పాటపాడు - పెదవులే పెదవులు
"వారెధన్యులు"
4. ఆత్మలో నిత్యము - ఎదుగుచున్న వారును
అపవాది తంత్రములు - గుర్తించు వారును "వారెధన్యులు"
5. శ్రమలయందు నిలచి - పాడుచున్న వారును
శత్రు భాణములెల్ల - చెదరగొట్టు వారును "వారెధన్యులు"

పాట:74

ధ్యానించుము దివారాత్రము - దేవుని ధర్మ శాస్త్రము
మహిమకు మార్గము మనిషికి స్వర్గము
చూపించు దేవుని వాక్యము... చూపించు దేవుని వాక్యము...
1. నీటి కాలువ గట్టునా నాటబడిన చెట్టువలెనుందువు
జీవితమంతయు - చేయున దంతయు
సఫలముగ జరుగును ఇది నమ్ముము (2)
2. త్రోవకు వెలుగు నిచ్చుదీపము - ఆత్మకు బలమునిచ్చు
దైవము
చదువుము అనుదినం - ఈ ఉపదేశము
చేరెదము ఆ పరమ దేశము (2)

పాట:75

దినదినంబు యేసుకు - దగ్గరగా చేరుతా
అనుక్షణంబు యేసుని - నామదిలో కోరుతా
ఎల్లప్పుడు యేసువైపు - కనులెత్తి పాడుతా
ప్రభుని మాట నాదు భాట - విభుని తోనే సాగుతా "దిన"

1. మారిపోయే లోకమందు - మనుష్యులెంతో మారినా
మారునా ప్రభు యేసు ప్రేమ - ఆశతోడ చేరనా "దిన"

2. దైవ వాక్యం - జీవ వాక్యం దిన దినంబు చదువుతా
ప్రభుని మాట నాదు భాట విభునితో మాట్లాడుతా "దిన"

3. ఎన్నడు ఎడబాయడు నను - విడువడు ఏ మాత్రము
ప్రభువే నాదు అభయము - భయపడను నేనేమాత్రము "దిన"

4. పరిశుద్ధముగా అనుకూలముగా - జీవయాగమై నిలిచెద
సిలువ మోసి సేవ చేయ - యేసుతోనే కదులుతా "దిన"

పాట:76

దాహము గొన్నవారలారా దాహము తీర్చుకొనండి
దేవుడేసే జీవజలము - త్రాగ రారండి
హల్లెలూయ దేవుడేసే జీవజలము త్రాగ రారండి

1. జీవ జలము శ్రీ యేసుక్రీస్తు జీవపు ఊటలు ప్రవహింప జేయున్
జలము పొంది - జీవము నొంద జలనిధి చేరండి "దేవుడేసే"

2. నేనిచ్చు నీరు త్రాగెడివారు ఎన్నటికిని దాహముగొనరు
అని సెలవిచ్చిన ప్రభు యేసు క్రీస్తు చెంతకు చేరండి "దేవుడేసే"

3. తన పాపములను ఎరిగినవాడు తండ్రి క్షమాపణ కోరినవాడు

తప్పక పొందును జీవజలము త్వరపడి పరుగిడి రండి
"దేవుడేసే"

పాట:77
దావీదు వలె నాట్యమాడి - తండ్రిని స్తుతించెదము (2)
యేసయ్యా స్తోత్రముల్ - యేసయ్యా స్తోత్రముల్ (2)
1. తంబురతోను సితారతోను తండ్రిని స్తుతించెదను (2)
“యేసయ్యా"
2. కష్టము కలిగిన - నష్టము కలిగినా తండ్రిని స్తుతించెదను
(2) “యేసయ్యా"
3. పరిశుద్ధ రక్తముతోపాపము కడిగిన - తండ్రిని స్తుతించెదను
(2) “యేసయ్యా"
4. క్రీస్తుతో నన్ను ఫలింపజేసిన - తండ్రిని స్తుతించెదను (2)
“యేసయ్యా"

పాట:78
దేవ సంస్తుతి చేయవే మనసా శ్రీమంతుడగు యెహోవా
సంస్తుతి చేయవే మనసా
దేవ సంస్తుతి చేయుమా - నా జీవమా యెహోవా దేవుని
పావన నామము నుతించుమా - నా యంతరంగము లో
వసించునో సమస్తమా “దేవ”
1. జీవమా, యెహోవా నీకు జేసిన మేళ్లన్ మరవకు - నీవు
చేసిన పాతకంబులను
మన్నించి జబ్బు - లేవియున్ లేకుండ జేయును ఆ

కారణముచే “దేవ”
2. చావు గోతినుండి నిన్ను లేవనెత్తి దయను గృపను - జీవ కిరీటముగ వేయును
 నీ శిరసు మీద - జీవ కిరీటముగ వేయును ఆ కారణముచే “దేవ”
3. యౌవనంబు పక్షిరాజు యౌవనంబు వలెనె క్రొత్త - యౌవనంబై వెలయునట్లుగ
 మేలిచ్చి నీదు భావమును సంతుష్టిపరచునుగా ఆ కారణముచే “దేవ”
4. పామరుల మని ప్రత్యుపకార ప్రతి ఫలంబుల్ పంపలేదు - భూమికన్న నాకసంబున్న
 యెత్తుండు దైవ - ప్రేమ భక్తి జనుల యందున ఆ కారణముచే “దేవ”
5. పడమటికి దూర్పెంతయెడమో పాపములకును మనకునంత-యెడము కలుగజేసియున్నాడు
 మన పాపములను ఎడముగానే చేసియున్నాడు ఆ కారణముచే “దేవ”
6. మనము నిర్మితమయిన రీతి తనకు దెలిసియున్న సంగతి- మనము మంటివార మంచును
 జ్ఞాపకముచేసి కొనుచు కఋణ జూపు చుండును ఆ కారణముచే “దేవ”

పాట:79
 దేవుని ప్రేమలో కొనసాగుమా - ఓ సోదరా ! ఓసోదరీ !!

విశ్వాసములో జీవించుమా....ఓ సోదరా ! ఓసోదరీ !!
నీతిమంతుడు నిత్య దేవుడు నీతో వుండును ఎల్లప్పుడూ...
1. కష్టములు నిను తొందర పెట్టినా - నిందలే నిను బాధించినా
అగ్నిశోధన నీకు కల్గిన - కారు చీకటి కమ్మినా
మరణాంధకారపు లోయలలో నీవు నడిచినను "దేవుని "
2. వ్యాధి బాధలు చుట్టిముట్టినా - మరణ వేదనలు కల్గిన
దుష్టశక్తులు ఆవరించిన - కష్టాల సుడులలో చిక్కిన
గాఢాందకారపు లోయలలో సంచరించినను " దేవుని "

పాట:80
దేవుని యందు - నిరీక్షణ నుంచి
ఆయనను స్తుతించు - నా ప్రాణమా
1. ఏ పాయము రాకుండ నిన్ను - దివారాత్రులు కాపాడు వాడు
ప్రతిక్షణం - నీపక్షముండు రక్షకుడు "దేవుని"
2. చీకటిని వెలుగుగ చేసి - ఆయన నీ ముందు పోవువాడు
సత్యమగు జీవమగు - మార్గము యేసే "దేవుని"
3. నీకు సహాయము చేయువాడు - సదా ఆదుకొను వాడు ఆయనే
ఆధారము - ఆధరణ ఆయనలో "దేవుని"
4. తల్లి తన బిడ్డను మరచినను - మరువడు నీ దేవుడు నిన్ను
తల్లి కన్న తండ్రికన్న ఉత్తముడు "దేవుని"
5. నీకు విరోధముగా నిరూపించిన - ఏవిధ ఆయుధమును వర్ధిల్లదు

శత్రువులు మిత్రులుగా మారుదురు "దేవుని"
6. పర్వతములు తొలగి పోయినను - తన కృప నిన్ను ఎన్నడు వీడదు
కనికర సంపన్నుడు - నీ దేవుడు "దేవుని"
7. స్తుతి మహిమలు నీకే ప్రభు - నిత్యము నిన్నే కొనియాడెద
హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ "దేవుని"

పాట:81
దేవుని సముఖ జీవ కవిలెలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా
1. జీవవాక్యము నిలలో చాటుచు - జీవితము లర్పించిరే
హత సాక్షుల కవిలెలోన - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా "దేవుని"
2. ఆకాశమండలములలో తిరిగెడు - అంధకార శక్తులను గెలిచిన
విజయవీరుల కవిలెలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా "దేవుని"
3. పరిశుద్ధ యెరుషలేము సంఖ్య - పరిశుద్ధ గ్రంథము సూచించు
సర్వోన్నతుని పురములలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా "దేవుని"
దేవుని సముఖ జీవ కవిలెలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా
4. దేవుని సన్నిధి మహిమ ధననిధి - దాతను వేడి వరము

పొందిన
ప్రార్థన వీరుల కవిలెలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా "దేవుని"
5. పరమునుండి ప్రభువు దిగగా - పరిశుద్ధులు పైకెగయునుగా
పరిశుద్ధుల కవిలెలో - నీ పేరున్నదా...ఆ..ఆ నీపేరున్నదా "దేవుని"

పాట:82
దేవుని సన్నిధిలో సంపూర్ణ సంతోషం
ఆ శిలువ నీడలో సంపూర్ణ క్షేమము
నా యేసులో దొరుకునులే నిత్యాజీవము
నా క్రీస్తులో దొరుకునులే నిత్యానందము
1. రాజులను అధికారులను నమ్ముకొనుటకంటే
నా యేసుని నమ్ముటలో నా జీవిత ధన్యకరం
నా యేసు సన్నిధి అదే నాకు పెన్నిధి
తోడుగా నీడగా నను నడిపించునులే
జీవము జీవకిరీటము నా యేసులో దొరుకునులే
2. కునుకడు నిద్రపోడు నా దేవుడు ఎన్నడు
కంటికి రెప్పవలే నను కాచి కాపాడును
కరువైన కారు చీకటైనా భయమికలేదులే
కరుణించి తన కృప చూపి నను నడిపించును

పాట:83

దేవునికి స్తోత్రము గానము - చేయుటయే మంచిది
మనమందరము స్తుతిగానము - చేయుటయే మంచిది
1. యెరుషలేము యెహోవాయే - కట్టుచున్న వాడనీ
ఇశ్రాయేలీయులను - పోగు చేయు వాడని
2. గుండె చెదరిన వారిని - బాగుచేయు వాడనీ
వారి గాయము లన్నియు - కట్టుచున్న వాడని
3. నక్షత్రముల సంఖ్యను - ఆయనే నియమించెను
వాటికన్నియు పేరులు పెట్టుచున్న వాడని
4. ప్రభువు గొప్ప వాడును - అధిక శక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే మితియు లేని వాడని
5. దీనులకు అండాయనే - భక్తి హీనుల కూల్చును
సితారతో దేవుని - స్తుతులతో కీర్తించుడి
6. ఆయన ఆకాశము - మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము - సిద్ధ పరచు వాడని
7. పర్వతములో గడ్డిని - పశువులకు మొలిపించును
అరచు పిల్ల కాకులకును - ఆహారము తానీయును
8. యెరుషలేము యెహోవను - సీయోనూ నీ దేవునీ
కీర్తించుము కొని యాడుము - ఆనందించు వాడని

పాట:84
దేవుడు మనకు ఎల్లప్పుడు - తోడుగ నున్నాడు - 2
1. ఏదెనులో ఆదాముతోనుండెన్ -హానోకుతోడ నేగేను
ధీర్ఘదర్శకులతో నుండెను - ధన్యులు దేవుని గలవారు
"తోడుగ"

2. దైవాజ్ఞను శిరసావాహించి - దివ్యముగ నబ్రాహాము
కన్న కుమరుని ఖండించుటకు - ఖడ్గమునెత్తిన యపుడు
"తోడుగ"
3. యేసేపు ద్వేషించబడి నపుడు - గోతిలో త్రోయ బడినపుడు
శోధనలో చెరసాలయందు - సింహాసన మెక్కిన యపుడు
"తోడుగ"
4. ఫరోరాజు తరిమిన యపుడు - ఎర్రసముద్రపు తీరమున
యోర్దాను నది దాటినపుడు - ఎరికో కూలినా యపుడు
"తోడుగ"
5. దావీదు సింహము నెదిరించినపుడు - దైర్యముగ, చీల్చినపుడు
గొల్యాతును హతమార్చినపుడు - సౌలుచే తరమ బడినపుడు
"తోడుగ"
6. సింహపు బోనులో దానియేలు - షడ్రకు,మేషకు, అబెద్నెగో
అగ్ని గుండములో వేయబడెన్ - నల్గురుగా కనబడినపుడు
"తోడుగ'
7. పౌలు బంధించబడినపుడు - పేతురు చెరలో నున్నపుడు
అపొస్తులులు విశ్వాసులు - హింసించాబడిన యపుడు
"తోడుగ"

## పాట:85

దేవుడు మాపక్షమున ఉండగా మాకు విరోది ఎవడు
జీవము గల దేవుని సైన్యముగా శాతానుని ఓడింతుము "2"

యుద్ధం యెహోవాదే రక్షణా యెహోవాదే
విజయం యెహోవాదే ఘనతా యెహోవాదే " దేవుడు "
1. మా దేవునీ భాహువే తన ధక్షిణా హస్తమే
ఆయన ముఖ కాంతియే మాకు జయమిచ్చును"2"
తనదగు ప్రజగా మము రూపించి - నిరతము మాపై
కృపచూపించి
తన మహిమకై మము పంపించి- ప్రభావమును కనబరుచును
" యుద్ధం"
2. మా దేవునీ ఎరిగినా జనులుగా మేమందరం
భలముతో ఘన కార్యముల్ చేసి చూపింతుము "2"
దేవుని చేసుర క్రియలు చేసి - భూమిని తల క్రిందులుగా చేసి
ఆయన నామము పైకెత్తి - ప్రభు ద్వజము స్తాపింతుము
"యుద్ధం "

పాట:86
దేవుడంటే నీకిష్టమా - ఏ కష్టానికైన సిద్ధమా- 2
అవసరానికే దైవమా అనుభవించుటే న్యాయమా
నీ సుఖమే ముఖ్యమా తన త్యాగమే వ్యర్థమా
నీ బ్రతుకే నీ ఇష్టమా - 2 దేవునికే సంతాపమా "దేవుడంటే"
1. హానోకు భూమిపై దేవునితో నడచెను
దేవునికే యిష్టుడై - దేవుడతనిని తీసుకెళ్ళేను
నువ్వు దేవునికిష్టుడవైతే నిను కూడా తీసుకెళ్ళును
తన దూతలనే పంపి లాజరువలె తీసుకెళ్ళును
దేవునిలో కష్టపడి - రక్షించుటకిష్టపడి

దేవుని సేవకు సమస్తాన్ని అర్పించాలి
ఆదేవుని పని చేసేవారతనికి కావాలి
వారే తనకిష్టం - తన ఇష్టం ఎవరికి ఇష్టం

2. నశియించు ఆత్మల కొరకు కదలాలి నీవు నేడు
తన వారిని రక్షించుట కొరకు నలగాలి ప్రతి రోజు
క్రీస్తునే నమ్ముటకాక శ్రమపడుటే నేర్చుకోవాలి
నిను చూచిన ఆదేవుడే దూతలతో పొంగిపోవాలి
ఒక్క పాపి మారితే ఒకరిని నీవు మార్చితే
అంతకన్న ఆదేవునికింకేమి కావాలి
ఆదేవుని పనిలో మరణిస్తే నినుచూడాలి
వారే తనకిష్టం - తన ఇష్టం ఎవరికి ఇష్టం

పాట:87
దేవుడే నా కాశ్రయంబు - దివ్యమైన దుర్గము= మహా
వినోదుడాపదల సహాయుడై నన్ బ్రోచును
అభయ - మభయ - మభయ మెప్పు - డానంద -
మానంద - మానంద మౌగ ||దేవుడే||
1. పర్వతములు కదలిన నీ - యుర్వి మారు పడినను =
సర్వమును ఘోషించుచు నీ - సంద్రముప్పొంగినన్ -
అభయ - మభయ - మభయ మెప్పు- డానంద ||దేవుడే||
2. దేవుడెపుడు తోడు కాగ - దేశము వర్ధిల్లును =
ఆ తావునందు ప్రజలు మిగుల - ధ న్యులై వసింతురు -
అభయ - మభయ - మభయ మెప్పు - డానంద ||దేవుడే||

3. రాజ్యముల్ కంపించిన భూ- రాష్ట్రముల్ ఘోషించిన =
పూజ్యుండౌ యెహోవా వైరి - బూని సంహరించును -
అభయ - మభయ - మభయ మెప్పు - డానంద ||దేవుడే||

పాట:88

దేవుని వారసులం - ప్రేమ నివాసులము
జీవన యాత్రికులం - యేసుని దాసులము
నవ యుగ సైనికులం - పరలోక పౌరులము
హల్లెలూయ - నవ యుగ సైనికులం - పరలోక పౌరులము

1. దారుణ హింస లలో - దేవుని దూతలుగా
ఆరని జ్వాలలలో - ఆగని జయములతో
మారని ప్రేమ సమర్పణతో - సర్వత్ర యేసుని కీర్తింతుము

2. పరిశుద్ధాత్మునికై - ప్రార్థన సలుపుదము
పరమాత్ముని రాక - బలము ప్రసాదింప
ధరణిలో ప్రభువును జూపుటకై - సర్వాంగ హోమము
జేయుదము

3. అనుదిన కూటములు - అందరి గృహములలో
ఆనందముతోను - ఆరాధనలాయే
వీనుల వినదగు పాటలతో - ధ్యానము చేయుచు
మరియుదము

పాట:89

నజరేయుడా నాయేసయ్యా - ఎన్నియుగాలకైనా
ఆరాధ్య దైవం నీవేనని - గళమెత్తి నీకీర్తి నే చాటెద

1. ఆకాశ గగనాలను నీ జేనతో కొలిచితివి
శూన్యములో ఈ భూమిని వ్రేలాడదీసిన నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం (2) "నజరే"
2. ఆగాధ సముద్రాలకు - నీవే ఎల్లలు వేసితివి
జలములలో బడి నేవెళ్ళినా - నన్నేమి చేయవు నాయేసయ్యా
నీకే వందనం - నీకే వందనం (2) "నజరే"
3. సీయోను శిఖరాగ్రము - నీ సింహాసనమాయెనా
సీయోనులో నిన్ను చూడాలని - ఆశతో ఉన్నాను
నాయేసయ్యా
నీకే వందనం - నీకే వందనం (2) "నజరే"

పాట:90
నడిపిస్తాడు నాదేవుడు శ్రమలోనైనా నను విడువడు
అడుగులు తడబడినా అలసట పైబడినా
చేయితట్టి వెన్నుతట్టి చక్కని ఆలొచన చెప్పి (2)
1. అంధకారమే దారి మూసినా - నిందలే నను కృంగదీసినా
తనచిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు
2. కష్టాల కొలిమి కాల్చివేసినా - శోకాలు గుండెను
చీల్చివేసినా
తనచిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు
3. నాకున్న కలిమి కరిగిపోయిన - నాకున్న బలిమి
తరిగిపోయిన

తనచిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు

పాట:91

నమ్మి నమ్మి మనుష్యులను నీవు నమ్మి నమ్మి
పలుమార్లు మోసపోయావు పలుమార్లు మోసపోయావు
ఇలా... ఎంత కాలము... నీవు సాగిపోదువు...

1. రాజులను నమ్మి - బహుమతిని ప్రేమించినా
బిలాము ఏమాయెను? - దైవదర్శనం కోల్పోయెను
నాయేసయ్యను నమ్మిన యెడల
ఉన్నత బహుమానము నీకు నిశ్చయమే "నమ్మినమ్మి"

2. ఐశ్వర్యము నమ్మి - వెండి బంగారము ఆశించిన
ఆకాను ఏమాయెను? -అగ్నికి ఆహుతి ఆయెను
నాయేసయ్యను నమ్మిన యెడల ( యెహోషువ 7:21,26 )
మహిమైశ్వర్యము నీకు నిశ్చయమే "నమ్మినమ్మి"

3. సుఖ భోగము నమ్మి - ధనాపేక్షతో పరుగెత్తిన
గెహజీ ఏమాయెను? - రోగమును సంపాదించెను
నాయేసయ్యను నమ్మిన యెడల ( 2 రాజులు 5:26,27 )
శాశ్వతమైన ఘనత నీకు నిశ్చయమే "నమ్మినమ్మి"

పాట:92

నా తలంపంతా నీవే యేసయ్యా నే కోరెదంతా

నీతోడెకదయ్యా - 2
ఉప్పొంగుతుంది నాలో నీ ప్రేమ - నీ సేవయే నాభాగ్యం యేసయ్యా
1. అణువణువు నా ప్రాణమంతా వేచియున్నది నీకై నిరతము - 2
నీవే నాకు సర్వము ప్రభువా - 2
2. నిన్ను ఎరుగక నశించిపోతున్న - ఆత్మలభారం నాలోరగిలే - 2
నీకై నేను ముందుకు సాగెద - 2
3. నలిగిపోతుంది నాప్రియ దేశం - శాంతిసమాధనం దయచేయుమయ్యా - 2
రక్షణ ఆనందం నింపుము దేవా - 2

పాట:93
నన్నాకర్షించిన నీ స్నేహబంధం - ఆత్మీయ అనుబంధం (2)
ఆరాధన - నీకే యేసయ్యా (2)
నాచేయిపట్టి నన్ను నడిపి చేరదీసిన దేవా (2)
1 మహా ఎండకు కాలిన అరణ్యములో
స్నేహించిన దేవుడవు నీవూ
సహాయకర్తగ తోడు నిలచి తృప్తి పరచిన దేవా..
చేరదీసిన ప్రభువా.. (2)
నన్నాకర్షించిన నీ ప్రేమ బంధం- అనురాగ సంబంధం

2 చెడిన స్థితిలో లోకంలో పడియుండగా
ప్రేమించిన నాధుడవు నీవే
సదాకాలము రక్షణ నిచ్చి శక్తినిచ్చిన దేవా
జీవమిచ్చిన ప్రభువా.. .(2)
నన్నాకర్షించిన నీ స్నేహ బంధం - ఆత్మీయ అనుబంధం

పాట:94

నా ప్రియుడు నా స్నేహితుడు
అతి మధురం అతి కాంక్షనీయుడు
దవళవర్ణుడు రత్నవర్ణుడు
అతడే నా ప్రియుండు అతడే నా స్నేహితుడు
1. ప్రభువా పది వేళలో అతి సుందరుడా
పరిశుద్ధుల కొరకై వచ్చు చున్నావా- 2
పరలోకములో మమ్ము చేర్చుకొందువా - 2 "నాప్రియుడు"
2. సుగంధ పరిమళాల సువ్వాసనా
పరిశుద్ధులు కుమ్మరించు ఆరాధనా
షూలమ్మితి సంఘమునే కోరుకొందువా "నాప్రియుడు"
3. ప్రభు యేసు నామమందు విశ్వసించినా
పవిత్రా రక్తములో కడుగ బడుదువు
పరిశుద్ధుల విందులో ఆనందింతువు "నాప్రియుడు"

పాట:95

నాది నాది అంటు వాదులాట నీకెందుకు
ఏదినీది కాదు సత్యమిది ఎరుగ వెందుకు

ఇహాలోక ఆశలెందుకు పైనున్న వాటినే వెదుకు (2)
1 నిన్న నీది అనుకున్నది నేడు నీది కాకపోయెనే
నేడు నీకు ముందున్నది రేపు కానరాకపోవునే
క్షణికమైన వాటికొరకు ప్రాకులాట నీకెందుకు
అక్షయ దైవ రాజ్యమే నిలుచును తుదవరకు
2 నీదగ్గర ధనముంటే నీచుట్టు మనుష్యులుంటారు
నీలోపల బలముంటే నిను మా వాడని అంటారు
నీధనము నీబలగం నీ చావునాపలేవు
తప్పకుండ ఒక నాడు మట్టిలోన కలుస్తావు
3 నీకున్న గొప్ప ఖ్యాతి నిన్ను రక్షించలేదు
నీ యెక్క సొంత నీతి శిక్షను తప్పించలేదు
గడ్డి పూవులాంటిదేగదా ఇలలోన నీదు జీవితం
యేసయ్యకు అర్పిస్తే అవుతుందిలే సార్థకం

పాట:96

నా జీవిత యాత్రలో ప్రభువా - నీ పాదమే శరణం
ఈలోకమునందు నీవు తప్ప - వేరే ఆశ్రయం లేదు
1. ఈ లోకనటన ఆశలన్నియు - తరిగి పోవుచుండగా
మారని నీ వాగ్ధానములన్నియు - నే నమ్మిసాగెదను "నాజీవి"
2. పలువిధ శోధన, కష్టములు - ఆవరించు చుండగా
కలత చెందుచున్న నా హృదయమును - కదలకకాపాడుము
"నాజీవి"
3. నీసన్నిధిలో సంపూర్ణమైన - సంతోషము కలదు

నీదు కుడి హస్తములో నిత్యమున్న - నాకు సుఖక్షేమమేగా "నాజీవి"

పాట:97

నా నీతి నీవే నా ఖ్యాతి నీవే నా దైవమా యేసయ్యా...
నా క్రియలు కాదు నీ కృపయే దేవా నా ప్రాణమా యేసయ్యా...
నదులంత తైలం, విస్తార బలులు నీ కిచ్చినా చాలవయ్యా..
నీ జీవితాన్నే నాకిచ్చినావు నీకే నా జీవమయ్యా....
హలెలూయా...ఆమేన్ హలెలూయా -
హలెలూయా...ఆమేన్ హలెలూయా

1. నాధీన స్థితిని గమనించి నీవు - దాసునిగా వచ్చావుగా
నా దోష శిక్ష భరియించినీవు - నను నీలో దాచావుగా
ఏమంత ప్రేమ నా మీద నీకు నీ ప్రాణమిచ్చావుగా
నీ రక్తమిచ్చి కొన్నావు నన్ను - యజమానుడవు నీవేగా " హలె"

2. నా ప్రియులే నన్ను వెలివేసి నప్పుడు నీవు చేరదీసావుగా
నా ప్రక్కనిలచి నను ధైర్యపరచి కన్నీరు తుడిచావుగా
నేనున్న నీకు భయమేలనంటు ఓదార్పునిచ్చావుగా
చాలయ్యా దేవా నీక్రుపయే నాకు బ్రతుకంతయు పండుగా "హలె"

3. ఆ ఊభిలోన నే చిక్కి నప్పుడు నీవు నన్ను చూసావుగా

నీ చేయి చాపి నను పైకి లేపి నీవాక్కు నిచ్చావుగా
నా సంకటములు నా ఋణపు గిరులు అన్నిటిని తీర్చావుగా
నీలోన నాకు నవజీవమిచ్చి నీ సాక్షిగా నిలిపావుగా "హలె"

పాట:98
నాతో మాట్లాడు ప్రభువా - నీవే మాట్లాడుమయ్యా
అ.ప: నీవు పలికితే నాకు మేలయా - నీదర్శనమే నాకు చాలయా
1. నీవాక్యమే నన్ను బ్రతికించేది - నా భాధలలో నెమ్మదినిచ్చేది "నీవు"
2. నీవాక్యమే స్వస్థత కలిగించేది - నా వేదనలో ఆదరణిచ్చేది "నీవు"
3. నీవాక్యమే నన్ను నడిపించేది - నా మార్గములో వెలుతురునిచ్చేది "నీవు"

పాట:99
నా పేరే తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు
నా ప్రేమను వారికి ప్రకటింప కొందరే ఉన్నారు || 2 ||
ఎవరైనా మీలో ఒకరైనా- 2 - వెళతార నా ప్రేమను చెబుతారా - 2 "నా పేరే "
1. రక్షణ పొందని ప్రజలు లక్షల కొలదిగా ఉన్నారు
మారుమూల గ్రామములో ఊరిలో పలు వీధుల్లో || 2 ||

ఎవ్వరైనా మీలో ఒకరైనా- 2 - వెళతార నా ప్రేమను చెబుతారా
- 2 "నా పేరే "
2. వెళ్ళగలిగితె వెళ్ళు తప్పక వెళ్ళండి
వెళ్ళలేక పోతె వెళ్లే వారిని పంపండి || 2 ||
ఎవ్వరైనా మీలో ఒకరైనా- 2 - వెళతార నా ప్రేమను చెబుతారా
- 2 "నా పేరే "

పాట:100
నా వేదనలో వెదకితిని - శ్రీయేసుని పాదాలను
నా మనస్సులో కోరితిని - నీ రూపమునే దీనుడనై "నావేదన"
1. వేకు జాములో విలపించితిని - నా పాపములో వ్యసనములో
ఓదార్చుము విసుగొందక - నీ కృపలో నా ప్రభువా - 2
"నావేదన"
2. నీ హస్తములో నిదురింపజేయుమా - నీ ప్రేమలో
లాలించుమా
ఓదార్చుము విసుగొందక - నీ కృపలో నా ప్రభువా - 2
"నావేదన"

పాట 101
నాకనుల వెంబడి కన్నీరు రానీయకా...
నా ముఖములో దుంఖమే ఉండనీయకా
చిరు నవ్వుతో నింపిన యేసయ్యా - చిరు నవ్వుతో నింపినా
యేసయ్యా..

ఆరాధనా ఆరాధనా ఆరాధనా నీకే "2" " నాకనుల"
1. అవమానాలను ఆశీర్వాదముగా - నిందలన్నిటినీ దీవెనలగా మార్చి "2'
నేను వేసే ప్రతి అడుగులో నీవే నా దీపమై.... "2"
చిరు నవ్వుతో నింపిన యేసయ్యా -
చిరు నవ్వుతో నింపినా యేసయ్యా.. "ఆరాధనా"
2. సంతృప్తి లేని నాజీవితములో - సమృద్ధినిచ్చి ఘన పరచినావు "2"

నా మురికి జీవితాన్ని ముత్యముగా మార్చి ...... "2"
చిరు నవ్వుతో నింపిన యేసయ్యా -
చిరు నవ్వుతో నింపినా యేసయ్యా.. "ఆరాధనా"

పాట:102
నా దీపము యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలో నైనా - జడివానలోనైనా
ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము - నీవు వెలిగించిన దీపము
1. ఆరని దీపమై దేదీప్యమానమై
నాహృదయ కోవెలపై దీపాల తోరణమై
చేసావు పండగ - వెలిగావు నిండుగా "నా దీపము"

2. మారని నీ కృప నను వీడనన్నది
మర్మాల బడిలోన సేద దీర్చుచున్నది
మ్రోగించుచున్నది - ప్రతిచోట సాక్షిగా "నా దీపము"
3. ఆగని హోరులో ఆరిన నేలపై
నాముందు వెలసితివే సైన్యములకధిపతివై
పరాక్రమశాలివై - నడిచావు కాపరిగా "నా దీపము"

పాట:103
సా: నా ప్రాణానికి ప్రాణం - నీవే యేసయ్యా...
స్నేహానికి నిజ స్నేహం - నీవే యేసయ్యా..
ప: నా ప్రాణానికి ప్రాణాం నీవేనయ్యా -
స్నేహానికి నిజ స్నేహం నీవేనయ్యా
నిజ స్నేహానికి నిర్వచనం నీవే యేసయ్యా..
1. ప్రాణ స్నేహితులమని బంధువులు స్నేహితులు
కన్నీటి సమయములో ఒంటరిని చేసారు - 2
ఆస్తులున్న వేళ్ళలో అక్కున చేరారు
ఆపద సమయాలలో అంతులేక పోయారు
జంటగ నిలచితివి నా ప్రాణమా - కన్నీరు తుడిచితివి
నా స్నేహమా కన్నీరు తుడిచితివి - 2
2. నీవే నా ప్రాణమని కడవరకు విడువ నని
బాసలన్ని మరచి అనాథగ నన్ను చేసారు

నేనున్నానంటు నా చెంతన చేరావు
ఎవరు విడచిన నను విడువనన్నావు
జంటగ నిలచితివి నా ప్రాణమా - కన్నీరు తుడిచితివి
నా స్నేహమా కన్నీరు తుడిచితివి - 2

పాట:104

నావన్ని అంగీకరించుమీ దేవా - నన్నెపుడు నీవు కరుణించుమీ

నావన్ని కృపచేత నీవలన నొందిన - భావంబునను నేను బహుదైర్యమొందెద

1. నీకు నా ప్రాణము నిజముగ నర్పించి - నీకు మీదుగట్టి నీ కొరకు నిల్పెద
2. సత్యంబు నీ ప్రేమ చక్కగా మధి బూని - నిత్యంబు గరముల నీ సేవ జేసెద
3. నీ సేవ జరిగెడు నీ ఆలయమునకు - ఆశచే నడిపించు మరల నా పదములు
4. పెదవులతో నేను బెంపుగ నీ వార్త - గదలక ప్రకటింప గలిగించు దృఢభక్తి
5. నా వెండి కనకంబు నా తండ్రి గైకొనిమీ - యావంత యైనను నాశించ మదిలోన
6. నీవు నా కొసగిన నిర్మల బుద్ధిచే - సేవ జేయగ నిమ్ము

స్థిరభక్తితో నీకు
7. చిత్తము నీ కృపా యత్తంబు గావించి - మత్తిల్ల కుండగ మార్గంబు దెలుపుము
8. హృదయంబు నీకిత్తు సదనంబు గావించి - పదిలంబుగా దాని బట్టి కాపాడుము

పాట:105
నా నోటన్ క్రొత్త పాట నా యేసు ఇచ్చెను ..
ఆనందముతో హర్షించి పాడెదన్
జీవించు కాలమంతయు - హల్లేలూయ....
1. అంధకార పాపమంత - నన్ను చుట్టగా
దేవుడే నా వెలుగై - ఆధరించెను
2. దొంగ ఊబి నుండి - నన్ను లేవనెత్తెను
రక్తముతో నన్ను కడిగి - శుద్ధి చేసెను
3. నాకు తల్లిదండ్రి మరియు - మిత్రుడాయెనే
నిందలోర్చి ఆయనను - ప్రకటింతును
4. వ్యాది భాధ లందు నేను - మొర్ర పెట్టగా
ఆలకించి బాధ నుండి నన్ను - రక్షించెను
5. భువి లోని భాదలు - నన్నేమి చేయును
పరలోక దీవెనకై - వేచి యున్నాను

పాట:106

1. నా హృదయము వింతగ మారెను (3)
 యేసు నాలోకి వచ్చినందునా (2)
 సంతోషమే... సమాదానమే (3)
 చెప్పనాశక్యమైన సంతోషం -2
2. నిత్య జీవము నీకు కావలెనా (3)
 నేడే యేసు నొద్దకు రమ్మా (2) "సంతోషమే"
3. యేసు క్రీస్తును నేడే చేర్చుకో (3)
 నేడే యేసు నొద్దకు రమ్మా (2) "సంతోషమే"
4. నిత్య సమాధానం నీకు కావలెనా (3)
 నేడే యేసు నొద్దకు రమ్మా (2) "సంతోషమే"

పాట:107 ( కోరస్ )

నా జీవం నా సర్వం నీవే దేవా...(2)
నాకొరకే బలియైన గొర్రె పిల్ల
నా కొరకే రానున్న ఓ మెస్సయ్య
నా జీవం నా సర్వం నీవే దేవా... (2)
తప్పి పోయిన నన్ను వెదకి రక్షించి
మంచి కాపరివై నాకై ప్రాణమిచ్చితివి(2)
ఏమివ్వ గలను నీ ఎనలేని ప్రేమకై
విరిగి నలిగిన హృదయమే నే నర్పింతును

నా జీవం నా సర్వం నీవే దేవా... (2)
నీవే నీవే దేవా..... నాకొరకై బలియైన గొర్రె పిల్ల
నా కొరకే రానున్న ఓ మెస్సయ్య...
నా జీవం నా సర్వం నీవే దేవా... (4) + 1

పాట:108
నాదు జీవ మాయనే నా సమస్తము
నా సర్వస్వం యేసుకే నా సు జీవము
నాదు దైవము దివి దివ్య తేజము
1. క్రుంగిన వేళ భంగ పడినవేళ నాదరికి చేరెను
చుక్కాని లేని నా నావలో నేనుండ అద్దరికి చేర్చెను
ఆత్మతో నింపెను ఆలోచన చెప్పెను
2. సాతాను బందీనై కుములు చున్న వేళ విడిపించె శ్రీయేసుడే
రక్తా మంత కార్చి ప్రాణాలె భలి చేసి విమోచన దయచేసెను
సాతానుని అనగా త్రొక్కా అధికార బలమిచ్చెను
3. కారు మేఘాలే క్రమ్మినా వేళా నీతి సుర్యుడే నడుపును
తుఫానులెన్నో చెలరేగి లేచిన నడుపును నా జీవిత నావన్
త్వరలో ప్రభు దిగి వచ్చును తరలి పోవుదును ప్రభునితో

పాట:109
నాలోని ఆశాజ్యోతినీవే నా ప్రభువా - నీధరికి నడిపించు నావా

నాజీవ నావ
1. నిను నేను ఈ జగాన కొనియాడగా - అనువైన పాటపాడి వినుతింపగ
నీ పదసేవ చేయగ దేవా - ఎనలేని జీవమును - వనగూర్చుమయ్యా - 2
2. నా హృదయ ఆలయాన నివశింపుమా - నీ మహిమ మందిరాన నను నిల్పుమా - 2
పావన నామ జీవనధామ - నాత్మ దీపమును - వెలిగించుమయ్యా - 2

పాట: 110
ఓ ...హో.. హో , ఓ...ఓ..ఓ, ఓ....ఓ....ఓ,
హైలెస్సా.... హైలో,....హైలెస్సా "2"
నా చిన్నిదోనెలో యేసు ఉన్నాడు - భయమేమి లేదు నాకు ఎప్పుడు
యేసుపైనే నా చూపు ఉంచెదా - యేసుతోనేనిత్యం నేను సాగెద "హైలెస్సా"
1. పెనుగాలులే, ఎదురొచ్చినా - తుఫానులే నన్ను ముంచినా
జడియక బెదరక నేను సాగెద - అలయక సొలయక గమ్యం చేరెద "హైలెస్సా"
హైలెస్సా.... హైలో,....హైలెస్సా "2"
2. సాతానుడే శోధించినా - పరిస్థితులే వికటించినా
జడియక బెదరక నేను సాగెద - అలయక సొలయక గమ్యం చేరెద "హైలెస్సా"

హైలెస్సా.... హైలో,....హైలెస్సా “2”

పాట:111

నిరంతరం నీతోనే జీవించాలనే - ఆశ నన్నిల బ్రతికించుచున్నది

నాప్రాణేశ్వరా యేసయ్యా - నా సర్వస్వమా...యేసయ్యా..

1. చీకటిలో నేనున్నప్పుడు - నీ వెలుగు నాపై ఉదయించెను
నీలోనే నేను వెలగాలని - నీ మహిమ నాలో నిలవాలని (2)
పరిశుద్ధాత్మ అభిషేకముతో - నన్ను నింపుచున్నావు- నీ రాకడకై..

2. నీ రూపము నేను కోల్పోయినా - నీ రక్తముతో కడిగితివి
నీతోనే నేను నడవాలని - నీ వలెనే నేను మారాలని (2)
పరిశుద్ధాత్మ వరములతో - అలంకరించుచున్నావు - నీరాకడకై..

3. తొలకరి వర్షపు జల్లులలో - నీ పొలములోనే నాటితివి
నీలోనే చిగురించాలని - నీలోనే పుష్పించాలని (2)
పరిశుద్ధాత్మ వర్షముతో -సిద్ద పరచుచున్నావు - నీరాకడకై.

పాట:112

నిన్నే ప్రేమింతును - నే వెనుతిరుగా

నీ సన్నిదిలో మోకరించి - నీ మార్గములో సాగెదా
నీరసించక సాగెదా నే వెనుతిరుగా "2"

1. నిన్నే ఆరాధింతును - నే వెనుతిరుగా "నీ సన్నిదిలో"
2. నిన్నే కీర్తింతును - నే వెనుతిరుగా "నీ సన్నిదిలో"
3. నిన్నే ప్రార్ధింతును - నే వెనుతిరుగా "నీ సన్నిదిలో"
4. హల్లేలూయా - హల్లేలూయా - హల్లేలూయా - హల్లేలూయా

నీ సన్నిదిలో మోకరించి - నీ మార్గములో సాగెదా

పాట:113

నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా? - వేలాది పొట్టేళ్ళనా? (2) "నీవు"

1. వేలాది నదులంత విస్తార తైలము నీకిచ్చినా చాలునా (2)
గర్భఫలమైన నాజేష్ట పుత్రుని నీకిచ్చినా చాలునా (2) "ఏడాది"
2. మరణ పాత్రుడనైయున్న నాకై మరణించితివి సిల్వలో(2)
కరుణ జూపి నీ జీవ మార్గాన నడిపించుమో యేసయ్యా (2) "ఏడాది"
3. విరిగి నలిగిన బలి యాగముగను నా హృదయ మర్పింతును (2)
రక్షణ పాత్రను చేబూని నిత్యము నిను వెంబడించెదను (2)

"ఏడాది"

4. ఈ గొప్ప రక్షణ నాకిచ్చినందుకు నేనేమి చెల్లింతును? (2)
 కపట నటనాలు చాలించి నిత్యము నిను వెంబడించెదను (2)
"ఏడాది"

పాట:114
 నీ జీవితములో గమ్యంబు ఏదో - ఒకసారి యోచింపవా?
 ఈ నాడే నీవు ప్రభు యేసు కొరకు - నీ హృదయ మర్పించవా?
1. నీ తల్లి గర్భమున నీ వుండినపుడే - నిను చూచె ప్రభు కన్నులు (2)
 యోచించి నావా ఏరీతి నిన్ను - నిర్మించే తన చేతులు "నీ జీవిత"
2. నీ లోన తాను నివసింపగోరి - దినమెల్ల చే జాచెను (2)
 హృదయంబు తలపు - తెరువంగ లేవా యేసు ప్రవేశింపను "నీ జీవిత"
3. తన చేతులందు హృదయంబు ధారల్ - స్రవియించె నీకోసమే (2)
 భరియించే శిక్ష నీ కోసమేగా - ఒకసారి గమనించవా? "నీ జీవిత"
4. ప్రభు యేసు నిన్ను సంధించి నట్టి - సమయంభు ఈ

నాడేగా (2)
ఈ చోటు నుండి ప్రభు యేసు లేక - పోభోకుమా సోదరా "నీ జీవిత"

పాట:115
నీతో సమమెవరు? నీలా ప్రేమించేదెవరు ?
నీలా క్షమియించెదెవరు ? యేసయ్యా
నీలా పాపికై ప్రాణం పెట్టిన వారెవరూ? "2"
1. వెండి బంగారము ధన ధాన్యాలను - ఒక్కపోగేసిన నీతో సరితూగునా “2"
జీవనదులన్నియూ సర్వసముద్రములు - ఒక్కటై ఎగసిన నిన్ను తాకగలవా
నీలా జాలిగల ప్రేమగల దేవుడేరి - నీవేగా మంచి దేవుడవు "2" " నీతో"
2. పలు వేధాలలోమత గ్రంధాలలో - పావనేసుకన్న పరిశుద్ధుడెవరు “2"
పాప పరిహారము సిలువ మరణమొంది - తిరిగి లేచినట్టి దైవ నరుడెవ్వరు
నీలా పరిశుద్ధ దేవుడెవరున్నారయ్యా - నీవేగా విమోచకుడవు "2" "నీతో"
3. నేను వెదకాకున్నా నాకు దొరికితివి - నే ప్రేమించకున్నా

నన్ను ప్రేమించితివి "2"
నీకు గాయాలుచేసి తరచు రేపితిని - నన్నెంతో సహించి క్షమియించితివి
లోక సౌఖ్యాలన్నీ ఒక చోట - కుమ్మరించినా - నీవేగా చాలిన దేవుడవు "2" "నీతో"

పాట: 116
నీ వాక్యమే నన్ను బ్రతికించెను
భాధలలో నెమ్మది నిచ్చెను
కృపా శక్తి దయా సత్య సంపూర్ణుడా
వాక్యమైయున్న యేసు వందనమయ్యా
1. జిగటగల ఊభినుండి లేవనెత్తెను
సమతలమగు భూమిపై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గములో నడుపుచుండెను (2) "నీవాక్య"
2. శత్రువులను ఎదుర్కొనే సర్వాంగ కవచమై
యుద్ధమునకు సిద్ధమనసు నిచ్చుచున్నది
అపవాది వేయుచున్న అగ్ని భాణములను
ఖడ్గమువలె అడ్డుకొని ఆర్పివేయుచున్నది (2) "నీవాక్య"
3. పాల వంటిది జుంటె తేనె వంటిది
నా జిహ్వాకు - మహా మధురమైనది

మేలిమి బంగారుకంటే మిన్నయైనది
రత్న రాశులకన్న కోరతగినది (2) "నీవాక్య"

పాట:117

నీ వుంటే చాలు నీ వుంటే చాలు నీ వుంటే చాలు - నాకూ
1. యెహోవా యీరే - చూచుకొనునూ - నీ వుంటే చాలు నాకు
యెహోవా రాఫా - స్వస్థత నిచ్చు - నీ గాయమే బాగు చేయున్
యెహోవా షమ్మా - తోడై యుండె - అక్కర, లన్నీ తీర్చు
2. యెహోవా ఎలోహీం - సృష్టికి కర్తవు - నీ వాక్కుచే కలుగు ప్రభూ
యెహోవా ఎల్ యోన్ - మహోన్నతుడ - నీ వంటి వారెవరు
యెహోవా షాలోం - శాంతిప్రదాత - నా హృదిలో రమ్మ దేవా
3. యెహోవా ఎల్ ష డాయ్ - శక్తి సంపూర్ణుడా - నా బలము నీవే కదా
యెహోవా రొయీ - కాపరి నీవే - నన్ను కాయుము కరుణామయా
యెహోవా నిస్సీ - జయమిచ్చు దేవా - నా అభయము నీవే ప్రభూ
4. యెహోవా సిద్కేను - నీతి మయుడా - నీ నీతి చాలు

ప్రభువా
యెహోవా మెక్ దిష్క్ మ్ - పరిశుద్ధుడవు - మము పరిశుద్ధ పరచుమయా
యెహోవా శాబోత్ - సైన్యములకు - అధిపతియగు దేవా
5. యెహోవా హోసేను - పాలించు దేవుడా - మేము పాలించు ప్రజలము
యెహోవా ఎల్ హీను - ఓ మా ప్రభువా - నీవు మా దేవుడవు
యెహోవా ఎల్ హెక్ - ఓ నీ ప్రభువు - నీ యొక్క దేవుడు
యెహోవా ఎల్ హే - ఓ నా ప్రభువా - నీవు నాకు దేవుడా

పాట : 118

నీ చేతితో నన్ను పట్టుకో - నీ ఆత్మతో నన్ను నడుపు
శిల్పి చేతిలో శిలను నేను - అనుక్షణము నన్ను చెక్కుము
1. అంధ కారా లోయలోన సంచరించిన భయములేదు
నీ వాక్యం శక్తి గలది - నాత్రోవకు నిత్య వెలుగు (2)
2. ఘోర పాపిని నేను తండ్రి - పాప ఊబిలో పడియుంటిని
లేవ నెత్తుము శుద్ధి చేయుము పొందనిమ్ము నీదు ప్రేమను (2)
3. ఈ భువిలో రాజు నీవే నా హృదిలో శాంతి నీవే
కుమ్మరించుము నీదు ఆత్మను - జీవితాంతం నీ సేవచేసెదన్

పాట:119

నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు

నీ కొరకు నాప్రాణము దప్పిగొనుచున్నది
నా ప్రాణమా నా సమస్తమా- ప్రభుని స్తుతియించుమా
నా యేసు చేసిన మేళ్ళను నీవు మరువకుమా

1. పనికిరాని నన్ను నీవు పైకిలేపితివి
క్రీస్తనే బండపైన నన్నునిలిపితివి (2)
నా అడుగులు స్థిరపరచి బలము నిచ్చితివి
నీదు అడుగు జాడలనే వెంబడింతు ప్రభు
నే వెంబడింతు ప్రభు "నాప్రాణమా"

2. అంధకారపు లోయలలో నేను నడచితిని
ఏ అపాయము రాకుండా నన్ను నడిపితివి (2)
కంటి పాపగ నీవు నన్ను కాచితివి
కన్న తండ్రివి నీవని నిన్ను కొలిచెదను
ఇలలో నిన్ను కొలిచెదను "నాప్రాణమా"

3. నీదు ఆత్మతో నిండుగా నన్ను నింపు ప్రభు
ఆత్మ ఫలములు దండిగా నీకై ఫలియింతును (2)
నీవు చేసిన మేళ్ళను నేనెట్లు మరతు ప్రభు
నీ కొరకు నే సాక్షిగ ఇలలో జీవింతును
నే ఇలలో జీవింతును "నాప్రాణమా"

పాట:120

నీవ్వుంటే నాకు చాలు యేసయ్యా

నీ వెంటే నేను వుంటానేసయ్యా -2
నీ మాట చాలయ్యా - నీ చూపు చాలయ్యా
నీ తోడు చాలయ్యా - నీ నీడ చాలయ్యా
1. ఎన్ని భాధలున్నను - ఇబ్బందులైనను
ఎంత కష్టమొచ్చిన - నిష్టూరమైననూ "నీ మాట"
2. బ్రతుకునావ పగిలిన - కడలి పాలైనను
అలలు ముంచివేసినా - ఆశలు అణగారిన "నీ మాట"
3. ఆస్తులన్నీ పోయిన - అనాధిగా మిగిలిన
ఆప్తులే విడనాడినా - ఆరోగ్యం క్షీణించినా "నీ మాట"
4. నీకు ఇలలో ఏదియు - లేదు అసాధ్యము
నీదు కృపలో మాకేదియు - కాదిల సమానము "నీ మాట"

పాట: 121
నీకున్న భారమంత ప్రభుపై నుంచు - కలవర చెందకుమా..
ఆయనె నిన్ను ఆధరించునూ - అద్భుతములు చేయున్
1. నీతి మంతులను కదలనీయడు - నిత్యము కాచి నడిపించును
2. మనలను కాచే దేవుడాయనే - మనకునీడగా ఆయనే ఉండును
3. తల్లి తండ్రి విడచినను - ఆయనే మనలను హత్తుకొనును
4. ప్రభువు మన పక్షమైయుండగా - ఎదురు నిలువ గల

వాడెవ్వడు
5. ప్రభుకు జీవితం సమర్పించెదం - ఆయనే అంతా సఫలం చేయును
6. మనకున్న భారమంతా ప్రభుపై నుంచెదము కలవర చెందకుమా
ఆయనే మనలను ఆధరించును - అద్భుతములు చేయును..

పాట:122
నీధనము నీఘనము ప్రభు యేసుదే
నీ దశమాభాగములెల్ల నీయ వెనుదీతువా
1. ధరలోన ధన ధాన్యముల నీయగా - కరుణించి కాపాడి రక్షింపగా
పరలోక నాధుండు నీకీయగా - మరి యేసు కొరకీయ వెనుదీతువా "నీధన"
2. పాడిపంటలు ప్రభువు నీకియగా - కూడుగుడ్డలు నీకు దయచేయగా
వేడంగ ప్రభుయేసు నామంబును - గడువేల ప్రభుకీయ ఓ క్రైస్తవా "నీధన"
3. వెలుగు నీడలు గాలి వర్షంబులు - కలిగించె ప్రభునీకు ఉచితంబుగా
వెలిగించ ధరయందు ప్రభు నామము - కలిమి కొలది ప్రభునకర్పించవా "నీధన"

4. కలిగించే సకలంబు సమృద్ధిగా - తొలగించె పలుభాధ భరితంభులు
 బలియాయె నీపాపముల కేసుడు - చెలువంగ ప్రభుకీయ చింతింతువా "నీధన"
5. పరిశుధ్ధ దేవుని మంధిరమున్ - పరిపూర్ణముగాను యోచించుడి
 పరిశుధ్ధ బాగంబు విడదీయుడి - పరమాత్మ దీవెనలను బొందుడీ "నీధన"

పాట:123
 నీకన్నా లోకాన నా కెవరున్నారయ్యా
 నాకున్న తోడు నీడ నీవే యేసయ్యా
1. నీలా ప్రేమించేవారు ఎవరున్నారయ్యా
 ప్రాణం బెట్టిన దేవుడవు నీవే యేసయ్యా
2. నీలా బోధించేవారు ఎవరున్నారయ్యా
 జీవం ఉన్న దేవుడవు నీవే యేసయ్యా
3. నీలా రక్షించేవారు ఎవరున్నారయ్యా
 రక్తం కార్చిన దేవుడవు నీవే యేసయ్యా
4. నీలా పోషించేవారు ఎవరున్నారయ్యా
 అన్నీ తెలిసిన దేవుడవు నీవే యేసయ్యా

పాట:124

నీ రాజ్యం శాశ్వాత రాజ్యం నీ పరిపాలన తర తరములు నిలుచును
అది యేసు రాజ్యం పరలోక రాజ్యం నిత్యజీవం దొరుకును అది మోక్షమార్గం

1. ఆత్మవిషయమై దీనులైన వారు ధన్యులు ధన్యులు ధన్యులు
నీతి నిమిత్తం హింసింహబడువారు ధన్యులు ధన్యులు
పరలోక రాజ్యం వారిది పరిశుద్ధరాజ్యం వారిది "2" "అది యేసురాజ్యం"

2. ఆకలే లేదు ధాహమూలేదు పరలోక మన్నాను యేసు మనకు దయచేయును
ధుంఖమూ లేదు ఇక మరణమూ లేదు నిత్యజీవాన్ని మనకు ఇచ్చును
ఇక చింత ఏల మానవా ప్రభుయేసు నే చేరుమా "2" "అది యేసురాజ"

పాట:125

నీవంటివారుఎవరుఈలోకంలోయేసయ్యా
నీవేమాదేవుడవుయేసయ్యా

యేసయ్య......నాయేసయ్యా
1. తీసావునన్నునేలనుండి-చేసావునీదురూపంబులోఆ....ఆ
నీజీవఆత్మనునాకొసగినావు-జీవింపజేసినజీవాధిపతివి
2. దీనులనుపైకిలేవనెత్తువాడవు-
బీదలనుకనికరించుదేవుడవునీవుఆ...ఆ
నీప్రేమహస్తాలలోనన్నుదాచి-ఆదరించుకాపాడుదేవుడవునీవు
3. మరణమునుండినాప్రాణమున్-
కన్నీళ్ళువిడువకుండానాకన్నులన్ఆ...ఆ
జారిపడకుండానాపాదములను-
రక్షించువాడవునీవేయేసయ్యా

పాట:126

నీ ముఖము మనోహరము - నీ స్వరము మాధుర్యము
నీ పాదాలు అపరంజి మయము
యేసయ్యా నా ప్రాణ ప్రియుడా - మనగలనా నిను వీడి క్షణమైన
1. నీవే నాతోడువై నీవే నాజీవమై - నా హృదిలోన నిలిచిన జ్ఞాపికవై
అణువణువున నీకృప నిక్షిప్తమై -
నను ఎన్నడు వీడని అనుబంధమై "యేసయ్య"
2. నీవే నా శైలమై నీవే నాశృంగమై - నా విజయానికే నీవు భుజబలమై

అనుక్షణమున శత్రువుకు ప్రత్యక్షమై -
నను వెనుదీయనీయక వెన్ను తట్టినావు "యేసయ్య"
3. నీవే వెలుగువై నీవే ఆలయమై - నా నిత్యత్వమునకు ఆద్యంతమై
అమరలోకాన శుద్ధులతో పరిచయమై -
నను మైమరచి నేనేమి చేసేదనో "యేసయ్య"

పాట:127
నీవే నన్ను కోరుకొన్నావు - నీవే నన్ను చేరుకొన్నావు
నీవే నన్ను విడిపించావు - నీవే నన్ను విడువనన్నావు
ఎంతప్రేమ యేసయ్యా - వింత ప్రేమ నీదయ్యా - 2
"నీవేనన్ను"
1. నీ అరచేతిలో నన్ను చెక్కుకొన్నావు - నీ కృపలో నన్ను ఎన్నుకొన్నావు
నీ రాజ్యములో నను దాచివుంచావు - నీ నామములో నను రక్షించావు
ఎంతప్రేమ యేసయ్యా - వింత ప్రేమ నీదయ్యా - 2
"నీవేనన్ను"
2. నీ వాక్యముతో నను సుద్ధిచేసావు - నీ రక్తముతో నను కడిగివేసావు
నీ వాగ్దానముతో నన్ను స్థిరపరచావు - నీ ఆత్మతో నన్ను నింపివేసావు
ఎంతప్రేమ యేసయ్యా - వింత ప్రేమ నీదయ్యా - 2

"నీవేనన్ను"

పాట: 128

నీ...మధిలో నను తలచు ప్రభువా...
నీ...మధిలో నను తలచు నా ప్రభువా
నను తలచిన తరుణములో నా పాపము పరిహరించు - 2

1. ప్రాపంచిక వ్యసనములో నే చిక్కితినో ప్రభువా - 2
నను విడుదల చేయుమయా పరిశుద్ధుని చేయుమయా - 2
"నీమధిలో"

2. అనురాగపు వీక్షణతో నా దు:ఖము బాపుమయా - 2
ప్రియ సేవకుడను నేనై సవి చూతును విశ్రాంతి - 2 "నీమధిలో"

3. చీకటిలో కలతలలో నను బాయకుమో దేవా - 2
చూపించుము నా ప్రభువా నీ స్వర్గపు మార్గమును - 2
"నీమధిలో"

పాట:129

నేసాగెద యేసునితో - నా జీవిత కాలమంతా

1. యేసులో గడిపెద - యేసుతో నడిచెద
పరమున చేరగ నే వెళ్ళెదా - హానోకుతో సాగెదా..ఆ
"నేసాగెద"

2. తల్లి మరచిన తండ్రి విడచినా - బంధువులే
నను వెలివేసినా - బలవంతునితో సాగెదా..ఆ "నేసాగెద"

3. లోకపు శ్రమలు - నన్నెదిరించినా - కఠినులు రాళ్ళతో

హింసించినా - స్తెఫనువలె సాగెదా..ఆ "నేసాగెద"

పాట:130

నేను వెళ్ళేమార్గము - నాయేసుకే తెలియును -2
శోదింప బడిన మీదట - నేను సువర్ణమై మారెదను -2
హల్లేలూయా...హల్లేలూయా....హల్లేలూయా..ఆమేన్
-2

1. కడలేని కడలి తీరము - ఎడమాయె కడకు నా బ్రతుకున
గురిలేని తరుణాన వెరవగ - నా దరినే నిలిచేవా నా ప్రభు
"హల్లే"

2. జలములలో బడి నే వెళ్లినా - అవి నా మీద పారవు
అగ్నిలో నేను నడచినా - జ్వాలలు నను కాల్చజాలవు "హల్లే"

3. విశ్వాస నావ సాగుచు - పయనించు సమయాన నా ప్రభు
సాతాను సుడిగాలి రేపగా - నాయెదుటేనిలిచేవా నా ప్రభు
"హల్లే"

పాట:131

నెరవేరుగురుతు లవి యన్నియు - పరిపూర్ణమాయె
కాలంబును
ఇక యేసుడు ఏతెంచును - ఇది నమ్ముమా ఓ క్రైస్తవ

1. పెండ్లి కుమారుండుగా యేసుడు - ఏతించుచున్నాడు
ఈభూమికి

సిద్ధంబుకమ్ము సిద్దెలు నింపి - లేనేలేదు కాలంబిక"నెర"
2. కొడవలి చేబూని రైతువలె - నేతించు చున్నాడు లోకేశుడు
సిద్ధంబు కమ్ము నీ పంటతోడ - లేనేలేదు కాలంబిక "నెర"
3. నడిరేయిలో దొంగరాక వలె - రానున్న దేసయ్య ఈరాకడ
మెలకువ తోడ కనిపెట్టు సుమ్ము - లేనేలేదు కాలంబిక "నెర"
4. మేఘాస నాసీనుడై దేవుడు - వేవేల దూత సమూహాలతో
తనవారిజేరి ప్రియమార బరము కొనిపోవ త్వరలో
వేంచేయును "నెర"

పాట:132
నేనెందుకని నీ సొత్తుగా మారితిని
యేసయ్యా నీ రక్తముచే - కడుగబడినందున
నీ అనాది ప్రణాళికలో - హర్షించెను నా హృదయసీమ
1. నీ పరిచర్యను తుదముట్టించుటే-నా నియమమాయెనే
నీ సన్నిధిలో నీ పోందుకోరి - నీ స్నేహితుడనైతినే
అహా! నాధన్యత ఓహో! నాభాగ్యము -ఏమని వివరింతును
"నేనె"
2. నీ శ్రమలలో - పాలొందుటయే - నా దర్శనమాయెనే
నా తనువందున - శ్రమలుసహించి- నీ వారసుడనైతినే
అహా! నాధన్యత ఓహో! నాభాగ్యము -ఏమని వివరింతును
"నేనె"
3. నీలో నేనుండుటే - నాలో నీవుండుటే - నా ఆత్మీయ
అనుభవమే
పరిశుద్ధాత్మని అభిషేకముతో - నే పరిపూర్ణత చేందెద

అహా! నాధన్యత ఓహో! నాభాగ్యము -ఏమని వివరింతును "నేనె"

పాట:133

నీ కృప లేనిచో ఒక క్షణమైనను నే నిలువ జాలనో ప్రభు
ప్రతి క్షణం కనుపాపలా నను కాయుచున్న దేవుడా - 2
1. ఈ ఊపిరి నీదేనయ్య నీవిచ్చిన దానము నాకై
నా ఆశ నీవేనయ్యా నా జీవితమంత నీకే
నిన్ను నే మరుతునా మరువనో ప్రభూ - 2
నిన్ను నే విడుతునా విడువనో ప్రభూ - 2

పాట 134

నాతోడుగా ఉన్నవాడవే..! నాచేయి పట్టి నడుపు వాడవే...!
యేసయ్యా.... యేసయ్యా.... యేసయ్యా.... యేసయ్యా....
కృతాజ్ఞత స్తుతులు నీకేనయ్యా .... 2 ||నాతోడు||
1. నా అనువారు నాకు దూరమైనా - నా తల్లి తండ్రులే నాచేయి విడచినా
ఏక్షణమైనా నన్ను మరువకుండ ఆ....ఆ......ఆ.... 2
నీ ప్రేమతో నన్ను హత్తుకొంటివే...... 2 ||నాతోడు||
2. నాపాదములు జారిన వేళ - నీకృపతో నన్ను ఆదుకొంటివే.....
నీ ఎడమచేయి నాతలక్రింద ఉంచి.. ఆ.....ఆ.....ఆ..... 2

నీ కుడి చేతితో నన్నుహత్తు కొంటివే..... 2 ||నాతోడు||
3. హృదయము పగిలి వేదనలోన - కన్నీరు తుడచే పరిస్థితిలో....
ఒడిలో చేర్చి ఓదార్చువాడా....ఆ....ఆ.....ఆ.... 2
కన్నీరు తుడచే నాకన్న తండ్రివే..... 2 ||నాతోడు||

పాట 135

నాప్రాణ ప్రియుడా నాయేసు రాజా
నా యేలినవాడా...ఆ - నా స్నేహితుడా - 2
నిన్ను చేరాలనీ... నీతో ఉండాలనీ... - 2
నిన్ను వలచానయా... నీవు నా సొంతం
నిన్ను వలచానయ్యా... యేసయ్యా నీవు నా సొంతం || నాప్రాణ ||
1. నీస్వరమునే వింటిని ప్రాణము సొమ్మసిల్లె యేసయ్యా
నీ ముఖమునే చూచితిని మనసానందమాయెనహా - 2
నీ ప్రేమను రుచిచూచితి నీ వశమయితిని యేసయ్యా - 2 || నాప్రాణ ||
2. నీ చేయినే పట్టుకొని నీతో నడవాలనుంది యేసయ్యా
నీ భుజమును నేనానుకొని నీతో బ్రతకాలనుంది యేసయ్యా - 2
నిన్ను హత్తుకొని నీవడిలోన నిదురించాలని వుందయా - 2 ||నాప్రాణ ||

పాట 136

నీ ప్రేమలేనిదే నే బ్రతుకలేనయ్యా -
నాజీవితాంతము నీతోడు చాలయ్యా - 2
ధనరాసులెన్నున్న, మేడమిద్దేలెన్నున్న -
లోకమంతా నాదైనా అంతానావారైనా
1. కష్టకాలములందు నేకృంగియున్నపుడు- నీతోడు ఉంటేచాలయ్యా
వ్యాధి బాధలయందు నేనలిగియున్నపుడు - నీప్రేమఉంటే చాలయ్యా
విడువనని ఎడబాయనని - వాగ్దానము చేసినదేవా - 2
నాకాపరి నీవైయుంటివా - నా ఊపిరి నీవైయుంటివా (యేసయ్యా) - 2
2. అపవాది శోధనలో నే అలసిఉన్నపుడు - నీతోడుఉంటే చాలయ్యా
మరణకర సమయములో నేకృంగియున్నపుడు- నీ ప్రేమ ఉంటేచాలయ్యా
విడిపించి నడిపించి - రక్షించిన నా యేసయ్యా - 2
నా తోడుగ నీవైయుంటివా - నా నీడగ నీవైయుంటివా (యేసయ్యా) - 2

పాట 137
నన్నెంతగానో ప్రేమించెను - నన్నెంతగానో కరుణించెను
నా యేసుడు - నా పాపము - నా శాపము
తొలగించెను - నన్ను కరుణించెను 2 || నన్నెంతగానో ||
1. సాతాను బంధాలలో - జీవంపు డంబాలలో 2

పడనీయక - నన్ను చెడనీయక 2
తన క్రుపలో నిరతంబు నన్ను నిల్పెను 2 || నన్నెంతగానో ||
2. సత్యంబు జీవంబును - ఈ బ్రతుకు సాఫల్యము 2
నేర్పించెను - నాకు చూపించెను 2
వర్ణించగాలేను ఆ ప్రభువును 2 || నన్నెంతగానో ||
3. కల్వరి గిరిపైనను - ఆ సిలువ మరణంబును 2
నా కోసమే - తాను శ్రమ పొందెను2
నా పాపమంతటిని క్షమియిం చెను 2 || నన్నెంతగానో ||
4. ఘనమైన ఆ ప్రేమకు - వెలలేని త్యాగంబుకు 2
ఏమిచ్చెదన్ - నేనేమిచ్చెదన్ 2
నను నేను ఆ ప్రభుకు సమర్పింతును 2 || నన్నెంతగానో ||

పాట:138

పరాలోకమే నా అంతపురం చేరాలనే నా తాపత్రయం
యేసుదేవరా..కనికరించవా... దారి చూపవా......"2"
"పరలోకమే"

1. స్వల్ప కాలమే ఈలోక జీవితం - నాభవ్య జీవితం మహోజ్వలం
మజిలీలు దాటే మనో బలం - నీ మహిమ చూసే మధుర క్షణం "2"
వీక్షించు కన్నులు - విశ్వాస జీవితం నాకు నేర్పవా... "2"
"పరలోకమే"

2. పాపము నెదిరించే శక్తిని నాకివ్వు - పరులను ప్రేమించే మనసే నాకివ్వు
ఉద్రేక పరచే ధురాత్మను - ఎదురించి పోరాడే శుధాత్మను "2"
మోకాళ్ళ జీవితం - కన్నీటి అనుభవం నాకు నేర్పవా... "2"
"పరలోకమే"

పాట:139
పరవాసిని నే జగమున ప్రభువా - నడచుచున్నాను నీ దారిన్
నాగురి నీవే నా ప్రభువా - నీధరి నే చేరెదన్ - నేను
1 లోకమంతా నాదని యెంచి - బంధు మిత్రులే ప్రియులను కొంటిని
అంతయు మోసమేగా - వ్యర్థము సర్వమును ఇలలో
"పరవాసిని"
2 ధన సంపదలు గౌరవములు - దహించుపోవు నీ లోకములో
పాపము నిండె జగములో - శాపము చేకూర్చుకొనే లోకము
"పరవాసిని"
3 నా నేత్రములు మూయబడగా - నాదు యాత్ర ముగియునిలలో
చేరుదున్ పరలోక దేశం - నాదు గానము యిదియే- నిత్యము
"పరవాసిని "
4 తెలుపుము నా అంతము నాకు - తెలుపుము నా ఆయువు ఎంతో
తెలుపుము ఎంత అల్పుడనో - విరిగి నలిగి యున్నాను -

నేను "పరవాసిని"
5. యాత్రికుడనే ఈలోకములో - సిలువ మోయుచు సాగెదనిలలో
 అమూల్యమైన ధనముగా - పొందితిని యేసును నేను పొందితిని

పాట:140
 పరమ జీవము నాకునివ్వ - తిరిగి లేచెను నాతోనుండ
 నిరంతరము నడిపించును - మరల వచ్చి యేసు కొనిపోవును
 "యేసు చాలును చాలును - యేసు చాలును చాలును"
"ఏ సమయమైన - ఏ స్థితి కైన- నాజీవితములో యేసు చాలును"
1. సాతాను శోధన లధికమైనా - సొమ్మసిల్లక సాగి వెళ్ళెదను
 లోకము శరీరము లాగినను - లోబడక నేను వెళ్ళెదను
2. పచ్చిక బయలలో పరుండచేయున్ - శాంతి జలము చెంత నడిపించును
 అనిశము ప్రాణము తృప్తిపరచున్ - మరణ లోయలో నను కాపాడును
3. నరులెల్లరు నను విడిచినను - శరీరము క్రుళ్ళి కృషించినను
 హరించినన్ నా ఐశ్వర్యము - విరోధివలె నను విడచినను

పాట:141

పంపుము దేవా దీవెనలతో - పంపుము దేవా
పంపుము దయచేత - పతిత పావన నామ
పెంపుగ నీ సేవ - బ్రియ మొప్ప నొనరింప
పంపుము దేవా దీవెనలతో - పంపుము దేవా

1. మా సేవనుండిన - మా వెల్తులన్నియు
యేసుని కొరకు నీ వెసగ క్షమియించును

2. వినిన సత్యంబును - విమలాత్మ మది నిల్పి
దిన దినము ఫలములు దివ్యముగ ఫలియింప

3. ఆసక్తితో నిన్ననిశము సేవింప
భాసురంబగు నాత్మ వాసికెక్కగనిచ్చి

పాట:142

పాడెద నేనొక నూతన గీతం - పాడెద మనసారా
యేసయ్యా నీ నామమేగాగ వేరొక నామము లేదాయే -2

1. కలుషితమైన నదినై నేను - కడలియైన నీలో - 2
కలిసిపోతినే కలువరి ధారిలో కనబడదే ఇక పాపాలరాశి - 2

2. పోరు తరగని సిగ సెగలన్నియు - అణచి
కృపాతిశయము -2
కొదువైన నానా హృదయములోన పొంగెనే అభిషేకతైలం - 2

పాట:143

పాపిని యేసు ప్రభో నే పాపిని యేసు ప్రభో
నీ రక్తపు ధారలచే నను కడుగుము యేసుప్రభో

1. పాపము మోసితివే - నా శాపము బాపితివే
నీ మహిమకు పిలచితివే - నీకు స్తోత్రము యేసు ప్రభో

2. చిందిన రక్తమున - నే పొందిన స్వస్థతను
రా నంటిని నీ దరికి - మన్నిచుము యేసు ప్రభో

3. మంటిని యేసు ప్రభో - కనుగొంటిని నీకృపను
రా నంటిని నీదరికి - నను గావుము యేసు ప్రభో

పాట:144

పావురమా సంఘముపై వ్రాలుమిదే జ్వాలలుగా
హల్లెలూయా - హల్లేలూయా

1. తొలకరి వానలు కురిసే ఫలభరితంబై వెలసే
కడవరిచినుకులు పడగాపొలములో
ఫలియించెను దీవెనలే

2. అభిషేక కాలంకృతమై అపవాదిని కూల్చెనులే
సభకే జయము ఊభికే జీవం
ప్రబలెను ప్రభు హృదయములో

3. బలహీనతలో బలమా పరిశుద్ధతలో వరమా

ఓ పావురమా దిగిరా దిగిరా త్వరగా

పాట;145

ప్రియ యేసు రాజును నే చూచిన చాలు - మహిమలో నేనాయనతో నుంటేమేలు

నిత్యమైన మోక్షగృహము నందు చేరి - భక్తుల గుంపులో హర్షించిన చాలు

1. యేసుని రక్తమందు కడుగబడి-వాక్యంచే నిత్యం భద్రపరచబడి

నిష్కళంక పరిశుద్ధులతో పోదున్ నేను-బంగారు వీదులలో తిరిగెదన్ "ప్రియ"

2. దూతలు వీణలను మీటునపుడు-గంభీర జయద్వనులు మ్రోగినపుడు

హల్లెలూయ పాటల్ పాడుచుండ-ప్రియ యేసుతోను నేను ఉల్లసింతున్ "ప్రియ"

3. ముండ్ల మకుటంబైన తలనుజూచి-స్వర్ణ కిరీటం బెట్టి యానందింతున్

కొరడలతో కొట్టబడిన వీపునుజూచి-ప్రతి యెక్క గాయమును చుంబింతును "ప్రియ"

4. హృదయము స్తుతులతో నింపబడె-నా భాగ్య గృహమును

స్మరించు చుంటె
హల్లెలూయ.....ఆమేన్,హల్లేలూయా..- వర్ణింప నా నాలుకచాలదయ్యా "ప్రియ"
5. ఆహా! యా బూర యెపుడు ధ్వనించునో - ఆహా ! నా ఆశ యెపుడు తీరుతుందో
తండ్రి నా కన్నీటిని తుడుచు నెపుడో-ఆశతో వేచియుండె నా హృదయము "ప్రియ"

పాట:146

ప్రియ యేసు నిర్మించితివి - ప్రియమార నాహృదయం
ముదమార వసియించు - నా హృదయాంత రంగమున -2
1. నీ రక్త ప్రభావముతో - నారోత హృదయంబును
పవిత్ర పరచుము తండ్రీ - ప్రతి పాపమును కడిగి "ప్రియ"
2. ఆజాగరూకుడనైతి - నిజాశ్రయంబును విడచి
కరుణా రసముతో నకై - కనిపెట్టితివి తండ్రీ "ప్రియ"
3. వికసించె విశ్వాసంబు - వాక్యంబును నే చదవగనే
చేరీతి నీదు దారి - కోరీ నడిపించుము"ప్రియ"
4. ప్రతి చోట నీసాక్షిగా - ప్రభువా నే నుండునట్లు
ఆత్మాభిషేకము నిమ్ము - ఆత్మీయ రూపుండా "ప్రియ"

పాట:147

పువ్వుకింత పరిమళమా ఒక రోజుకింత అందమా - 2
పూస్తున్నది ఉదయాన్నే రాలిపోవుతున్నది త్వరలోనే - 2
1. ఓ చిన్న పువ్వు తన జీవితంలో పరిమలాన్నే ఇస్తుండగా... ఆ 2
ఆ పువ్వు కంటే మరిగొప్పగా చేసిన నీలో ఆపరిమళముందా..?
2. ఒకనాడు యేసు మన పాపమునకై పరిమళాన్ని వెదజల్లెనూ...2
ఆయేసు మరణం నీకోసమేనని ఇకనైనా గమనించవా...?
3. అతిచిన్న ఆయువు ప్రతిపువ్వు కలిగి అందరిని ఆకర్శించెను...2
బహుకాలము బ్రతికి బహు జనులను పిలచి సువార్తను వెద జల్లవా..? 2

పాట:148
పొర్లి పొర్లి పారుతోంది కరుణానది - కల్వరిలో యేసు స్వామి రుధిరమది "4"
1 నిండియున్న పాపమంత కడిగివేయును "3"
రండి మునుగడిందు పాపశుద్ధి చేయును "2" చేయును శుద్ధి (4)

2 రక్తము చిందించకుండా పాపము పోదు "3"
ఆ ముక్తిదాత రక్తమందే జీవము గలదు "2" గలదు జీవము (4)

3 విశ్వ పాపములను మోసే యాగ పశువిదే "3"
కోసి చీల్చి నదియై పారే యేసు రక్తము "2" రక్తము యేసు (4)

4 చిమ్మో చిమ్మో దైవ గొర్రెపిల్ల రుధిరము "3"
రమ్మో రమ్మో ఉచితము ఈ ముక్తి మోక్షము "2" మోక్షం ఉచితం (4)

పాట:149

పోదాము పోదాము - పయనమౌదము- సువార్త చెప్ప పోదాము

1. అక్కడి పోదాము ఇక్కడి పోదము ఎక్కడ పోదాము
సువార్త చాటింప - సాగిపోదాము

2. ఆజాతి ఈ జాతి ఏజాతండి - పరిశుద్ధతే మన స్వంతజాతండి (2)

3. ఆ ఊరు ఈ ఊరు ఏ ఊరండి - కానాను దేశమే మన ఊరండి

4. ఆరక్తము ఈ రక్తము ఏ రక్తమండి - క్రీస్తేసు రక్తమే పాపం

బాపండి
5. ఆ లోకము ఈ లోకము ఏ లోకమండి - పరలోకమే మన సొంత ఊరండి
6. ఆ ప్రేమ ఈ ప్రేమ ఏ ప్రేమండి - క్రీస్తేసు ప్రేమలో మార్పు లేదండి

పాట:150
ప్రభు యేసు నిను పిలువగా - నీవు పరుగిడెదవా నిలువక (2)
1. బంగారు మేడలున్నా - బహు ధనధాన్యాదులున్నను (2)
మారుమనస్సు లేనిచో - నీవు నరకాగ్నిలో నుందువూ..
2. పాప భీతి లేకుండా పగలు రేయి ధ్యానించినా (2)
మారుమనస్సు లేనిచో - నీవు నరకాగ్నిలో నుందువూ..
3. నీధనము హెచ్చినను - నీ తనువు కాల్చుకున్నను (2)
మారుమనస్సు లేనిచో - నీవు నరకాగ్నిలో నుందువూ..
4. ప్రవచించి ప్రార్థించినా - పలు భాషలతో ప్రకటించినా... (2)
మారుమనస్సు లేనిచో - నీవు నరకాగ్నిలో నుందువూ

పాట:151
ప్రభు యేసుని నేడే స్వీకరించు
నీ హృదయంలో అంగీకరించు (2)
నీ హృదయపు భారము తొలగించు (2)
నీ మదిలో నెమ్మది కలిగించు (2) "ప్రభు"
1 ఈ తరుణము విడువక త్వరపడుము

ఈ కరుణను వదలక రారమ్ము (2)
ఆరిక్తుడై నిను రక్షించుటకై (2)
తన రక్తము కార్చెను వీక్షించు (2) "ప్రభు"
2 నీ వెంతటి పాపములో నున్న
నీ అంతము నరకముగా నున్న (2)
ప్రభు చెంతకు చేరుము ఈరోజే (2)
నిను వింతగా మార్చును రారాజు (2) "ప్రభు"
3 నీ పాపము బాపగ ప్రభు వచ్చెను
నీ శాపముతీర్చగ బలియయ్యెను (2)
విలువైన ఆపిలుపును త్రోయుటచే (2)
కలుషాత్ముడ నరకము నీదగును (2) "ప్రభు"

పాట:152
ప్రభువా కాచితివే ఇంత కాలం- కాచితివే ఇంత కాలం
చావైనా బ్రతుకైనా నీ కొరకే దేవా- నీ సాక్షిగా నే
జీవింతునయ్యా "ప్రభువా"
1. కోరి వలచావు నాబ్రతు - మలిచావయా
మరణ చాయలు అన్నిటిని - విరిచావయ్యా (2)
నన్ను వలచావులే మరి పిలచావులే
అరచేతులలో నను చెక్కు కున్నావులే (2) "ప్రభువా"
2. నిలువెల్ల గోరపు విషమేనయ్యా
మనిషిగ పుట్టిన సర్పానయ్యా (2)

పాపం కడిగావులే విషం విరచావులే
నను మనిషిగా ఇలలో నిలిపావులే (2) "ప్రభువా"

పాట: 153
ప్రేమించెదన్ అదికముగా - ఆరాధింతున్ ఆశక్తితో
పూర్ణ మనసుతో ఆరాధింతున్- పూర్ణ బలముతో ప్రేమించెదన్
ఆరాధనా... ఆరాధనా.... ఆరాధనా..ఆరా..ధ..నా....
1. ఎబినేజరే - ఎబినేజరే.. ఇంతవరకు ఆదు కొన్నావు (2) +1
నిన్ను పూర్ణ మనసుతో ఆరాధింతున్- పూర్ణ బలముతో ప్రేమించెదన్
ఆరాధనా... ఆరాధనా.... ఆరాధనా..ఆరా..ధ..నా....
2. ఎల్రోయీ - ఎల్రోయీ...నన్ను చూచావే వందనమయ్యా (2) +1
నిన్ను పూర్ణ మనసుతో ఆరాధింతున్- పూర్ణ బలముతో ప్రేమించెదన్
ఆరాధనా... ఆరాధనా.... ఆరాధనా..ఆరా..ధ..నా....
3. యెహోవా రాఫా - యెహోవా రాఫా స్వస్థ పరచావే వందనమయ్యా (2) +1
నిన్ను పూర్ణ మనసుతో ఆరాధింతున్- పూర్ణ బలముతో

ప్రేమించెదన్
ఆరాధనా... ఆరాధనా.... ఆరాధనా..ఆరా..ధ..నా....
ప్రేమించెదన్ అదికముగా - ఆరధింతున్ ఆశక్తితో

పాట 154
ప్రేమించు దేవుడు రక్షించు దేవుడు - పాలించు దేవుడు యేసు దేవుడు
పాటలు పాడి ఆనందించెదం - ఆహా ఎంతో ఆనందమే...... (2)
1. తల్లిదండ్రుల కన్నా - దాత యైన దేవుడు
ప్రతి అవసరమును తీర్చు దేవుడు
హల్లెలూయ ఆనందమే - సంతోషమే సమాధానమే
2. నన్ను స్వస్థ పరచి - శక్తి నిచ్చు దేవుడు
తోడు నీడగ నన్ను కాపాడును
హల్లెలూయ ఆనందమే - సంతోషమే సమాధానమే
3. నిన్న నేడు - ఏకరీతిగా వున్నాడు
సర్వ కాలమందు జయ మిచ్చును
హల్లెలూయ ఆనందమే - సంతోషమే సమాధానమే
4. ఎల్లవేళలు నన్ను నడిపించే దేవుడు
అంతము వరకు చేయి విడువడు
హల్లెలూయ ఆనందమే - సంతోషమే సమాధానమే

పాట:155

ప్రార్ధన వినెడి పావనుడా - ప్రార్ధన మాకు నేర్పుమయా

1. శ్రేష్టమైన భావము గూర్చి - శిష్య బృందముకు నేర్పితివి
పరముడ నిన్ను ప్రణుతించెదను - పరలోక ప్రార్ధన
నేర్పుమయా

2. పరమ దేవుడవని తెలసి - కరములెత్తి జంటగ మోడ్చి
శిరమును వంచి సరిగను వేడిన - సుంకరి ప్రార్ధన
నేర్పుమయా

3. దిన,దినంబు చేసిన సేవ - దైవచిత్తముకు సరిపోవ
దీనుడనయ్యా దిటముగ కొండను - చేసిన ప్రార్ధన
నేర్పుమయా

4. శత్రుమూక నిను చుట్టుకొని - సిలువ పైన నిను జంపగను
శాంతముతో నీ శత్రుల బ్రోవగ - సలిపిన ప్రార్ధన నేర్పుమయా

పాట:156

ప్రేమా మృతధారలు చిందిన మన యేసుకు సమమెవరు
ఆ...ఆ..

ప్రేమయే తానై నిలచి - ప్రేమ వాక్కులను పల్కి
ప్రేమతో ప్రాణము పెట్టి - ప్రేమా నగరికి చనియే...

1. నిశ్చలమైన ప్రేమ మూర్తికి - ఇలలో తావేది ఆ..ఆ.. (2)

ప్రేమ ద్రోహులే కాని ప్రియమున చేరరు వాని
చేరిన చెలికాడగురా - సమయమిదే కనుగొనరా
2. ఎంత గోర పాపాత్ముల‌నైనా - ప్రేమించెను రా రా ఆ.. ఆ..(2)
పాప భారముతో రారా పాదములా పై పడరా
పాపుల రక్షకుడేసు - తప్పక నిను రక్షించు
3. ఇంత గొప్ప రక్షణ ను - నిర్లక్ష్యము చేసెదవేల ఆ..ఆ..(2)
రక్షణ దినమిదియే రా- తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము - ముదమారగ చేకొనుము

పాట:157
ప్రేమా...యేసు నీ ప్రేమ....ప్రేమా....ఉన్నతా ప్రేమా....
1. లోకములు మారిననూ - మారనీ ప్రేమా
సంద్రములు చల్లార్చని - యేసు నీ ప్రేమా
2. తల్లి బిడ్డను మరచినా - మరువనీ నీప్రేమా
ఆది అంతము లేని ప్రేమ - యేసు నీ ప్రేమ
3. పాపులను రక్షించె - కల్వరి ప్రేమ
నిన్న నేడు ఏకరీతిన - ఉన్న ప్రేమా
4. నింగి నేలా మారిననూ - మారనీ ప్రేమా
డంబములేని శాశ్వత ప్రేమ - యేసు నీ ప్రేమా

పాట:158

ప్రభువా నీ కలువరి త్యాగము - చూపెనే నీ పరిపూర్ణతను
నాలో సత్ క్రియలు ప్రారంభించిన అల్ఫా ఓమేగా నీవైతివే
"ప్రభువా"

1. నీ రక్షణయే ప్రాకారములని - ప్రఖ్యాతియే నాకు
గుమ్మములని తెలిపి - 2
లోకములోనుండి ననువేరు చేసినది - నీదయా సంకల్పమే -
2 "ప్రభువా"

2. జీవపు వెలుగుగ నను మార్చుటకే - పరిశుద్ధాత్మను
నాకొసగితివే - 2
శాశ్వత రాజ్యముకై నను నియమించినది- నీ అనాది
సంకల్పమే - 2 "ప్రభువా"

3. సంపూర్ణునిగా నను మార్చుటకే - శ్రమలలో నీ కృప
నిండుగ నిచ్చితివే - 2
పరిపూర్ణ శాంతితో నను కాచుటయే - నీ నిత్యసంకల్పమే - 2
"ప్రభువా"

పాట:159

అడగకముందే అక్కరలనెరిగి - అవసరాలు తీర్చిన

ఆత్మీయుడా...
ఎందరువున్న బంధువు నీవై బంధాలను పెంచినా
భాగ్యవంతుడా...
పల్లవి: పదే పదే నేను పాడుకోనా ప్రతిచోట నీ మాట
నాపాటగా
మరీ మరీ నేను చాటుకోన మనసంత పులకింత నీ సాక్షిగా
నా జీవిత గమనానికి గ మ్యము నీవే
చితికిన నా గుండెకు రాగము నీవే - 2 ||పదే||
మమతల మహారాజ యేసు రాజా - 3
1. అడగ ముందే అక్కరలనెరిగి - అవసరాలను తీర్చిన
ఆత్మీయుడా
ఎందరు ఉన్న బంధువు నీవై - బంధాలను పెంచిన
భాగ్యవంతుడా
అవసరాలు తీర్చిన ఆత్మీయుడా...
బంధాలను పెంచిన భాగ్యవంతుడా...
మమతల మహారాజ యేసు రాజా - 3
2. అలిగినవేళా అక్కునచేరి అనురాగము పంచిన అమ్మవు
నీవే
నలిగిన వేళా నాధరి చేరి నమ్మకాన్ని పెంచిన నాన్నవు నీవే
అనురాగము పంచిన అమ్మవు నీవే
నమ్మకాన్ని పెంచిన నాన్నవు నీవే ||పదే||

పాట:160
పరిశుద్ధ పరిశుద్ధ = పరిశుద్ధ ప్రభువా =

వరదూతలైన నిన్ = వర్ణింప గలరా || పరిశుద్ధ ||
1. పరిశుద్ధ జనకుడ = పరమాత్మ రూపుడ =
నిరుపమ బలబుద్ధి = నీతి ప్రభావా || పరిశుద్ధ ||
2. పరిశుద్ధ తనయుడ = నరరూపధారుడ =
నరులను రక్షించు = కరుణా నముద్రా || పరిశుద్ధ ||
3. పరిశుద్ధ మగు నాత్మ = వరము లిడు నాత్మ =
పరమానంద ప్రేమ = భక్తుల కిడుమా || పరిశుద్ధ ||
4. జనకకుమారాత్మ = లను నేక దేవ =
ఘనమహిమచెల్లును = దనర నిత్యముగా || పరిశుద్ధ ||

పాట: 161
బంగారం కన్న ఎంతో శ్రేష్టమైనది - పరిశుద్ధమైన బైబిల్ గ్రంథము -2
1. గ్రంథాలలో అది రాజ గ్రంథము - వేధాలలో అది సత్యవేదము -2
నిజమైన మార్గము చూపు దీపము -2
హల్లేలుయా.. హల్లేలుయా..హల్లేలుయా..హల్లెలూయా.. "బంగా"
2. బుద్ధిహీనులకు జ్ఞానమిచ్చును - యవ్వనులకు ఉపదేశమిచ్చును -2
బాగుగ పఠియించి మేలు పొందుము -2 "హల్లే"
3. దేవుని వాక్యమును ప్రేమించుము - అది నీకు ఎంతో నెమ్మదిచ్చును -2
నీ భాధలలో నిన్ను ఆదుకొనును -2 "హల్లే"

4. నీ పాప జీవితమును మార్చివేయును - పాపము చేయకుండ కాపాడును -2
నీ మార్గములను వెలిగించును -2 "హల్లే"
5. భూమి, ఆకాశములు గతియించును - దేవుని మాటలు గతియింపవు -2
అవియన్ని నిజముగ నెరవేరును -2 "హల్లే"

పాట:162
బంగారు నగరిలో నాకొరకు ఇల్లు - కట్టేను నాయేసు రాజు
సుందరమైన నగరం - రత్నరాసుల పరమపురం
1. నీవును యేసుని అంగీకరించిన - కట్టును నీకును ఇల్లు
భాధలు లేని నగరం - రోధన ఎరుగని పరమపురం
2. తానుండె చోటుకు కొనిపోవుటకును - రానుండె నాయేసు రాజు
ఆకలి కాని నగరం - చీకటి కానని పరమపురం

పాట:163
బాసిల్లెను శిలువలో పాపక్షమా యేసుప్రభు నీ ధివ్యక్షమ "2"
బాసిల్లెను శిలువలో పాపక్షమా .......ఆ..
1. కలువరిలో నా పాపము పొంచి సిలువకు నిన్ను
ఆహుతి చేసి - కలుసహరా కరుణించితివి " 2 "భాసిల్లెను"
2. దోషము చేసినది నేనే నెకదా మోసముతో
బ్రతికినది నేకదా - మోసితివా నాశాప భారం " 2 "భాసిల్లెను"
3. పాపము చేసి ఘడించితిమరణం శాపమేగా

నేనార్జించితిని - కాపరివై నను బ్రోచితివి "2" భాసిల్లెను"
4. నీ మరణపు వేధన వృదకాదు నామది నీవేధనలో
మునిగి - క్షేమము కలిగెను హృదయములో "2" భాసిల్లెను "
5. ఎందులకో నా పైయి ప్రేమా అందదయా స్వామీ
నామధికి - అందులకేభయమొందితిని " 2 "భాసిల్లెను"
6. నమ్మిన వారిని కాదనవనియు నెమ్మది నొసగెడి
నా ప్రభుడవని - నమ్మితి నీ పాదంబులను " 2 "భాసిల్లెను"

పాట: 164

భారత దేశపు క్రీస్తు (సువార్త) సంఘమా - భువి దివి సంఘమా
ధర సాతానుని రాజ్యము కూల్చే - యుద్ధా రంగమా "భారత"
1. ఎవని పంపుదును నా తరపున - ఇల ఎవరు పోవుదురు నాకై
నేనున్నాను నన్ను పంపమని - రమ్మూ సంఘమా
భారత దేశములో వెలిగే క్రీస్తు సంఘమా "భారత"
2. అడవి ప్రాంతములు, ఎడారి భూములు - ద్వీపవాసులను గనుమా
అంధకార ప్రాంతములో ప్రభుని - జ్యోతిని వెలిగించను కనుమా
భారత దేశములో వెలిగే క్రీస్తు సంఘమా "భారత"
3. బ్రతుకులోన ప్రభు శక్తిలేని - క్రైస్తవ జనాంగమును గనుమా
కునుకు దివ్వెలను సరిచేయగ - ఉజ్జీవ జ్వాలగొని చనుమా

భారత దేశములో వెలిగే క్రీస్తు సంఘమా "భారత"

పాట:165

భయము లేదు - దిగులు లేదు - జీవిత యాత్రలో
యేసు ప్రభువు - మనతోనుండ - భయము లేదుగా
హల్లేలూయ - హల్లేలూయ (2) "భయము లేదు "

1. గాలి తుఫాను రేగి అలలు పొంగినా
విశ్వాస నావ మునిగి కొట్టబడిన
సముద్రము పొంగి - నురుగు కట్టిన
యేసు ప్రభువు మనతోనుండ భయము లేదుగా "2"

2. వ్యాధి భాధలు నన్ను ముట్టినా
అంతులేని వేదనా నాకు కలిగిన
గర్జించు సింహము - ఎదురు వచ్చిన
యేసు ప్రభువు మనతోనుండ భయము లేదుగా "2"

3. శత్రువున్ చూచి విస్మయమొందకు
నీతో కూడా వచ్చువాడు నీదేవుడే
నిన్ను విడువడెన్నడు ఎడబాయడు
యేసు ప్రభువు మనతోనుండ భయము లేదుగా "2"

పాట:166

భూమిపై యేసు జీవించెను - చూడు పాదంబుల జాడలు
నీకును, నాకును మాధిరి - నీకును, నాకును మాధిరి

1. శోధించగ అర న్యమందునా - సాతానుడెంతో శ్రమించెను
లేఖనాలు చూపుచు శక్తి మెండు పొందుచు

గెల్చెను యేసు విరోధిని - గెల్చెను యేసు విరోధిని
2. ఈ లోకయాత్ర కాలమంతట - ప్రార్ధించె నేసు స్వామి తండ్రికి
దాడి చేయు భాధను సోధనాధికంబును
సూటిగా ధీటుగా నిల్వగా - సూటిగా ధీటుగా నిల్వగా
3. దూతాళి సేవితుండు యేసుడు - లోకాన రిక్తుడై జనించెను
పాపి రక్షణార్ధము స్వీయ ప్రాణమిచ్చెను
ప్రేమ సంపూర్ణుడు యేసుడు - ప్రేమ సంపూర్ణుడు యేసుడు

పాట:167
భజియింతుము నిను జగదీశా - శ్రీయేసా మా రక్షణ కర్త -2
శరణు, శరణు మా దేవ యెహోవా - మహిమా. న్విత చిర జీవనిధి
1. విమల సెరాపులు - దూత గణంబులు- చూడగ లేని తేజోనిదివే
మా యాఘములకై సిలువ మ్రానుపై- దీనుడవై మరణించితివే "శరణు"
2. ప్రప్రథముడ మరి కడపటివాడ - మృతుడై బ్రతికిన నిరత నివాసి
నీ భజనయే మా జీవాధారం - జేకొనుమా మా స్తుతి గీతం "శరణు"

పాట:168
భూనివాసులకు - ఈ లోక నివాసులకు

యేసే జీవం - యేసే సత్యం - యేసే మార్గమనీ సూటిగ
ప్రకటించు

1. పరిసరములలోని - పండిన పైరంతా
రాలిపోవు చుండ - సంతాపమే లేదా
కన్నెత్తిచూడు - కన్నీరు కార్చు
ఓ దైవ సేవకుడా - ఇకనైనా మేల్కొనవా "భూనివా"

2. పరమాత్మ ఆజ్ఞగని - ఆ యాత్మ స్వరమువిని
పౌలువంటి భక్తులు - ప్రాణాలు తెగియించిరి
దేవుని వాక్యము - దేదీప్యమానము
దీనుడవై యెపుడు - దీక్షతో చాటించు "భూనివా"

3. సువార్త భారమును - సంపూర్ణ భాధ్యతతో
మోయాలి భోధకులు - చేరాలి గ మ్యాలు
దేవుని మార్గము - పూజనీయము
దివ్యేగ జీవించు - ధర్మము నెరవేర్చు "భూనివా"

4. సంఘమ మేల్కొనుమా - సాతానునెదిరించుమా
సర్వాంగ కవచమును - ధరియించి పోరాడుము
చీకటి త్రోవలో - సువార్త జ్యోతివై
జ్వాలను రగిలించు - రక్షణ ప్రకటించు "భూనివా"

పాట:169

మంచి కాపరి మాప్రభు యేసే....
మా కొరకు ప్రాణ మిచ్చే గొప్ప కాపరి
మరణ మన్నను భయము లేదులే

మధురమైన ప్రేమతో మమ్ము కాయులే

1. పచ్చిక భయళ్ళలో విశ్రమింపగా
శాంతి జలాల చెంత అడుగు వేయగా
చేయివిడువకా తోడు నిలచును
నీతి మార్గమందు మమ్ము నడువజేయును "మంచి"

2. అందకారలోయలో మా పయనంలో
లేదులే మాకు భయం అభయం తానే
ఆదరించును ఆశీర్వదించును
అన్ని తావులయందు తానే తోడైయుండును "మంచి"

3. శత్రువుల మధ్యలో మాకు భోజనం
అభిషేకం ఆనందం కృపా క్షేమమే
బ్రతుకు నిండగా పొంగి పొర్లగా
చిరకాలం ఆయనతో జీవింపగా "మంచి"

పాట:170

మంచిగా పిలచినా నా యేసయ్యా
నీ స్వరము నాకు ఎంతో ప్రీతి కరము (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

1. చీకటి నుండి నన్ను నీ వెలుగులోనికి
పాపము నుండి నన్ను నీ సన్నిధిలోనికి (2)

పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

2. లేమినుండి నన్ను నీ కలిమిలోనికి
శాపము నుండి నన్ను సంవృద్ధిలోనికి (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

3. మట్టి నుండి నన్ను నీ మహిమలోనికి
క్షయత నుండి నన్ను అక్షయతలోనికి (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

పాట:171

మంచి దేవుడు భలే మంచి దేవుడు
నిజ దైవం యేసు - అద్వితీయ దేవుడు

1. మ్రొక్కులను కోరడు - మనసిస్తే చాలును
కొండలెక్కి రమ్మనడు - మనలో కొలువుంటాడు
వెదికితే ప్రతి వారికి - దొరికేను యేసు
పిలిచే ప్రతి వారికి - పలికేను యేసు
బొమ్మ కాదయ్యో - జీవమున్న దేవుడు "మంచి"

2. కుంటివాడు గంతులేయ - కాళ్ళ నొసగినాడు
మూగవారు స్తుతిచేయ - నోటినిచ్చినాడు
బధిరులు తన స్వరము విన - చెవులిచ్చినాడు
ప్రేమా మయుడు - ఆశ్చర్య దేవుడు "మంచి"

3. చెప్పింది చేసెను - మాదిరుంచి వెళ్ళెను
అడుగు జాడాలుంచెను - అనుసరించ కోరెను
మరణాన్ని జీవాన్ని - మన ఎదుటే వుంచెను

ఎంచుకొనే స్వేచ్ఛను - మన చేతికిచ్చెను
ఏమి చేతువో - సృష్టికర్త యేసుని "మంచి"

పాట:172

మధురం మధురం దైవ వాక్యం
తేనెకన్న మధురం దేవుని వాక్యం
చీకటి నిండిన వీదులలో
కాంతిని వెదజల్లు దైవవాక్యం
అ.ప: జీవమున్న వాక్యం, జీవమిచ్చు వాక్యం
దేవుని దివ్య వాక్యం...
1. ఖడ్గము కంటెను వాడిగలది
ప్రాణాత్మలను విభజించెడి వాక్యం
హృదయమునందలి చింతలను
పరిశోదించెడి దైవ వాక్యం "జీవమున్న"
2. నాహృదయములో దైవ వాక్యం
పదిలపరచుకొని యున్నందున
పాపములో...నే తడబడకుండ
అడుగులు కాపాడు దైవ వాక్యం "జీవమున్న"
3. కష్టములలోన దైవవాక్యం
నెమ్మది నిచ్చి నడిపించును
అలసిన, కృంగిన వేళలలో

జీవింపచేయు దైవ వాక్యం "జీవమున్న"

పాట:173

మధురమైనది నా యేసు ప్రేమ
మరపురానిది నా తండ్రి ప్రేమ "2"
మరువలేనిది నా యేసు ప్రేమ "2"
మధురాతి మధురం నా ప్రియుని ప్రేమ
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

1. ఇహలోక ఆశలతో అందుడనేనైతిని
నీసన్నిది విడచి నీకు దూరమైతిని "2"
చల్లనీ స్వరముతో నన్ను నీవు పిలచి"2"
నీసన్నిదిలో నిలిపిన నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

2. పర్వతములు తొలగిన మెట్టలు గతి తప్పినా
ఎగసిపడే అలలతో కడలే గర్జించినా "2"
మరణపు చాయలే ధరి చేరనీయక "2"
కౌగిట దాచిన నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

3. నీ శిలువ ప్రేమతో నన్ను ప్రేమించి
మార్గమును చూపి మన్నించితివి "2"

మరణపు ముల్లును విరచిన దేవా "2"
జీవము నొసగినా నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

పాట:174
మధురమైన ఈ సమయాన ప్రభుని పాట పాడెద
సుధలు నిండు ఆ నామమును భువిని నేను చాటెద
1. ఎంత ఘోర పాపులనైన మార్చివేయును
ఎంత కఠిన హృదయములైనా కరిగి పోవును
యేసు కరుణ వాక్కులే ప్రేమపూరితం
2. ఎంచలేని దివ్య ప్రేమ యేసు సిల్వ ప్రేమ
ఎంచిచూడ ఏదిలేదు మంచితనము నాలో
యేసు రక్త ధారలే క్షమా సహితము
3. కష్టమైన నష్టమైన క్రీస్తే ఆశ్రయం
హింసయైన బాధయైన లేదు యే భయం
యేసు మధుర నామమే రక్షణ కారణం

పాట:175
మారని దేవుడవు నీవేనయ్యా - మరుగై ఉండలేదు నీకు యేసయ్యా
సుడులైనా సుడిగుండాలైనా- వ్యధలైనా వ్యాధి బాధలైనా
మరుగై ఉండలేదు నీకు యేసయ్యా -2
1. చిగురాకుల కొసల నుండి జారిపడే మంచులా

నిలకడలేని నా బ్రతుకును మార్చితివే - 2
మధురమైన నీ ప్రేమను నే మరువలేనయ్యా
మరువని దేవుడవయ్యా మారని యేసయ్యా - 2 "మారని"
2. నా జీవిత యాత్రలో మలుపులెన్నో తిరిగినా
నిత్య జీవ గమ్యానికి నను నడిపించితివే - 2
నిలచి ఉందునయ్యా నిజ దేవుడవనుచూ
నన్ను చూచినావయ్యా నన్ను కాచినావయ్యా - 2 "మరని"

పాట:176

మార్గము చూపుము ఇంటికి నా తండ్రి ఇంటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము చూపించు కంటికి
1. పాప మమతల చేత పారిపోయిన నాకు ప్రాప్తించె క్షామము
పశ్చాత్తాపమునొంది తండ్రి క్షమగోరుచు పంపుము క్షేమము
ప్రభు నీదు సిలువ ముఖము చెల్లని నాకు పుట్టించె ధైర్యము
"మార్గము"
2. ధనమే సర్వంబనుచు సుఖమే స్వర్గంబనుచు తండ్రిని వీడితి
ధరణి భోగములెల్ల బ్రతుకు ధ్వంసము చేసె దేవానిన్ చేరితి
దేహియని నీవైపు చేతులెత్తిన నాకు దారిని చూపుము
"మార్గము"
3. దూరదేశములోన భాగుండు ననుకొనుచు తప్పితి మార్గము
తరలి పోయిరి నేను నమ్మిన హితులెల్ల తరిమే దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీదయ నాపై కురిపించి ధన్యుని జేయుము

"మార్గము"
4. కొడుకునే కాదనుచు గృహమే చెరశాలనుచు కోపించి వెళ్ళితి
కూలి వానిగనైన నీయింట పనిచేసి కనికరమే కోరుదు
కాదనకు నాతండ్రి దిక్కెవ్వరును లేరు క్షమియించి బ్రోవుము
"మార్గము"
5. నా తండ్రి ననుజూచి పరుగిడుచు ఏతెంచే నా పైబడి ఏడ్చెను
నవ జీవమును కూర్చి ఇంటికితోడ్కొనివెళ్ళి నన్ను ధీవించెను
నాజీవిత కథయంతా యేసు ప్రేమకు ధరలో సాక్ష్యమైయుండును "మార్గము"

పాట:177
మణులు మాణిక్యములున్న - మేడమిద్దులు యెన్నున్న
మథిలో యేసు లేకున్నా - ఏది వున్న అది సున్నా
1. చదువులెన్నో చదువున్నా - పదవులెన్నో చేస్తున్నా
విద్యవున్న బుద్ధివున్న - జ్ఞానమున్నా అది సున్నా
"మణులు"
2. అంద చందాలెన్నున్నా - అందలముపై కూర్చున్నా
సుందరుడు ప్రభు లేకయున్నా - అందమున్నా అది సున్నా

"మణులు"
3. రాజ్యములు రమణులువున్నా - శౌర్యములు వీర్యములున్నా
బలము వున్న బలగమున్నా - ఎన్ని యున్నా అవి సున్నా
"మణులు"
4. పూజ్యుడా పుణ్యాత్ముడా - పుణ్య కార్య సిద్ధుడా
దాన ధర్మము తపము జపము - యేసు లేనిది అది సున్నా

పాట:178
మాయాలోకం మాయాలోకం
మారి పోకు నేస్తం - మారిపోకు నేస్తం "2"
రంగు రంగులు అవిచూపించునురా
కంటికింపుగా అవి కని పించునురా "2"
1. అందమైనవి సౌధర్యమైనవి
మోసకరమని బైబిలు చెప్పెను
మాయాలోకం మాయాలోకం మోసపోకు నేస్తం "2"
మాయాలోకం మాయాలోకం - మారిపోకు నేస్తం "2"
2. పరలోకమనేది ప్రభువుండేది
మాయలేనిది అది నిత్య రాజ్యము "2"
పరలోకం పరలోకం చేర రమ్ము నేస్తం "2"
మాయాలోకం మాయాలోకం - మారిపోకు నేస్తం "2"

పాట:179

మహిమగల తండ్రి - మంచి వ్యవసాయకుడు
మహితోటలో నర మొక్కలు నాటించాడు
తన పుత్రుని రక్తనీరు - తడి కట్టి పెంచాడు
తన పరిశుద్ధాత్మను - కాపుగావుంచాడు (2)
కాయవే తోట - కమ్మని కాయలు
పండవే చెట్టా - తియ్యని ఫలములు "కాయవే"

1. నీతి పూత జాతికాపు - ఆత్మశుద్ధి ఫలములు
నీ తండ్రి నిల్వచేయు - నిత్య జీవ నిదులు
అనంతమైన ఆత్మ బందు - అమరసుఖ శాంతులు
అనుకూల సమయిమిదే - పూయు పరమ పూతలు (2)
"కాయవే"

2. అపవాది కంటబడి - కుంటుబడి పోకు
కాపు పట్టి చేదు పండ్లు - గంపలుగా కాయకు
వెర్రిగా చుక్కలంటి - ఎదిగి విర్రవీగకు
అదిగో గొడ్డలి వేరున - పదును పెట్టియున్నది (2) "కాయవే"

3. ముద్దుగా పెంచాడు - మొద్దుగా నుండకు
ముదముతో పెంచాడు - మోడుబారిపోకు
ముండ్ల పొదలలో కృంగి - మెత్తబడిపోకు
పండ్లుకోయువాడు వచ్చి - అగ్నివేసి పోతాడు

పాట:180

మహిమ నీకే ప్రభూ - ఘనతనీకే ప్రభూ
స్తుతియు,మహిమ ఘనతయు - ప్రభావము నీకే ప్రభూ
ఆరాధనా - ఆరాధనా - ఆరాధనా - ఆరాధనా
ప్రియ యేసు ప్రభునకే- నా యేసు ప్రభునకే

1. సమీపింపరాని తేజస్సు నందు - వశియించు అమరుండవే
శ్రీమంతుడవే- సర్వాధిపతివే నీ సర్వము నాకిచ్చితివే "ఆరాధ"

2. ఎంతో ప్రేమించి నాకై ఏతించి- ప్రాణము నర్పించితివే
విలువైన రక్తం చిందించి - నన్ను విమోచించితివే "ఆరాధ"

3. ఆశ్చర్యకరమైన నీ వెలుగులోనికి - నను పిలచి వెలిగించితివే
నీ గుణాతిశయముల్ ధరనే ప్రచురింప - ఏర్పర్చుకొంటివే "ఆరాధ"

పాట:181

మహిమ ఘనతకు అరుహుడవు నీవే నాదైవము -2
సృష్టికర్త ముక్తి ధాత - 2 మా స్తుతులకు పాత్రుడా..
ఆరాధనా నీకే....ఆరాధనా నీకే ...
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2
ఆరాధన నీకే....ఆరాధన నీకే ...

1. మన్నాను కురిపించి నావు - బండనుండి నీళ్ళుచ్చినావు -

2
 యెహోవా యీరే చూచుకొనును - 2 సర్వము సమకూర్చును
 ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2
 ఆరాధన నీకే....ఆరాధన నీకే ... "మహిమ"
 2. వ్యాధులను తొలగించినావు - మృతులను మరి లేపినావు - 2
 యెహోవా రాఫా స్వస్థపరచును -2 నను స్వస్థ పరచును
 ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2
 ఆరాధన నీకే....ఆరాధన నీకే ... "మహిమ"

పాట:182
 మహిమోన్నతుడు - మహిమా న్వితుడు
 మరణం గెల్చిన - మృత్యుంజయుడు
 అద్వితీయుడు అతి సుందరుడు- అదిక జ్ఞాన సంపన్నుడు (2)
 ఆరాధనా ఆరాధనా ప్రభు యేసు క్రీస్తుకే ఆరాధన
 హల్లేలుయ హల్లేలుయ రాజుల రాజుకే హల్లేలుయా
1. సర్వము నెరిగిన సర్వాది కారి
 సర్వము చేసిన సర్వోపకారి (2)
 నీతిమంతుని ప్రేమించువాడు
 ఇశ్రాయేలును కాపాడు వాడు || ఆరాధన ||
2. నిత్యం వశియించు అమరుడు ఆయనే
 మార్గం, సత్యం, జీవము ఆయనే (2)

నమ్మిన వారిని రక్షించువాడు
నిత్య జీవం దయచేయువాడు || ఆరాధన ||

పాట:183

మహోన్నతుడా నీ కృపలో నేను జీవించుట
నాజీవిత ధన్యతై యున్నది

1. మోడు బారిన జీవితాలను - చిగురింప చేయ గలవు నీవు
మారా అనుభవం మధురముగా మార్చ గలవు నీవు
2. ఆకు వాడక ఆత్మ ఫలములు ఫలియింప చేయగలవు నీవు
జీవ జలముల ఊటయైనా - నీ ఓరను నను నాటితివా..
3. వాడబారని స్వాస్థ్యము నాకై - పరమందు దాచితివా
వాగ్ధాన ఫలము అనుభవింప - నీ కృపలో నన్ను పిలచితివా..

పాట:184

మానవుడా కారణ జన్ముడా ? నీ జన్మకు కారణముంది - 2
అర్ధం తెలియక నీవు - వ్యర్ధంగా బ్రతుకకు - 2
పరమార్ధమున్నదని - ప్రభుకొరకే బ్రతకమని - 2 ||
మానవుడా ||

1. పువ్వులెందుకు? కాయలెందుకు ?
ఋతువులెందుకు ? కాలాలెందుకు ?

ఉన్నవన్ని నీకోసమేనని - నీవు దేవునికోసమేనని 2
గమనించి తెలుసుకో - గ్రహియించి మసలుకో - 2
నీ జన్మకు కారణముందీ - నీ జన్మకు కారణముందీ ||
మానవుడా ||

2. సూర్యుడెందుకు? చంద్రుడెందుకు
రాత్రులెందుకు? పగలు ఎందుకు? - 2
రాత్రి పగలు దేవుడే చేసెనని - ఆదేవుని పని నీవు చేయాలని - 2
ప్రభువును ప్రకటించి - పాపిని రక్షించి - 2
పరలోకం చేర్చాలనీ - పరలోకం చేర్చాలనీ || మానవుడా ||

పాట:185

మంచి కాపరి మాప్రభు యేసే....
మా కొరకు ప్రాణ మిచ్చే గొప్ప కాపరి
మరణ మన్నను భయము లేదులే
మదురమైన ప్రేమతో మమ్ము కాయులే

1. పచ్చిక భయళ్ళలో విశ్రమింపగా
శాంతి జలాల చెంత అడుగు వేయగా
చేయివిడువకా తోడు నిలచును

నీతి మార్గమందు మమ్ము నడువజేయును "మంచి"
2. అందకారలోయలో మా పయనంలో
లేదులే మాకు భయం అభయం తానే
ఆదరించును ఆశీర్వదించును
అన్ని తావులయందు తానే తోడైయుండును "మంచి"
3. శత్రువుల మధ్యలో మాకు భోజనం
అభిషేకం ఆనందం కృపా క్షేమమే
బ్రతుకు నిండగా పొంగి పొర్లగా
చిరకాలం ఆయనతో జీవింపగా "మంచి"

పాట:186
మంచిగా పిలచినా నా యేసయ్యా
నీ స్వరము నాకు ఎంతో ప్రీతి కరము (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)
1. చీకటి నుండి నన్ను నీ వెలుగులోనికి
పాపము నుండి నన్ను నీ సన్నిధిలోనికి (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)
2. లేమినుండి నన్ను నీ కలిమిలోనికి
శాపము నుండి నన్ను సంవృద్ధిలోనికి (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

3. మట్టి నుండి నన్ను నీ మహిమలోనికి
క్షయత నుండి నన్ను అక్షయతలోనికి (2)
పిలిచినా...దైవమా... స్తోత్రము... యేసయ్యా... (2)

పాట:187

మంచి దేవుడు భలే మంచి దేవుడు
నిజ దైవం యేసు - అద్వితీయ దేవుడు

1. మ్రొక్కులను కోరడు - మనసిస్తే చాలును
కొండలెక్క రమ్మనడు - మనలో కొలువుంటాడు
వెదికితే ప్రతి వారికి - దొరికేను యేసు
పిలిచే ప్రతి వారికి - పలికేను యేసు
బొమ్మ కాదయ్యో - జీవమున్న దేవుడు "మంచి"

2. కుంటివాడు గంతులేయ - కాళ్ళ నొసగినాడు
మూగవారు స్తుతిచేయ - నోటినిచ్చినాడు
బధిరులు తన స్వరము విన - చెవులిచ్చినాడు
ప్రేమా మయుడు - ఆశ్చర్య దేవుడు "మంచి"

3. చెప్పింది చేసెను - మాదిరుంచి వెళ్ళెను
అడుగు జాడాలుంచెను - అనుసరించ కోరెను
మరణాన్ని జీవాన్ని - మన ఎదుటే వుంచెను
ఎంచుకొనే స్వేచ్ఛను - మన చేతికిచ్చెను
ఏమి చేతువో - సృష్టికర్త యేసుని "మంచి"

పాట:188

మధురం మధురం దైవ వాక్యం
తేనెకన్న మధురం దేవుని వాక్యం
చీకటి నిండిన వీదులలో
కాంతిని వెదజల్లు దైవవాక్యం
అ.ప: జీవమున్న వాక్యం, జీవమిచ్చు వాక్యం
దేవుని దివ్య వాక్యం...
1. ఖడ్గము కంటెను వాడిగలది
ప్రాణాత్మలను విభజించెడి వాక్యం
హృదయమునందలి చింతలను
పరిశోదించెడి దైవ వాక్యం "జీవమున్న"
2. నాహృదయములో దైవ వాక్యం
పదిలపరచుకొని యున్నందున
పాపములో...నే తడబడకుండ
అడుగులు కాపాడు దైవ వాక్యం "జీవమున్న"
3. కష్టములలోన దైవవాక్యం
నెమ్మది నిచ్చి నడిపించును
అలసిన, కృంగిన వేళలలో
జీవింపచేయు దైవ వాక్యం "జీవమున్న"

పాట:189

మధురమైనది నా యేసు ప్రేమ
మరపురానిది నా తండ్రి ప్రేమ "2"
మరువలేనిది నా యేసు ప్రేమ "2"
మధురాతి మధురం నా ప్రియుని ప్రేమ
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

1. ఇహలోక ఆశలతో అందుడనైతిని
నీసన్నిది విడచి నీకు దూరమైతిని "2"
చల్లనీ స్వరముతో నన్ను నీవు పిలచి"2"
నీసన్నిదిలో నిలిపిన నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

2. పర్వతములు తొలగిన మెట్టలు గతి తప్పినా
ఎగసిపడే అలలతో కడలే గర్జించినా "2"
మరణపు చాయలే ధరి చేరనీయక "2"
కౌగిట దాచిన నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

3. నీ శిలువ ప్రేమతో నన్ను ప్రేమించి
మార్గమును చూపి మన్నించితివి "2"
మరణపు ముల్లును విరచిన దేవా "2"
జీవము నొసగినా నీ ప్రేమ మధురం
ప్రేమా...ప్రేమా...ప్రేమా..నా యేసు ప్రేమా

పాట:190

మధురమైన ఈ సమయాన ప్రభుని పాట పాడెద
సుధలు నిండు ఆ నామమును భువిని నేను చాటెద

1. ఎంత ఘోర పాపులనైన మార్చివేయును
ఎంత కఠిన హృదయములైనా కరిగి పోవును
యేసు కరుణ వాక్కులే ప్రేమపూరితం

2. ఎంచలేని దివ్య ప్రేమ యేసు సిల్వ ప్రేమ
ఎంచిచూడ ఏదిలేదు మంచితనము నాలో
యేసు రక్త ధారలే క్షమా సహితము

3. కష్టమైన నష్టమైన క్రీస్తే ఆశ్రయం
హింసయైన బాధయైన లేదు యే భయం
యేసు మధుర నామమే రక్షణ కారణం

పాట:191

మారని దేవుడవు నీవేనయ్యా - మరుగై ఉండలేదు నీకు యేసయ్యా
సుడులైనా సుడిగుండాలైనా- వ్యధలైనా వ్యాధి బాధలైనా
మరుగై ఉండలేదు నీకు యేసయ్యా -2

1. చిగురాకుల కొసల నుండి జారిపడే మంచులా
నిలకడలేని నా బ్రతుకును మార్చితివే - 2
మధురమైన నీ ప్రేమను నే మరువలేనయ్యా
మరువని దేవుడవయ్యా మారని యేసయ్యా - 2 "మారని"

2. నా జీవిత యాత్రలో మలుపులెన్నో తిరిగినా
నిత్య జీవ గమ్యానికి నను నడిపించితివే - 2

నిలచి ఉందునయ్యా నిజ దేవుడవనుచూ
నన్ను చూచినావయ్యా నన్ను కాచినావయ్యా - 2 "మరని"

పాట:192

మార్గము చూపుము ఇంటికి నా తండ్రి ఇంటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము చూపించు కంటికి

1. పాప మమతల చేత పారిపోయిన నాకు ప్రాప్తించె క్షామము
పశ్చాత్తాపమునొంది తండ్రి క్షమగోరుచు పంపుము క్షేమము
ప్రభు నీదు సిలువ ముఖము చెల్లని నాకు పుట్టించె ధైర్యము
"మార్గము"

2. ధనమే సర్వంబనుచు సుఖమే స్వర్గంబనుచు తండ్రిని వీడితి
ధరణి భోగములెల్ల బ్రతుకు ధ్వంసము చేసె దేవానిన్ చేరితి
దేహీయని నీవైపు చేతులెత్తిన నాకు దారిని చూపుము
"మార్గము"

3. దూరదేశములోన భాగుండు ననుకొనుచు తప్పితి మార్గము
తరలి పోయిరి నేను నమ్మిన హితులెల్ల తరిమే దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీదయ నాపై కురిపించి ధన్యుని జేయుము
"మార్గము"

4. కొడుకునే కాదనుచు గృహమే చెరశాలనుచు కోపించి
వెళ్ళితి
కూలి వానిగనైన నీయింట పనిచేసి కనికరమే కోరుదు

కాదనకు నాతండ్రి దిక్కెవ్వరును లేరు క్షమియించి బ్రోవుము
"మార్గము"
5. నా తండ్రి ననుజూచి పరుగిడుచు ఏతెంచే నా పైబడి
ఏడ్చెను
నవ జీవమును కూర్చి ఇంటికితోడ్కొనివెళ్ళి నన్ను దీవించెను
నాజీవిత కథయంతా యేసు ప్రేమకు ధరలో
సాక్ష్యమైయుండును "మార్గము"

పాట:193
మణులు మాణిక్యములున్న - మేడమిద్దులు యెన్నున్న
మదిలో యేసు లేకున్నా - ఏది వున్న అది సున్నా
1. చదువులెన్నో చదువున్నా - పదవులెన్నో చేస్తున్నా
విద్యవున్న బుద్ధివున్న - జ్ఞానమున్నా అది సున్నా
"మణులు"
2. అంద చందాలెన్నున్నా - అందలముపై కూర్చున్నా
సుందరుడు ప్రభు లేకయున్నా - అందమున్నా అది సున్నా
"మణులు"
3. రాజ్యములు రమణులువున్నా - శౌర్యములు
వీర్యములున్నా
బలము వున్న బలగమున్నా - ఎన్ని యున్నా అవి సున్నా

"మణులు"

4. పూజ్యుడా పుణ్యాత్ముడా - పుణ్య కార్య సిద్ధుడా
దాన ధర్మము తపము జపము - యేసు లేనిది అది సున్నా

పాట:194

మాయాలోకం మాయాలోకం
మారి పోకు నేస్తం - మారిపోకు నేస్తం "2"
రంగు రంగులు అవిచూపించునురా
కంటికింపుగా అవి కని పించునురా "2"

1. అందమైనవి సౌధర్యమైనవి
మోసకరమని బైబిలు చెప్పెను
మాయాలోకం మాయాలోకం మోసపోకు నేస్తం "2"
మాయాలోకం మాయాలోకం - మారిపోకు నేస్తం "2"

2. పరలోకమనేది ప్రభువుండేది
మాయలేనిది అది నిత్య రాజ్యము "2"
పరలోకం పరలోకం చేర రమ్ము నేస్తం "2"
మాయాలోకం మాయాలోకం - మారిపోకు నేస్తం "2"

పాట:195

మహిమగల తండ్రి - మంచి వ్యవసాయకుడు
మహితోటలో నర మొక్కలు నాటించాడు
తన పుత్రుని రక్తనీరు - తడి కట్టి పెంచాడు

తన పరిశుద్ధాత్మను - కాపుగావుంచాడు (2)
కాయవే తోట - కమ్మని కాయలు
పండవే చెట్టా - తియ్యని ఫలములు "కాయవే"

1. నీతి పూత జాతికాపు - ఆత్మశుద్ధి ఫలములు
నీ తండ్రి నిల్వచేయు - నిత్య జీవ నిదులు
అనంతమైన ఆత్మ బందు - అమరసుఖ శాంతులు
అనుకూల సమయిమిదే - పూయు పరమ పూతలు (2)
"కాయవే"

2. అపవాది కంటబడి - కుంటుబడి పోకు
కాపు పట్టి చేదు పండ్లు - గంపలుగా కాయకు
వెర్రిగా చుక్కలంటి - ఎదిగి విర్రవీగకు
అదిగో గొడ్డలి వేరున - పదును పెట్టియున్నది (2) "కాయవే"

3. ముద్దుగా పెంచాడు - మొద్దుగా నుండకు
ముదముతో పెంచాడు - మోడుబారిపోకు
ముండ్ల పొదలలో కృంగి - మెత్తబడిపోకు
పండ్లుకోయువాడు వచ్చి - అగ్నివేసి పోతాడు

పాట:196

మహిమ నీకే ప్రభూ - ఘనతనీకే ప్రభూ
స్తుతియు, మహిమ ఘనతయు - ప్రభావము నీకే ప్రభూ

ఆరాధనా - ఆరాధనా - ఆరాధనా - ఆరాధనా
ప్రియ యేసు ప్రభునకే- నా యేసు ప్రభునకే
1. సమీపింపరాని తేజస్సు నందు - వశియించు అమరుండవే
శ్రీమంతుడవే- సర్వాధిపతివే నీ సర్వము నాకిచ్చితివే "ఆరాధ"
2. ఎంతో ప్రేమించి నాకై ఏతించి - ప్రాణము నర్పించితివే
విలువైన రక్తం చిందించి - నన్ను విమోచించితివే "ఆరాధ"
3. ఆశ్చర్యకరమైన నీ వెలుగులోనికి - నను పిలచి వెలిగించితివే
నీ గుణాతిశయముల్ ధరనే ప్రచురింప - ఏర్పర్చుకొంటివే "ఆరాధ"

పాట:197
మహిమ ఘనతకు అరుహుడవు నీవే నాదైవము -2
సృష్టికర్త ముక్తి ధాత - 2 మా స్తుతులకు పాత్రుడా..
ఆరాధనా నీకే....ఆరాధనా నీకే ...
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2
ఆరాధన నీకే....ఆరాధన నీకే ...
1. మన్నాను కురిపించి నావు - బండనుండి నీళ్ళిచ్చినావు -2
యెహోవా యీరే చూచుకొనును - 2 సర్వము సమకూర్చును
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2

ఆరాధన నీకే....ఆరాధన నీకే ... "మహిమ"
2. వ్యాధులను తొలగించినావు - మృతులను మరి లేపినావు - 2
యెహోవా రాఫా స్వస్థపరచును -2 నను స్వస్థ పరచును
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధనా నీకే -2
ఆరాధన నీకే....ఆరాధన నీకే ... "మహిమ"

పాట:198
మహిమోన్నతుడు - మహిమా న్వితుడు
మరణం గెల్చిన - మృత్యుంజయుడు
అద్వితీయుడు అతి సుందరుడు- అదిక జ్ఞాన సంపన్నుడు (2)
ఆరాధనా ఆరాధనా ప్రభు యేసు క్రీస్తుకే ఆరాధన
హల్లేలుయ హల్లేలుయ రాజుల రాజుకే హల్లేలుయా
1. సర్వము నెరిగిన సర్వాది కారి
సర్వము చేసిన సర్వోపకారి (2)
నీతిమంతుని ప్రేమించువాడు
ఇశ్రాయేలును కాపాడు వాడు || ఆరాధన ||
2. నిత్యం వశియించు అమరుడు ఆయనే
మార్గం, సత్యం, జీవము ఆయనే (2)
నమ్మిన వారిని రక్షించువాడు
నిత్య జీవం దయచేయువాడు || ఆరాధన ||

పాట:199

మహోన్నతుడా నీ కృపలో నేను జీవించుట
నాజీవిత ధన్యతై యున్నది

1. మోడు బారిన జీవితాలను - చిగురింప చేయ గలవు నీవు
మారా అనుభవం మధురముగా మార్చ గలవు నీవు

2. ఆకు వాడక ఆత్మ ఫలములు ఫలియింప చేయగలవు నీవు
జీవ జలముల ఊటయైనా - నీ ఓరను నను నాటితివా..

3. వాడబారని స్వాస్థ్యము నాకై - పరమందు దాచితివా
వాగ్ధాన ఫలము అనుభవింప - నీ కృపలో నన్ను పిలచితివా..

పాట:200

మానవుడా కారణ జన్ముడా ? నీ జన్మకు కారణముంది - 2
అర్ధం తెలియక నీవు - వ్యర్ధంగా బ్రతుకకు - 2
పరమార్ధమున్నదని - ప్రభుకొరకే బ్రతకమని - 2 ||
మానవుడా ||

1. పువ్వులెందుకు? కాయలెందుకు ?
ఋతువులెందుకు ? కాలాలెందుకు ?
ఉన్నవన్ని నీకోసమేనని - నీవు దేవునికోసమేనని 2
గమనించి తెలుసుకో - గ్రహించి మసలుకో - 2
నీ జన్మకు కారణముందీ - నీ జన్మకు కారణముందీ ||

మానవుడా ||
2. సూర్యుడెందుకు? చంద్రుడెందుకు
రాత్రులెందుకు? పగలు ఎందుకు? - 2
రాత్రి పగలు దేవుడే చేసెనని - ఆదేవుని పని నీవు చేయాలని - 2
ప్రభువును ప్రకటించి - పాపిని రక్షించి - 2
పరలోకం చేర్చాలనీ - పరలోకం చేర్చాలనీ || మానవుడా ||

పాట:201
యేసును స్తుతియించు వారు నిత్యజీవము నొందెదరు
ఆనందముతో అనుదినము సంతోషముగా నుందురు
1. వాడ బారని ఆకువలె దిన దినము బలమొందెదరు
జీవజలపు నదియొద్దునా - వృక్షమువలె పెరిగెదరు
ఆ..హ... హల్లెలూయా - ఆ ..ఆ..ఆ.హల్లెలూయా " యేసు "
2. చీకుచింతలు కలిగినను- చెరలో ధు:ఖము కలిగినను
కనురెప్పవలె కాపాడి - యేసే విడిపించును
ఆ..హ..హల్లెలూయ - ఆ..ఆ...ఆ...హల్లెలూయా "యేసు "
3. నడి సముద్రములో పయినించినా - నట్టడవులలో

నివసించినా
ఎన్నడు మరువక ఎడబాయక - యేసే తోడుండును
ఆ....హ.. హల్లేలూయా - ఆ...ఆ...ఆ..హల్లేలూయ
"యేసు "

పాట:202
యేసూ నీవే కావాలయ్యా - నాతో కూడా రావాలయ్యా
ఘనుడా ని దివ్య సన్నిధి - నను ఆదుకొనే నా పెన్నిధి (2)
అ.ప: నీవే కావాలయ్యా - నాతో రావాలయ్యా..
1. నీవే నాతో వస్తే - దిగులు నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే - తెగులు నన్నంటదు
2. నీవే నాతో వస్తే - కొరత నాకుండదు
నీవే ఆజ్ఞాపిస్తే - క్షయత నన్నంటదు
3. నీవే నాతో వస్తే - ఓటమి నా కుండదు
నీవే ఆజ్ఞాపిస్తే - చీకటి నన్నంటదు

పాట:203
యేసు అందరికి ప్రభువు.... యేసే.... లోకరక్షకుడు
లోకము ఆకాశము మారినా నిత్యముండును క్రీస్తే "యేసు"
1. అల్ఫా ఓ మేగయు యేసే - ఆద్యంతములు ఆ క్రీస్తే
అన్ని కాలంబులలో నున్నవాడు - కన్నతండ్రి మనకు ఆ ప్రభువే "యేసు"

2. దేవుడు మనలను ప్రేమించే ఈ లోకమునకు తానేతెంచె
పాపాత్ములమైన మనకొరకే - ఆ సిలువలో ప్రభువు మరణించె "యేసు"
3. పాపులు ప్రభుని వేడినా - కలుషాత్ములు ప్రభు క్షమకోరినా
క్షమియించును ప్రభువు తక్షణమే - విడిపించును పాప శిక్షనుండి "యేసు"
4. రమ్ము ఓ సోదరా నేడే - ఇమ్ము నీ హృదయ మీనాడే
నీ కొరకు యేసు పిలుచుచుండె నీ హృదయపు వాకిట నిలిచియుండె

పాట:204

యేసుని ప్రేమ బహు కమ్మ నైనది
జీవాహారం - మధురాతి మధురమే (2)
భలే భలే గుందిలే - తేనే కంటే తియ్యగా (2)
యేసుని ప్రేమ బహు కమ్మ నైనది (2)
1. ఐదు రొట్టెలు, రెండు చేపలు
ఐదు వేలు తిన్నారు - ఆహా..ఓహో అన్నారు (2)
భలే భలే గుందిలే - తేనే కంటే తియ్యగా (2) “యేసుని”
2. కానా పెళ్ళిలో - నీళ్ళను మార్చాడు
ద్రాక్షరసము తాగి - ఆహా..ఓహో అన్నారు (2)
భలే భలే గుందిలే - తేనే కంటే తియ్యగా (2) “యేసుని”

పాట: 205

యేసే నా పరి హారి - ప్రియ యేసే నా పరిహారి
నా జీవిత కాలమెల్లా - ప్రియ ప్రభువే నా పరిహారి

1. ఎన్ని కష్టాలు కలిగినను - నన్ను కృంగించే భాదలెన్నో
ఎన్ని నష్టాలు శోభిల్లినా - ప్రియ ప్రభువే నా పరిహారి

2. నన్ను శాతాను వెంబడించినా - నన్ను శత్రువు ఎదిరించినా
పలు నిందలు నను చుట్టినా - ప్రియ ప్రభువే నాపరిహారి

3. మణిమాణ్యాలు లేకున్నా - మనో వేధనలు వేదించినా
నరులెల్లరు నను విడచినా - ప్రియ ప్రభువే నాపరిహారి

4. బహు వ్యాదులు నను సోకినా - నాకు శాంతి కరువైనా
శోధకుడు శోదించినా - ప్రియ ప్రభువే నాపరిహారి

5. దేవా నీవే నా ఆధారం - నీ ప్రేమకు సాటెవ్వరు
నా జీవిత కాలమంతా - నిను పాడి స్తుతించెదను

పాట:206

యేసు రాజుగా వచ్చు చున్నాడు - భూలోక మంతా
తెలుసుకొంటారు
రవికోటి తేజుడు రమ్యమైన దేవుడు - రారాజుగా వచ్చు
చున్నాడు
యేసు రారాజుగా వచ్చుచున్నాడు

1. మేఘాలమీద యేసు వచ్చుచున్నాడు - పరిశుద్ధులందరిని తీసుకు పోతాడు

లోకమంతా శ్రమకాలం -విడువబడుట బహుఘోరం " యేసు"

2. ఏడేండ్లు పరిశుద్ధులకు విందవబోతుంది-ఏడేండ్లు లోకం మీదికి శ్రమ రాబోతుంది

ఈ సువార్త మూయబడున్ - వాక్యమే కరువగును " యేసు"

3. వెయ్యేండ్లు ఇలపై యేసు రాజ్యమేలును - ఈ లోక రాజ్యాలన్ని ఆయన ఏలును

నీతి శాంతి వర్ధిల్లును న్యాయమే కనబడును

4. ఈ లోక దేవతలన్నీ ఆయన ముందర-సాగిలపడి నమస్కరించి గడగడలాడును

వంగనీ మోకాళ్ళన్నీ యేసయ్యా యెదుట వంగిపోవును " యేసు"

5. క్రైస్తవుడా మరువ వద్దు ఆయన రాకడ-కనిపెట్టి ప్రార్ధనచేయి సిద్ధముగానుండు

రెప్ప పాటున మారాలి యేసయ్యా చెంతకు చేరాలి " యేసు"

పాట:207

యేసు నీవు నన్ను ప్రేమిస్తున్నావు - నీదు ప్రేమను నేను పొందుచున్నాను

దిన దినము నాయెడల - నీ కృప విస్తరించు చున్నది - 2

నీ కృప విస్తరించు చున్నది.
1. ప్రేమతోనే పిలిచేవారు ఈ ధరణిలో ఎవరు లేరు
నా చేయిపట్టి నడిపేవారు ఈలోకమందు కానరారే -2
అయితే తల్లిగా, తండ్రిగా నీవే వున్నావు
నీదు ప్రేమతో నా చేయిపట్టి నడుపుచున్నావు - 2
"దినదినము"
2. నా యోగ క్షేమమడిగేవారు నా మిత్రులలో ఎవరులేరు
ఆధరణా చూపేవారు అయిన వారుకానరారే - 2
అయితే స్నేహమై, బంధమై నీవే వున్నావు
అన్నివేళలా ఆధరణ చూపుచున్నావు - 2 " దినదినము"
3. కష్టాలు తీర్చేవారు ఒక్కరైనా కానరారే
ఓదార్పునిచ్చేవారు ఎవరు నాకు లేనేలేరే - 2
అయితే ప్రియుడవై, ప్రేమికుడవై నీవే వున్నావు
నిత్యము నీ సన్నిధిలో బలపరుచుచున్నావు - 2 "దినదినము"

పాట:208
యేసుతో ఠీవిగాను పోదమా-2 - అడ్డుగా వచ్చు వైరి
గెల్వను-2
యుద్ధ నాదంబుతో పోదమా
1. రారాజు సైన్యమందు చేరను - ఆరాజు దివ్య సేవ చేయను

యేసు రాజు ముందుగా ధ్వజము పట్టి నడువగా
యేసుతో ఠీవిగాను వెడలను "యేసుతో"

2. విశ్వాస కవచమును ధరించుచు - ఆ రాజు నాజ్ఞమధిని నిల్పుచు
అనుదినంబు శక్తిని పొందుచున్న వారమై
యేసుతో ఠీవిగాను పోదము "యేసుతో"

3. శోధనలు మనల చుట్టి వచ్చినా - సాతాను అంబులెన్నో తగిలినా
భయము లేదు మనకిక ప్రభువు చెంత నుందుము
సాదనంబెవరు నీవు నేనెగా "యేసుతో"

4. ఓయువతి యువకులార చేరుడీ - శ్రీ యేసు రాజు వార్త చాటుడీ
లోకమంత ఏకమై యేసు రాజు గొల్వను
సాదనంబెవరు నీవు నేనెగా

పాట:209

యేసయ్యా నా హృదయాభిలాష నీవేనయ్యా
మెస్సయ్యా నా తీయ్యని తలంపులు నీవేనయ్యా - 2

1. పగలు మేఘ స్థంభమై - రాత్రి అగ్ని స్థంభమై
నా పితరులను ఆవరించి - ఆదరించిన మహోనీయుడవు - 2

పూజ్యనీయుడా నీతి సూర్యుడా
నిత్యము నాకనుల మెదలుచున్న వాడా "యేసయ్యా"
2. ఆత్మీయ పోరాటాలలో - శత్రువు తంత్రాలన్నిటిలో
మెలకువ కలిగి ఎదిరించుటకు శక్తితో నింపిన షాలేము రాజా - 2
విజయశీలుడా - పరిశుద్ధాత్ముడా
నిత్యము నాలోనే నిలిచియున్నవాడా - 2 "యేసయ్యా"

పాట:210
యేసు పరిశుద్ధ నామమునకు ఎప్పుడు అధిక స్తోత్రమే
1. ఇహపరమున మేలైన నామము - శక్తి గల్గినట్టి నామమిది
పరిశుద్ధులు స్తుతించు నామమిది - 2 "యేసు"
2. సైతానున్ పాతాళమును జయించు - వీరత్వము గల నామమిది
జయమొందెదము ఈ నామమున - 2 "యేసు"
3. నశించు పాపుల రక్షించులోక - మున కేతెంచిన నామమిది
పరలోకమున చేర్చు నామమిది - 2 "యేసు"
4. ఉత్తమ భక్తుల పొగడి స్తుతించు - ఉన్నత దేవుని నామమిది
లోకమంతా ప్రకాశించు నామమిది - 2 "యేసు"
5. శోదన, భాధల, కష్ట సమయాన - ఓదార్చి నడుపు నామమిది

ఆటంకము తొలగించు నామమిది - 2 "యేసు"

పాట:211

యుద్ధము యెహోవాదే - యుద్ధము యెహోవాదే (2)

1. రాజులు మనకెవ్వరులేరు శూరులు మనకెవ్వరులేరు
సైన్యములకు అదిపతియైన యెహోవా మన అండ (2)

2. వ్యాధులు మనలను పడద్రోసినా భాదలు మనలను కృంగదీసిన
విశ్వాసమునకు కర్తయైన యేసయ్య మన అండ (2)

3. యెరికో గోడలు ముందున్న ఎర్ర సముద్రం ఎదురైన
అద్భుత దేవుడు మనకుండ భయమేల మనకింక (2)

4. అపవాది యైన సాతాను గర్జించు సింహమువలె వచ్చినా
యూదా గోత్రపు సింహమైన యేసయ్య మన అండ
యుద్ధము యెహోవాదే - యుద్ధము యెహోవాదే (2)

పాట:212

యూదా రాజ సింహం - తిరిగి లేచెను
తిరిగి లేచెను - మృతిన్ గెలిచి లేచెను

1. నరక శక్తులన్ని ఓడిపోయెను
ఓడిపోయెను - ఆవి వాడి పోయెను

2. దూత సైన్యమంత – స్తుతించు చుండ

స్తుతించు చుండ - యేసుని సన్నుతించుచుండ
3. మరణ సంకెళ్ళను - త్రెంచి వేసెను
త్రెంచి వేసెను - వాటిన్ వంచి వేసెను
4. యేసు లేచెనని - మ్రోగుచున్నది
మ్రోగుచున్నది - భయమున్ ద్రోలుచున్నది
5. వనితల్ దూత వార్త - విశ్వసించిరి
విశ్వసించిరి - మదిన్ సంతసించిరి
6. పునరుద్ధానుడెన్నడు - మరణించడు
మరణించడు - మరణించడెన్నడు
7. యేసూ! నీదు పాదం - మ్రొక్కెదము
మ్రొక్కెదము - మము ముద్రించుము

పాట:213
యెహోవాను గానాము - చేసెదము ఏకముగా
మనకు రక్షకుడాయనే - ఆయన మహిమ పాడెదము
ఆయనను వర్ణిచెదము - ఆయనే దేవుడు మనకు "యెహోవా"
1. యుద్ధా శూరుడేహోవా - నా బలము నా గానము
నా పితరుల దేవుడు - ఆయన పేరు యెహోవా "యెహోవా"
2. ఫరో రథముల సేనలను - తన శ్రేష్టాది పతులను
ఎర్ర సముద్రములోన - ముంచివేసెనెహోవా.. "యెహోవా"

3. నీ మహిమాతి శయమున - కోపాగ్ని రగులజేసి
చెత్తవలె ధహించెదవు - నీ పై లేచు వారిని "యెహోవా"
4. దోపుడు సొమ్ము పంచు కొని - ఆస తీర్చు కొందును
నాకత్తి దూసెదను - అని శత్రువు అనుకొనును "యెహోవా"
5. వేల్పులలో నీ సముడెవడు - పరిశుద్ధా మహనీయుడా
అద్భుతమైన పూజ్యుడా - నీ వంటి వాడెవడు "యెహోవా"
6. ఇశ్రాయేలీయులంతా - ఎంతో సురక్షితముగా
సముద్రము మద్యను - ఆరిన నేలను నడచిరి "యెహోవా"

పాట:214
యెహోవా నాకు వెలుగాయే యెహోవానాకు రక్షణయే
నా ప్రాణ దుర్గమాయే - నేను ఎవరికి ఎన్నడు భయపడను
(2)
1. నాకు మార్గమును ఉపదేశమును - ఆలోచన అనుగ్రహించే
నేనెల్లప్పుడు ప్రభు సన్నిదిలో స్తుతి గానాము చేసెదను (2)
"యెహోవా"
2. నాకొండయు నాకోటయు - నా ఆశ్రయము నీవే (2)
నేనెల్లప్పుడు ప్రభు సన్నిదిలో స్తుతి గానాము చేసెదను (2)
"యెహోవా"
3. నా తల్లియు నా తండ్రియు ఒకవేళ మరచినను (2)
ఆపత్కాలమున చేయి విడువకను - యెహోవా నన్ను

చేరదీయును (2) "యెహోవా"

పాట:215

యెహోవా నాబలమా - యదార్థమైనది నీ మార్గం
పరి పూర్ణమైనది నీ మార్గం - యెహోవా....ఆ..ఆ

1. నా శత్రువులు నను చుట్టినను - నరకపు పాశము లరికట్టినను
వరదవలె భక్తిహీనులు పొర్లిన - వదలక నను ఎడబాయని దేవా "యెహోవా"

2. మరణపుటురులలో మరువక మొరలిడ - ఉన్నత దుర్గమై రక్షణ శృంగమై
తన ఆలయములో నా మొర వినెను - అదరెను ధరణి భయకంపముచే "యెహోవా"

3. నాదిపమును వెలిగించువాడు - నా చీకటిని వెలుగుగా జేయును
జలరాశుల నుండి బలమైన చేతితో - వెలుపల జేర్చిన బలమైన దేవుడు "యెహోవా"

4. పౌరుషముగల ప్రభు కోపించగ - పర్వతములపునాదులు వణికెను
తన నోటనుండి వచ్చిన అగ్ని - దహించి వేసెను వైరులనెల్ల "యెహోవా"

5. మేఘములపై ఆయన వచ్చును - మేఘములను తన మాటుగ జేయును
ఉరుములు మెరుపులు మెండుగ జేసి - అపజయమిచ్చును అపవాదికిని "యెహోవా"
6. దయగల వారిపై దయచూపించను - కటినుల యెడల వికటముజూపును
గర్విష్టులయెక్క గర్వముననచును - సర్వము నెరిగిన సర్వాదికారి "యెహోవా"
7. నా కాళ్లను లేడికాల్లగజేసి - ఎత్తైన స్థలములలో శక్తితో నిలిపి
రక్షణ కేడెము నాకందించి - అక్షయముగ తన పక్షము జేర్చిన "యెహోవా"
8. యెహోవా జీవముగల దేవా - బహుగా స్తుతులకు అర్హుడవు నీవే
అన్యజనులలో ధన్యత చూపుచు - హల్లెలూయ స్తుతిగానము జేసెద "యెహోవా"

పాట:216

యెహోవా నీ నామము ఎంతో బలమైనది
ఎంతో ఘనమైనది "యెహోవా"

1. మోషే ప్రార్థించగా - మన్నాను కురిపించితివి
యెహోషువా ప్రార్థించగా - సూర్య చంద్రుల నాపితివి
"యెహోవా"

2. నీ ప్రజల పక్షముగా - యుద్ధములు చేసిన దేవా
అగ్నిలో పడవేసినా - భయమేమి లేకుండిరి "యెహోవా"

3. సింహాల బోనుకైనా- సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే - రక్షించే నీహస్తము "యెహోవా"

4. చెరసాలలో వేసినా - సంకెళ్ళు భిగియించినా
సంఘము ప్రార్థించగా - సంకెళ్లు విడిపోయెను "యెహోవా"

5. పౌలు సీలను బందించి - చెరసాలలో వేసినా
పాటలతో ప్రార్థించగా - చెరసాల బ్రద్దలాయె "యెహోవా"

6. మానవుల రక్షణ కొరకై - నీ ప్రియ కుమారుని
లోకమునకు పంపగా - ప్రకటించె నీప్రేమను "యెహోవా"

పాట:217

యెహోవా నా కాపరి - నాకేమి లేమి కలుగదు (2)
పచ్చికగల చోట్ల పరుండ చేయున్ (2)
నా ప్రాణమునకు - సేద తీర్చున్ (2)

1. గాఢాంధకారం నన్నావరించి నాతోడైయున్నావు నీవు (2)
శాంతి కరమైన జలముల యెద్ద నడిపించినావు నీవు (2)
"యెహోవా"

2. నీ నామము బట్టి నీ ప్రేమ మార్గములో నడిపించి
ఇహమందు నీవు (2)
ఇకనుండి నేను నడువాలేను నీ మీదనేవాలినాను (2)
"యెహోవా"

పాట:218
యెహోవా నిన్ను పోలియున్న వారెవ్వరు
యేసువా నీకు సాటియైన వారెవ్వరు
1. సృష్టికి ఆధారుడా అద్వితీయుడా
నిత్యము నివసించుచున్న సత్యదేవుడా
అందరిలో సుందరుడ - కాంక్షనీయుడా
వందనముల కరుహుడా పూజ్యనీయుడా "యెహోవా"
2. పాపి కొరకు ప్రాణమిడిన ప్రేమ రూపుడా
లోక పాపమును మోసిన దైవ తనయుడా
మరణపు కోరలు పీకిన విజయ వీరుడా
శరణన్నచో కరుణ చూపు పరంధాముడా "యెహోవా"

పాట:219
యెహోవా నా కాపరీ - నాకు లేమిలేదు - 2
పచ్చిక గలచోట్ల - పరుండ జేయును - 2
1. గాఢాందకారపు లోయలలో - నేను నడచినను

ఏ ఆపదలకు భయపడను - నీవు నాతోనుండగా - 2
నా బ్రతుకంతయు - కృపాక్షేమములు వచ్చును - 2
"యెహోవా"
2. నా శత్రువులయెుద్ద - బల్లను సిద్ధ పరచెదవు
నూనెతో నా తలను - అంటి యున్నావు - 2
జీవితమంతయూ - నీ సన్నిదిలో గడిపెదను - 2 "యెహోవా"

పాట:220
యెహోవాను స్తుతించుట - యెంతో యెంతో మంచిది
1. మహోన్నతుండా నీ నామము - స్తుతించుటయే బహు మంచిది
హల్లేలూయ - హల్లేలూయ -హల్లేలూయ - హలెలూయ
2. గంభీర ధ్వని గల సితారతోను - స్తుతించుటయే బహు మంచిది
హల్లేలూయ - హల్లేలూయ -హల్లేలూయ - హలెలూయ
3. పది తంతులను,స్వరమండలముతో - స్తుతించుటయే బహు మంచిది
హల్లేలూయ - హల్లేలూయ -హల్లేలూయ - హలెలూయ
4. రేయింబవళ్ళు వేనోళ్లతోను - స్తుతించుటయే బహు మంచిది
హల్లేలూయ - హల్లేలూయ -హల్లేలూయ - హలెలూయ

పాట: 222

రండి యుత్సాహించి పాడుదము రక్షణ దుర్గము మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము
సత్ప్రభు నామము కీర్తనలన్ సంతోష గానము చేయుదము
"రండి "

2. మన ప్రభువే మహా దేవుండు - ఘనమహాత్యము గల రాజు
భూ మ్యాగాధపు లోయలలో - భూతల శిఖరములాయనవే "
రండి "

3. సముద్రము సృష్టించె నాయనదే - సత్యుని హస్తమే భువి
జేసెన్
ఆయన దైవము పాలితుల - మాయన మేపెడి గొర్రెలము
"రండి"

4. ఆ ప్రభు సన్నిది మోకరించి - మాయన ముందర
మ్రొక్కుదము
ఆయన మాటలు గైకొనినా - నైనవి మనకెంతో మేలగును
"రండి"

5. తండ్రికుమార శుద్ధాత్మకును - దగు స్తుతి మహిమలు
కల్గుగాక
ఆదిని ఇప్పుడు నెల్లప్పుడు - నయినట్లు యుగములనౌనామేన్

"రండి"

పాట:223

రండి యెహోవాను గూర్చి ఉత్సాహగానము చేసెదము
ఆయనే మన పోషకుడు - నమ్మదగిన దేవుడనీ
ఆహా......అహల్లెలూయా...
ఆహా......అహల్లెలూయా...

1. కష్ట నష్టములెన్నున్నా - పొంగు సాగరమెదురైనా
ఆయనే మన ఆశ్రయం - ఇరుకులలో ఇబ్బందులలో "రండి"
2. విరిగి నలిగిన హృదయముతో - దేవ దేవుని సన్నిదిలో
అనిశము ప్రార్థించినా - కలుగు ఈవులు మనకెన్నో "రండి"
3. త్రోవ తప్పిన వారలను - చేర దీసే నాధుడనీ
నీతి సూర్యుడు ఆయనే నని - నిత్యము స్తుతి చేయుదము
"రండి"

పాట:224

రమ్మను చున్నాడు నిన్ను ప్రభు యేసు
వాంచతో తన కరము చాపి -రమ్మను చున్నాడు

1. ఎటు వంటి శ్రమలందును - ఆధరణ నీ కిచ్చునని
గ్రహియించి నీవు యేసును చూచిన - హద్దు లేని ఇంపు నొందెదవు

2. కన్నీరంతా తుడుచును- కను పాపవలె కాపాడున్ కారు మేఘమువలె

కష్టములు వచ్చినను - కనికరించి నిన్ను కాపాడున్

3. సొమ్మసిల్లు వేళలో బలమును నీకిచ్చును - ఆయన నీ వెలుగు

రక్షణ అయినందున - ఆలసింపక నీవు త్వరపడి రమ్మ

4. సకల వ్యాదులను స్వస్థపరుచుటకు - శక్తిమంతుడగు

ప్రభు యేసు ప్రేమతో - అందరికి తన కృపలనిచ్చున్

పాట:225

రాలి పోదువో నీవు కూలిపోదువో

తెలియదురా నీకు ఏగడియో

పువ్వు రాలు విదముగారాలి పోదువో

అయ్యో మానవా మాయరా, మాయరా ఇది మాయరా "రాలిపో"

1. రేపు నీది కాదని తెలుసుకో - మునగకురా నీవు బ్రతుకవురా

ఒట్టిదిరా నీవు మట్టివిరా (2)

అయ్యో మానవా మాయరా ఇది మాయరా "రాలిపో"

2. కోరకురా నీవు కోర్కెలనూ - ఉండవురా నీవు మన్నేరా

కుండవురా నీవు పగిలెదవు (2)

అయ్యో మానవా మాయరా,మాయరా ఇది మాయరా

"రాలిపో"

3. నీవు పోయినపుడు ఏడ్చెదరేగాని - ఎవ్వరు రారయ్య నీ వెంట

ఎందరు వున్న ఒక్కడివే (2)

అయ్యో మానవా మాయరా, మాయరా ఇది మాయరా

"రాలిపో"

4. భార్యభిడ్డలు మాయరా - లోక నివాసులు మాయరా

మర్చిపోదురు నిన్ను ఒక దినము (2)

అయ్యో మానవా మాయరా, మాయరా ఇది మాయరా

"రాలిపో"

పాట:226

రాకడ సమయములో - కడబూర శబ్ధముతో

యేసుని చేరు కొనే - విశ్వాసము నీకుందా (2)

రావయ్య యేసయ్యా - వేగమే రావయ్యా - 2

1. యేసయ్య రాకడ సమయములో - ఎదురేగే రక్షణ నీకుందా?

లోకాశలపై విజయము నీకుందా? (2)

2. ఇంపైన దూప వేదికగా - ఏకాంత ప్రార్ధన నీకుందా? (2)

యేసుని ఆశించే దీన మనస్సుందా ? (2)

3. దినమంతా దేవుని సన్నిదిలో- వాక్యం కొరకు ఆకలి

నీకుందా? (2)
యేసు నాథునితో సహవాసం నీకుందా? (2)
4. శ్రమలోన సహనం నీకుందా- స్తుతియించే నాలుక
నీకుందా? (2)
ఆత్మలకొరకైన భారం నీకుందా? (2)
5. నీ పాత రోత జీవితము - నీ ఘోర హృదయము
మారిందా?(2)
నూతన హృదయముతో ఆరాధన నీకుందా ?(2)
6. అన్నిటి కన్న మిన్నగా - కన్నీటి ప్రార్థన నీకుందా? (2)
ఎల్లవేళలలో స్తుతి యాగం నీకుందా? (2)

పాట:227
రావయ్య యేసునాథా మా రక్షణ మార్గము
నీ సేవ జేయ మమ్ము జేపట్టుటకు
1. హద్దులేక మేము ఇల మొద్దులమై యుంటిమి
మా కొద్ది బుద్ధులన్ని దిద్ది రక్షింపను "రావయ్య"
2. నిండు వేడుకతోను మమ్ము బెండువడక చేసి
మా గండంబులన్నియు ఖండించుటకు "రావయ్య"
3. పాపుల మయ్యమేము పరమ తండ్రిని గానకను
మా పాపంబు లన్నియు పారద్రోలుటకు "రావయ్య"
4. అందమైన నీదు పరమానంద పురమందు

మే మందరము జేరి యానందించుటకు "రావయ్య"

పాట:228

రాజా నీ ప్రసన్నం చాలునయ్యా

ఎప్పుడు నాకు చాలునయ్యా

ప్రసన్నం - ప్రసన్నం - దైవ ప్రసన్నం - 2

1. వేకువనే వెదకితిని - సంతోషముతో చేరితిని - 2 "ప్రసన్నం"

2. చేయి పట్టి నడుపుదువే - విడనాడని పరిశుద్ధుడవే - 2 "ప్రసన్నం"

3. పరిపాలించు అతిశయమా - ఓదార్పు ఆశ్రయమా - 2 "ప్రసన్నం"

4. స్తుతులయందు వసించెదవే - తోడైయుండు నా ప్రియుడా - 2 "ప్రసన్నం"

పాట:229

రుచి చూచి యెరిగితిని - యెహోవా ఉత్తముడనియు - 2

రక్షకు నాశ్రయించి - నే ధన్యుడనైతిని

1. గొప్పదేవుడవు నీవే - స్తుతులకు పాత్రుడ నీవే

తప్పక ఆరాధింతు - దయాళుడవు నీవే

2. మహోన్నతుడగు దేవా - ప్రభావము గలవాడా

మనసార పొగడెదను నీ - ఆశ్చర్య కార్యములన్

3. మంచి తనము గల దేవా - అతి శ్రేష్టుడవు అందరిలో
ముదమార పాడెద నిన్ను - అతి సుందరుడవనియు
4. నా జీవితమంతయును - యెహోవాను స్తుతించెదను
నా బ్రతుకు కాలములో నా- దేవుని కీర్తింతున్
5. సంతోషించెద నెల్లపుడు - కష్ట ధు:ఖ భాధలలో
ఎంతో నెమ్మది నిచ్చు నా - రక్షకుడు నాయేసు
6. ప్రార్ధింతును ఎడతెగక - ప్రభు సన్నిదిలో చేరి
సంపూర్ణముగా పొందెదను - అడుగు వాటన్నిటిని
7. కృతజ్ఞత చెల్లింతు - ప్రతి దాని కొరకు నేను
క్రీస్తుని యందే తృప్తి - పొంది హర్షించెదను

పాట:230
రక్షకుండుదయించినాడు - మనకొరకు పరమ -
రక్షకుండుదయించినాడు
రక్షకుండుదయించినాడు - రారెగొల్లబోయలార -
తక్షణమునబోయి మన నీ
రీక్షణ ఫల మొందుదము "రక్షకు"
1. దావీదు వంశమందు ధన్యుడు జ న్మించినాడు - దేవుడగు
యెహోవా
మన దిక్కుదేరి చూచినాడు "రక్షకు"
2. గగనమునుండి దిగి ఘనుడు గబ్రియేలు దూత - తగినట్టు
చెప్పి వారికి

మిగుల సంతోష వార్త "రక్షకు"
3. వర్తమానము జెప్పి దూత వైభవమున పోవుచున్నాడు - కర్తను
జూచిన వెనుక కాంతుము విశ్రమం బప్పుడు "రక్షకు"
4. పశువుల తొట్టిలోన భాసిల్లు వస్త్రముజుట్టీ - శిశువును కను గొందురని
శీఘ్రముగను దూత తెల్పె "రక్షకు"
5. అనుచు గొల్ల లొకరి కొకరు ఆనవాలు జెప్పుకొనుచు - అనుమతించి
కడకు క్రీస్తు నందరికినీ దెల్పినారు "రక్షకు"

పాట:231

లెక్కింపలేని స్తోత్రముల్ - దేవా ఎల్లప్పుడు నే పాడెదన్
ఇంత వరకు నా బ్రతుకులో - నీవు చేసిన మేళ్ళకై
1. ఆకాశ మహాకాశముల్ దాని క్రిందున్న ఆకాశము
భూమిలో కనబడునవన్ని - ప్రభువా నిన్నే కీర్తింతున్ "లెక్కి"
2. అడవిలో నివసించున వన్ని - సుడిగాలియు మంచును
భూమిపైనున్నవన్ని - దేవా నిన్నే పొగడును "లెక్కి"
3. నీటిలో నివసించు ప్రాణుల్ - ఈ భువిలోని జీవరాసు లు
ఆకాశమున ఎగురునవన్ని - ప్రభువా నిన్నే కీర్తించున్ "లెక్కి"

పాట:232

లెమ్ము తేజరిల్లుము నీకు - వెలుగు వచ్చియున్నాది
యెహోవా మహిమ నీపై - ప్రాకాశముగా నుదయించె
"లెమ్ము"
1. జనములు నీదు వెలుగునకు - పరుగెత్తి వచ్చెదరు
రాజులు నీదు ఉదయ - కాంతికి వచ్చెదరు"లెమ్ము"
2. సముద్ర వ్యాపారము - నీవైపు త్రిప్పబడును
జనముల ఐశ్వర్యము - నీ యెద్దకు వచ్చును "లెమ్ము"
3. దేవదారు సరళ గొంజి - చెట్లు నా ఆలయమునకు
తేబడును నీదు పాద - స్థలము మహిమ పరచెదను "లెమ్ము"
4. నిన్ను శాశ్వతమైన - శోభాతి శయముగ జేతున్
బహు తరములకు సంతోష - కారణముగా జేసేదన్ "లెమ్ము"
5. వారిలో ఒంటరియైనా - వాడు పది వందాలగును
ఎన్నిక లేని వాడు - బలమైనట్టి జనమగును "లెమ్ము"

పాట:233
లోయలెల్లా పూట్చబడాలి కొండలుకోనలు కదలిపోవాలి
వక్రమార్గము చక్రమవ్వాలి కరకు మార్గం నునుపవ్వాలి "2"
అను: రాజు వస్తున్నాడు ఆయుత్తమవ్వదాం - యేసు
వస్తున్నాడు ఎదురు వెల్లుదాం
1. ఫలము ఇవ్వని చెట్టులెల్లా నరకబడి అగ్నిలో వేయబడును

"2"

రాజు వస్తున్నాడు ఆయుత్తమవ్వుదాం - యేసు వస్తున్నాడు ఎదురు వెల్లుదాం " లోయలెల్లా"

2. గోదమును ఏర్పరచి గింజలను చేర్చి పొట్టును నిప్పులో కాల్చివేయును "2"

రాజు వస్తున్నాడు ఆయుత్తమవ్వుదాం - యేసు వస్తున్నాడు ఎదురు వెల్లుదాం " లోయలెల్లా"

3. పరిశుద్ధులుగా ఉచ్చులు లేకా ప్రభువుకై జీవించి సాగిపోదాం "2"

రాజు వస్తున్నాడు ఆయుత్తమవ్వుదాం - యేసు వస్తున్నాడు ఎదురు వెల్లుదాం "లోయలెల్లా "

4. రోజు రోజు మేల్కొని ప్రార్ధించెదం అభిషేక తైలముతో నింపబడుదాం "2"

రాజు వస్తున్నాడు ఆయుత్తమవ్వుదాం - యేసు వస్తున్నాడు ఎదురు వెల్లుదాం "లోయలెల్లా "

పాట:234

వెదకుడి వెదకుడి - యెహోవాను వెదకుడి

సమయముండగనే - ఆయనను వెదకుడి

కృపకాలముననే ఆయనను వెదకుడి (2) "వెదకు"

1. ఆయన మీకు - దొరుకు కాలమున
నీ పూర్ణ హృదయముతో - ఆయనను వెదకినా
నీపై జాలితో - నిన్ను క్షమియించును -2
తరుణము పోయినా- మరల రాదు -2 "వెదకు"
2. తెల్లవారు జామున - నీ కంఠ స్వరముతో
ఉపవాసముతో - కన్నీటి ప్రార్థనతో
యెహోవాను వెదకిన - మోక్షము దొరుకును -2
తరుణము పోయినా - మరల రాదు -2 "వెదకు"
3. బాలుడైన యేసుని - జ్ఞానులు వెదికిరి
మగ్ధలేని మరియ - యేసుని వెదికెను
కన్నీటితో హన్నా - దేవుని వెదికెను -2
తరుణము పోయినా - మరల రాదు -2 "వెదకు"
4. హిజ్కియ వెదకి - ఆయుస్సు సంపాదించే
ఎస్తేరు వెదకి - తన వారిన్ రక్షించే
దేవునిని నమ్మినవారే - ఆయనను స్తుతియింతురు -2
తరుణము పోయినా - మరల రాదు "వెదకు"

పాట:235

వచ్చుచుండెన్ త్వరలోనే - రాజుల రాజుగా యేసయ్యా
1. తుఫాను వెంబడి తుఫానులు - ఎన్నడు ఎరుగని
సునామియు -2

గుర్తించితివా ఇకనైనా యేసుని రాకడ సూచనలు

2. వరదల వెంబడి వరదలతో - అనేక ప్రాంతపు కరువులను -2

గుర్తించితివా ఇకనైనా యేసుని రాకడ సూచనలు

3. ఎన్నడు లేని రోగములు - ధారుణమైన మరణములు -2

గుర్తించితివా ఇకనైనా యేసుని రాకడ సూచనలు

4. భయంకరమైన బాంబులతో - యుద్ధము వెంబడి యుద్ధములు -2

గుర్తించితివా ఇకనైనా యేసుని రాకడ సూచనలు

5. అతి తరచుగ భూకంపములు - ధారుణమైన రోధనలు -2

గుర్తించితివా ఇకనైనా యేసుని రాకడ సూచనలు

పాట:236

విజయం నీ రక్తంలో - అభయం నీ హస్తంలో
సమాధానం సధాకాలం - నా రక్షకుడా నీలో

1. స్వస్థత నీరక్తంలో - భద్రత నీ హస్తంలో
2. రక్షణ నీ రక్తంలో - స్వాంతన నీ హస్తంలో
3. క్షమాపణ నీ రక్తంలో - నిరీక్షణ నీ హస్తంలో
4. పవిత్రత నీ రక్తంలో - వినంమ్రత నీ హస్తంలో
5. ఆరోగ్యం నీ రక్తంలో - ఆనదం నీ హస్తంలో

పాట:237

శాశ్వత ప్రేమతో నన్ను ప్రేమించావయ్యా
కృపచేతనే నన్ను రక్షించావయ్యా (2)
నీ ప్రేమ గొప్పది నీ జాలి గొప్పది
నీ కృపా గొప్పది నీ దయా గొప్పది "2"

1. అనాదనైన నన్ను వెదకి వచ్చితివి
ప్రేమచూపి కౌగిలించి కాచి యుంటివి
2. అస్థిరమైన లోకంలో తిరిగితినయ్యా
సాటిలేని యేసయ్య చేర్చు కొంటివి
3. తల్లి గర్భమందే నన్నెరిగి యుంటివి
తల్లిలా ఆదరించి నడిపించితివి
4. నడిపించిన మార్గమంతా యోచించగా
కన్నీళ్ళతో స్తుతించి స్తోత్రింతునయ్య

పాట:238

శాశ్వతమైనది నీవు నాయెడ చూపిన కృప
అనుక్షణం నను కనుపాపవలె కాచిన కృప

1. నీకు బహుదూరమైన నన్ను చేర దీసిన నా తండ్రివి
నిత్య సుఖశాంతియే నాకు నీదు కౌగిలిలో"శాశ్వత"
2. తల్లి తన బిడ్డలను మరచినా నేను మరువలేనంటివే
నీదు ముఖకాంతియే నన్ను ఆదరించెనులే"శాశ్వత"

3. పర్వతములు తొలగినను మెట్టలు తత్తరిల్లిన
నా కృప నిను వీడదని అభయమిచ్చితివే"శాశ్వత"

పాట:239

శృతిచేసి నే పాడనా స్తోత్ర గీతం - భజియించి నే పాడనా స్వామీ - 2

హల్లేలూయా- హల్లేలూయా - హలెలూయ హలెలూయ హల్లేలుయా

1. దానియేలును సింహపు బోనులో - కాపాడినది నీవెకదా - 2

జలప్రళయములో నోవాహును గాచిన

బలవంతుడవు నీవెకదా - నీవెకదా

హల్లేలూయా- హల్లేలూయా - హలెలూయ హలెలూయ హల్లేలుయా "శృతి"

2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన - సచ్చరితుడవు నీవెకదా - 2

పాపులకొరకై ప్రాణమునిచ్చిన

కరుణామయుడవు నీవెకదా - నీవెకదా

హల్లేలూయా- హల్లేలూయా - హలెలూయ హలెలూయ హల్లేలుయా "శృతి"

పాట:240

శుభవేళలో నీ మోమును చూసి - అర్పించెదను నన్నూ
ఆరాధన స్తుతి స్తోత్రములు - తండ్రీ నీకేనయ్యా "శుభవేళలో"
ఆరాధన - ఆరాధన - ఆరాధన - ఆరాధన
నా ప్రియ యేసునకే - పావనాత్మ ప్రభునకే

1. ప్రతిరోజును ప్రతి నిమిషము - నీ తలంపులతో నింపబడాలి -2
నా నోటి మాటలెల్ల - పరుల గాయములు, మా న్పాలి "శుభవేళలో"

2. నీ హృదయ ఆశలన్నియూ - హృదినాడిగా మారాలి - 2
జీవించు రోజులెల్లా - నీసాక్షిగా మారాలి "శుభవేళలో"

3. శుభవార్త భారం ఒక్కటే - నా హృదయ భారమై ఉండాలి - 2
నా దేశం అంచులెల్లా - నీ నామం ప్రకటించాలి"శుభవేళలో"

పాట : 241

శుభవేళ స్తోత్రబలి - తండ్రి దేవా నీకేనయ్యా
ఆరాధనా స్తోత్రబలి - తండ్రీ దేవా నీకేనయ్యా

తండ్రీ దేవా నీకేనయ్యా - తండ్రీ దేవా నీకేనయ్యా
1. ఎల్షడాయ్ - ఎల్షడాయ్ సర్వ శక్తిమంతుడా
సర్వ శక్తి మంతుడా - ఎల్షడాయ్ - ఎల్షడాయ్
2. ఎల్ రోయీా - ఎల్ రోయీా - నన్నిల చూచువాడా
నన్నిల చూచువాడా - ఎల్ రోయీా - ఎల్ రోయీా
3. యెహోవా షాలోమ్ - శాంతి నొసగువాడా
శాంతి నొసగువాడా - యెహోవా షాలోమ్

పాట:242
శ్రమలందు నీవు నలిగే సమయమున - ప్రభు నీకు తోడుండునని
యోచించలేదా గమనించలేదా - ఇమ్మానుయేలుండునని"2"
1. శ్రమలందు ఏలియాకు కాకోలముచేత ఆహారము పంపించ లేదా?
ఈనాడు నీకు జీవాహారముతో నీ ఆకలి తీర్చుటలేదా? “2" “శ్రమలందు"
2. శ్రమలయందు యోసేపును ప్రభువు కరుణించి రాజ్యాధికారమీయలేదా?
ఈనాడు నీదు శ్రమలన్ని తీర్చి పరలోక రాజ్యమీయలేదా? “2" "శ్రమలందు”

పాట:243

శిలువాయే నాప్రాణ ధనము - కలలోన మరువంగలేను
చెల రేగే హృదయానందంబు నాలో తలపోయకుండంగ లేను
"శిలువాయే"

1. అన్యాయపు సిరిని నమ్మి అంతకుడనైన నాడు "2"
అన్యాయపు తీర్పు నొందేను తుదకు ఆ యేసు శిలువలో
నాకై " శిలువాయే"

2. మంచి నాలో లేని నాడు వంచకుడనైన నాడు "2"
మంచిగ నన్ను ప్రేమించి క్షమించి మంచిని నేర్పించి
నాడు"శిలువాయే"

పాట:244

శ్రీ యేసు రాజునకే..... ఎల్లప్పుడు మహిమా....
నీ జీవితము ద్వారా కలుగునుగాక....... "2"
హల్లెలూయ ఆమేన్....హల్లెలూయ ఆమేన్. "2"
నీ జీవితము ద్వారా ఎల్లప్పుడు మహిమా.. "2"

1. సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు"2"
యెహోవ కన్నులు నీ పైన ఉండునుగాక "2" "హల్లెలూయ"

2. అందకార లోకములో దివిటీవలె నీవు వెలగాలనీ "2"
వెలుగైయున్న దేవుడు కోరుచున్నాడు "2" "హల్లెలూయ"

పాట:245

సదాకాలము నీతో నేను జీవించెదను యేసయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా

1. పాపాల ఊభిలో పడియున్న నన్ను - నీ ప్రేమతో నన్ను లేపావయ్యా (2)
ఏ తోడు లేని నాకు నా తోడుగా - నా అండగా నీవు నిలిచావయ్యా (2)
"యేసయ్యా"

2. నీ వాత్సల్యమును నాపై చూపించి - నీ సాక్షిగా నన్ను నిలిపావయ్యా (2)
ఆశ్చర్యకార్యములు ఎన్నోచేసి - నీ పాత్రగా నన్ను మలిచావయా (2)
"యేసయ్యా"

పాట:246

సర్వశక్తుని స్తోత్రగానము - సల్పరే జగమెల్లను
నిర్వహించును దాస భారము- నిత్యమెద రాజిల్లను

1. ముదముతో నిర్మానకుండగు-మూలకర్తను బాడరే
వదన మీక్షాంబ దేవుని - వందనముతో వేడరే

2. వేధ పారాయణము చేయుచు విశ్వమంత జయింపరే
సాదరముగ దేవునిక మీ - స్వాంతమున బూజింపరే

3. ఎదను విశ్రాంతిన్ బరేశుని - హెచ్చుగా స్తుతి జేయరే
సదమలంబగు భక్తితో మీ - సర్వ మాయనకీయరే

4. చావు పుట్టుక లేని వాడుగా - సతతము జీవించును
ఈవులిచ్చుచు తన్ను వేడుమ - హేష్టులను రక్షించును

5. దాసులై దేవునికి నెదలో - దర్భమును పోగొల్పరే
యేసుక్రీస్తుని పుణ్యవస్త్రము - నే మరక మైదాల్పరే

పాట:247
సర్వశక్తుడు నా సొంతమయ్యేను - మృత్యుంజయుడు నా జీవమయ్యేను
ఆహాహో... ఇది అద్భుతమేగా - ఓహోహో... ఇది నిజమేగా
1. కనుగొంటిని ఐశ్వర్యము - చేపట్టితీ ఒక గనినీ
యేసుడే నా రక్షకుడు - యేసుడే నా రా రాజు
2. సంతోషము సమాధానము - నా మధిలో పొంగునయా
పాపమంతా పెకలించే - భయమంతా తొలగించే
3. పరలోకంలో నాపేరు - వ్రాశాడు నాయేసు
బ్రతుకంతా ఒక ఆశా - యేసునికై నే జీవిస్తా
4. ఊరంతా చాటెదను - లోకమంతా ప్రకటింతును
జీవించే మన యేసు - త్వరలోనే వస్తాడు

పాట:248
సర్వాంగ సుందరా సద్గుణ శేఖరా
యేసయ్యా నిన్ను సీయోనులో చూచెదా
పరవశించి పాడుచూ పరవళ్ళుత్రొక్కెద -2
1. నా ప్రార్ధన ఆలకించు వాడా - నా కన్నీరు తుడుచు వాడా
నా శోదనలన్నిటిలో ఇమ్మానుయేలువై
నాకు తోడై నిలిచితివా "సర్వాంగ

2. నా శాపములు బాపి నావా - నా ఆశ్రయ పురమైతివా
నా నిందలన్నిటిలో యెహోషపాతువై
నాకు న్యాయము తీర్చితివా "సర్వాంగ"
3. నా అక్కరలు తీర్చి నావా - నీ రెక్కల నీడకు చేర్చి నావా
నా అపజయములన్నిటిలో యెహోవ నిస్సివై
నా జయ ధ్వజమైతివా "సర్వాంగ"

పాట:249
సర్వకృపానిధి యగు ప్రభువా - సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదము - సంతోషముతోనిను పొగిడెదము
హల్లెలూయ హల్లెలూయ - హల్లెలూయ..హల్లెలూయ..
హల్లెలూయ యని పాడెదము... ఆనందముతో సాగెదము
1. ప్రేమించి నన్ను వెదకితివి - ప్రీతితో నను రక్షించితివి
పరిశుద్ధముగ జీవించుటకై - పాపిని ననుకరుణించితివి
"హల్లె"
2. అల్పకాల శ్రమలనుభవింప - అనుదినము కృపనిచ్చితివి
నాధుని అడుగు జాడలలో - నడుచుటకు నను పిలచితివి
"హలె"
3. మరణ శరీరము మార్పునొంది - మహిమ శరీరము
పొందుటకై
మహిమాత్మతో నన్ను నింపితివి - మరణభయములను
తీర్చితివి "హల్లె"
4. భువి నుండి శ్రేష్టఫలముగను - దేవునికి నిత్య స్వాస్థ్యముగా
భూజనములలోనుండి నన్ను - ప్రేమించి క్రయ ధనమిచ్చితివి

"హల్లె"
5. ఎవరు పాడని గీతములు - యేసుతో నేను పాడుటకై
 హేతువు లేకయే ప్రేమించెన్ - యేసుకు నేనేమివ్వగలన్
"హల్లె"

పాట:250
 సర్వోన్నతుడా నీవే నాకు - ఆశ్రయా దుర్గము
 ఎవ్వరు లేరు నాకు ఇలలో - ఆదరణ నీవెగా -ఆనందము నీవెగా
1. నీ దినములన్నిట ఎవ్వరు నీయెదుట - నిలువలేరని యెహోషువతో
 వాగ్ధానము చేసి నావు - వాగ్ధాన భూమిలో చేర్చినావు
2. నీందలపాలై నిత్య నిబంధన - నీతోచేసిన దానియేలుకు
 సింహాసన మిచ్చినావు - సింహాల నోళ్ళను మూసినావు
3. నీతి కిరీటము ధర్శనముగా - దరించిన పరిశుద్ధ పౌలుకు
 విశ్వాసము కాచినావు - జయజీవితము నిచ్చినావు

పాట:251
 సాగిల పడి మ్రొక్కెదము - సత్యముతో ఆత్మాలో
 మన ప్రభు యేసునీ ఆ..ఆ..ఆ...
1. మోసే కంటే శ్రేష్టుడు - అన్ని మోసముల నుండి విడిపించున్
 వేషధారులను ద్వేషించున్ - ఆశతో మ్రొక్కెదము " సాగిల"
2. అహరోను కంటే శ్రేష్టుడు - మన ఆరాధనకు పాత్రుండు

ఆయనే ప్రధాన యాజకుడు - అందరము మ్రొక్కెదము
"సాగిల"
3. ఆలయము కన్న శ్రేష్టుడు - నిజ ఆలయముగ తానే
యుండెన్
ఆలయము మీరే యనెను - ఎల్ల కాలము మ్రొక్కెదము
"సాగిల"
4. యోనా కంటే శ్రేష్టుడు - ప్రాణధానముగా తన్ను
అర్పించెన్
మానవులను విమోచించెన్- ఘనపరచి మ్రొక్కెదము "సాగిల"
5. సొలోమోను కన్న శ్రేష్టుడు - సర్వ జ్ఞానమునకు
ఆధారుండు
పది వేలలో అతి ప్రియుండు - పదిలముగా మ్రొక్కెదము
"సాగిల"
6. రాజుల కంటే శ్రేష్టుడు - యాజకులనుగా మనలను చేసెను
రారాజుగ త్వరలో వచ్చున్ - - రయముగను మ్రొక్కెదము
"సాగిల"
7. అందరిలో అతి శ్రేష్టుడు - మన కందరికి తానే ప్రభువు
హల్లేలూయకు పాత్రుండు - అను దినము మ్రొక్కెదము
"సాగిల"

పాట:252
సిలువ చెంత చేరిన నాడు - కలుషములను కడిగి వేయున్
పౌలు వలెను సీలా వలెను - సిద్ధాపడిన భక్తులజూచి
1. కొండావంటి బండవంటి - మొండిహృదయం మండుచుండె

పండియున్న పాపులనైనా - పిలచుచుండె పరము చేర
"సిలువ"
2. వంద గొర్రెల మందాలోనుండి - ఒకటి తప్పి
ఒంటరియాయె
తొంబది తొమ్మిది గొర్రెలవిడచి - ఒంటరియైన గొర్రెను వెదకెన్
"సిలువ"
3. తప్పిపోయిన కుమారుండు - తండ్రిని విడచి తరలి పోయె
తప్పు తెలసి తిరిగి రాగా - తండ్రి యతని చేర్చుకొనెను
"సిలువ'
4. పాపి రావా పాపము విడచి - పరిశుద్ధుల విందులో చేరా
పాపుల గతిని పరికించితివా - పాతాళంభే వారి యంతం
"సిలువ"

పాట:253
సిల్వలో నాకై కార్చెను యేసు రక్తము
శిలనైన నన్ను మార్చెను యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
అమూల్యమైన రక్తము యేసు రక్తము
1. సమకూర్చు నన్ను తండ్రితో యేసు రక్తము
సంధి చేసి చేర్చును యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
ఐక్యపరచును తండ్రితో యేసు రక్తము
2. సమాధాన పరచును యేసు రక్తము
సమస్యలన్ని తీర్చును యేసు రక్తము

యేసు రక్తము ప్రభు యేసు రక్తము
సంపూర్ణ శాంతినిచ్చును యేసు రక్తము
3. నీతి మంతులుగా చేయును యేసు రక్తము
ధుర్నీతినంత బాపును యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
నిబంధన నిలుపును యేసు రక్తము
4. రోగములను బాపును యేసు రక్తము
దురాత్మన్ పారద్రోలును యేసు రక్తము
యేసు రక్తము ప్రభు యేసు రక్తము
శక్తి బలము నిచ్చును యేసు రక్తము

పాట:254
సిలువలో సాగింది యాత్రా కరుణామయుని దయగల పాత్ర (2)
ఇది ఎవరి కోసమో.... ఈ జగతి కోసమే ఈ జనుల కోసమే... "సిలువలో"
1. పాలుగారు దేహముపైనా - పాపాత్ముల కొరడాలెన్నో (2)
నాట్యమాడి నాయి నడి వీదిలో నడిపాయి (2)
నోరుతెరువ లేదాయె ప్రేమా...బదులు పలుక లేదాయె ప్రేమా
ఇది ఎవరి కోసమో.... ఈ జగతి కోసమే ఈ జనుల కోసమే... "సిలువలో"
2. చెళ్ళుమని కొట్టింది ఒకరు - ఆ మోముపైన ఊసింది మరియొకరు

బంతులాడి నారు భాదలను పెట్టినారు (2)
నోరుతెరువ లేదాయె ప్రేమా...బదులు పలుక లేదాయె ప్రేమా
ఇది ఎవరి కోసమో.... ఈ జగతి కోసమే ఈ జనుల
కోసమే... "సిలువలో"
3.వెనుక నుండి తన్నింది ఒకరు - తనముందు నిలచి నవ్వింది
మరియొకరు (2)
గేలిచేసి నారు పరిహాస మాడినారు (2)
నోరుతెరువ లేదాయె ప్రేమా...బదులు పలుక లేదాయె ప్రేమా
ఇది ఎవరి కోసమో.... ఈ జగతి కోసమే ఈ జనుల
కోసమే... "సిలువలో"

పాట :255
సీయోను పాటలు సంతోషముగ పాడుచు సీయోను
వెళ్లుదము || 2 ||
1. లోకాన శాశ్వతానందమేమియు లేదని చెప్పెను ప్రియుడేసు
|| 2 ||
పొందవలె ఈ లోకంబునందు కొంతకాలమెన్నో శ్రమలు ||
2 ||
2. ఐగుప్తును విడచినట్టు మీరు అరణ్యవాసులై ఈ ధరలో ||
2 ||
నిత్యనివాసము లేదిలలోన - నేత్రాలు కానునుపై నిల్పుడి ||
2 ||
3. మారాను పోలిన చేదైన స్థలముల ద్వారా
పోవలసియున్నానేమి || 2 ||

నీ రక్షకుండగు యేసే నడుపును మారని తనదు మాట నమ్మి
|| 2 ||
4. ఐగుప్తు ఆశలన్నియు విడచి రంగుగ యేసుని వెంబడించి
|| 2 ||
పాడైన కోరహు పాపంబుమాని విధేయులై విరాజిల్లుడి || 2
||
5. ఆనందమయ పరలోకంబు మనది అచ్చట నుండి
వచ్చునేసు || 2 ||
సీయోను గీతము సొంపుగ కలసి పాడెదము ప్రభు యేసుకి జై
|| 2 ||

పాట:256
స్తుతి సింహాసనాసీనుడా - యేసు రాజా దివ్యతేజ
1. అద్వితీయుడవు - పరిశుద్ధుడవు - అతి సుందరుడవు నీవె
ప్రభు
నీతి న్యాయములు నీ - సింహాసనాధారం
కృపా సత్యములు నీ సన్నిధానవర్తులు
2. బలియు అర్పణ కోరవు నీవు- బలియైతివి నా దోషముకై
నా హృదయమే నీ - ప్రియమగు ఆలయం
స్తుతి యాగమునే చేసెద నిరతం
3. బూరధ్వనులే నింగిలో మ్రోగగ - రాజాధి రాజ నీవే
వచ్చువేళ సంసిద్ధతతో - వెలిగే సిద్ధితో
పెండ్లికుమారుడా నిన్నెదుర్కొందును

పాట:257

స్తుతి పాత్రుడా -స్తోత్రార్హుడా - స్తుతులందుకో - పూజార్హుడా
ఆకాశమందు నీవు తప్ప - నాకెవ్వరున్నారు నా ప్రభు

1. నా శత్రువులు - నను తరుముచుండగా
నా యాత్మ నాలో కృంగెనే ప్రభు
నా మనస్సు నీవైపు - త్రిప్పిన వెంటనే
శత్రువుల చేతినుండి- విడిపించినావు కాపాడినావు

2. నా ప్రాణ స్నేహితులు- నన్ను చూచి
దూరాన నిలిచేరు - నా ప్రభూ
నీ వాక్య ధ్యానమే - నా త్రోవకు వెలుగై
నను నిల్పెను నీ సన్నిదిలో - నీ సంఘములో

పాట:258

స్తుతించిన సాతాన్ పారిపోతాడు - కునికితే తిరిగి వస్తాడు
స్తుతించి పాడి కోటను కూల్చేదం - స్తుతుల శక్తితో యెరుకో పట్టెదం

1. దావీదు పాడగా సౌలుకు విడెదల - 2
కలతలు తీరెను నెమ్మది దొరికెను -2 "స్తుతించి"

2. స్తుతించు దావీదుకు ధైర్యం నిండెను -2
విశ్వాశవాక్కుతో గొల్యాతున్ గెల్చెను -2 "స్తుతించి"

3. గొర్రెల కాపరి రాజుగా మారెను -2
ఆరాధన వీరునికి ప్రమోషన్ దొరెకెను -2 "స్తుతించి"

4. చేపకడుపులో యోనా స్తుతించెను -2
విడుదల పొంది నినెవె చేరెను -2

5. పెదవిపై స్తుతులు చేతిలో వాక్యం -2
స్వార్ధం నలుగ కొట్టి జయమును పొందెదం "స్తుతించి"

పాట:259
స్తుతి పాడనా నేను ననుకాచె యేసయ్యకు
నాజీవన దాతకు నను నడిపే ప్రభువుకు - 2
1. పాపములో పడియున్నవేళా - వదలక వడి చేర్చిన నాదేవా
నిదివ్య కాంతితో - నను నడిపే ప్రభువుకు - 2 "స్తుతి"
2. సోలిపోయి తూలుచున్నవేళా - వదలక నను నడిపిన నాదేవా
నా హృదయ ధ్యానమే నీకే అర్పింతును - 2 "స్తుతి"
3. భువినేలు రారాజు నీవనీ - పరలోక మహిమను ప్రకటించిన
నీ రెక్కల చాటునా నను దాచే ప్రభుడవు - 2 "స్తుతి"

పాట: 260
స్తుతి పాడెదను ప్రతి దినము స్తుతి పాడుటయే నా అతిశయము
అ.ప. దవళవర్ణుడా మనోహరుడా - రత్నవర్ణుడా నా ప్రియుడా " స్తుతి"
1. ఆరాధించెద అరునోదయమున - అమరుడ నిన్నే ఆశతీర - 2
ఆశ్రిత జనపాలకా - అందుకో నా స్తుతి మాలిక "దవళ"
2. గురి లేని నన్ను ఉరి నుండి లాగి - ధరి చేర్చినావే పరిశుద్ధుడా - 2

ఏమని పాడెద దేవా - ఏమని పొగడెద ప్రభువా "దవళ"
3. మతిలేని నన్ను శృతిచేసినావే - మృతినుండి నన్ను బ్రతికించినావే - 2
నీ లత నై పాడెద దేవా - నా పతివని పొగడెద ప్రభువా "దవళ"

పాట:261
స్తుతులనందుకో - స్తుతికి పాత్రుడా
ఘనతపొందుకో - స్తోత్రార్హుడా
అ. నీకే నా ఆరాధనా - నీకోసమే ఆలాపనా
నీకే నీకే నా హృదయార్పణ " స్తుతుల"
1 నీవంటి దేవుడె లేడు - నీకెవ్వడు సాటిరాడు "2
నీకే నా ఆరాధనా - నీకోసమే ఆలాపనా - నీకే నీకే నా హృదయార్పణ
2 నీలాంటి ఘనుడెవ్వడు - నీ తోటి సముడెవ్వడు "2"
నీకే నా ఆరాధనా - నీకోసమే ఆలాపనా - నీకే నీకే నా హృదయార్పణ

పాట:262
సుభా హో య సామ్ - రాత్ ఔర్ దిన్ - తేరాహి నామ్ - 2 - #3
ఈశుమేరే - ఈశుమేరే - 2 బజతారహూ తేరానామ్ - 2
సుభా హో య సామ్ - రాత్ ఔర్ దిన్ - తేరాహి నామ్ - 2
1. తు హర్ దిల్ మే - తు రంగత్ మే - ఇస్ దునియాకే హర్ ఎక్ తన్ మే - 2

ఈశు మేరే... - ఈశు మేరే తుహే సబ్కా మాలిక్ - దిల్ సే హే - లేరే తేరేనామ్
బజతారహు తేరానామ్ "సుభా హో"
2. తేరే ప్రశంషా ఇస్ దిన్ గావు - తేరే హి మహిమా సబ్ కో సునావు
రాత్ తుహీ... - రాత్ తుహి జీవన్కా మాలిక్ - జబ్ సే హే - లేరే తేరేనామ్ - 2
బజతారహు తేరానామ్ "సుభా హో"

పాట:263
సుధినం సర్వ జనులకు - సమధానం సర్వ జగతికి - 2
ప్రభుయేసుని జననమనాడు - వికసించెను మధినీ నేడు "సుధి"
1. చీకటి మరణంబులమయం - ఈ మానవ జీవిత మార్గం - ఆ...ఆ..ఆ.......2
పరముకు పధమై అరుధించె - వెలుగై యేసుడు ఉదయించె - 2 "సుధి"
2. కన్నీటితో నిండిన కనులను - ఇడుములన్నిటిని తుడువను - ఆ...ఆ..ఆ.......2
ఉదయించెను కాంతిగా నాడు - విరజిమ్మెను శాంతిని నేడు - 2 "సుధి"
3. వచ్చెను నరుడుగ ఆనాడు - తెచ్చెను రక్షణ ఆనాడే - ఆ...ఆ..ఆ......2
త్వరలో వచ్చును ఆరేడు - స్థిరపడుమా ఇక ఈనాడు - 2 "సుధి"

పాట:264

సుగుణాల సంపన్నుడా - స్తుతిగానాలవారసుడా
జీవింతును నిత్యము నీ నీడలో - ఆస్వాదింతును నీ మాటల మకరందము
1. యేసయ్య నీతో జీవించగానే - నా బ్రతుకు బ్రతుకుగా మారేనులే
నాట్యమాడెను నా అంతరంగము - ఇది రక్షణానంద భాగ్యమే "సుగుణాల"
2. యేసయ్య నిన్ను వెన్నంటగానే - ఆజ్ఞల మార్గము కనిపించెనే
నీవు నన్ను నడిపించగలవు - నేను నడువ వలసిన త్రోవలో "సుగుణాల"
3. యేసయ్య నీ కృప తలంచగానే - నా శ్రమలు శ్రమలుగా అనిపించలేదే
నీవు నాకిచ్చే మహిమయెదుట - ఇవి ఎన్న తగినవి కావే "సుగుణాల"

పాట:265

స్తోత్రముల్ స్తుతి స్తోత్రముల్ - వేలాది వందనాలు
కలుగాక నీకే మహిమ - ఎల్లప్పుడు - స్తుతి స్తోత్రముల్
యేసయ్యా...యేసయ్యా...యేసయ్యా (4)
1. శూన్యము నుండి సమస్తము కలుగజేసెను
నిరాకారమైన నా జీవితమునకు రూపము నిచ్చెను (2)

యేసే నా సర్వము - యేసే నా సమస్తము (2) " యేసయ్యా"
2. పరమును వీడి మానవునిగా భువికి ఏతెంచెను
మన పాపములు బాపగా శ్రమలు సహించి రక్తమును కార్చెను (2)
సిల్వలో బలియాయెను సజీవుడై తిరిగి లేచెను (2) " యేసయ్యా"

పాట:266
స్తోత్రింతుము నిను మాదు తండ్రీ - సత్యముతో నాత్మతో నెపుడు
పరిశుద్ధాలంకారములతో- దర్శించెదము - శరణం ...శరణం
1. శ్రేష్ట యీవుల నిచ్చినందున - శ్రేష్ట యీవుల యూట నీవే
త్రిత్వమై యేకత్వమైన త్రి - యేక దేవా శరణం...శరణం "స్తోత్రింతు"
2. పాపి మిత్రుడు,పాప నాశుడ - పరమ వాసుడ ప్రేమా పూర్ణుడ
వ్యోమ పీఠుడ, స్వర్గపూజ్యుడ- పరిశుద్ధాంగుడ,శరణం..శరణం "స్తోత్రింతు"
3. దవళ వర్ణుడ, రత్నవర్ణుడ- సత్యరూపి యనబడువాడ
నను రక్షించిన రక్షకుండ- నాథా నీకే శరణం ....శరణం "స్తోత్రింతు"
4. సంఘమునకు శిరస్సు నీవే - రాజనీకే నమస్కారములు
ముఖ్యముగను మూల రాయి - కోట్లకొలది శరణం..శరణం "స్తోత్రింతు"

5. నీదు సేవకుల పునాదిది - జ్ఞానమునకు మించిన తెలివి
అందముగను కూడుకొనుచు - వేడెదము శరణం ..శరణం
"స్తోత్రింతు"
6. రాజనీకే స్తుతి స్తోత్రములు - గీతముల మంగళ ధ్వనులు
శుభము ,శుభము,శుభము నిత్యము - హల్లెలూయ ఆమెన్,
ఆమెన్ "స్తోత్రింతు"

పాట:267
స్తోత్రబలి స్తోత్రబలీ మంచి దేవ నీకేనయ్యా
శుభవేళ ఆనందమే నాతండ్రీ నీ చిరుపాదమే
1. నిన్నటి బాధలంతా - నేటికి మాయమయ్యే -2
నెమ్మది ఉదయించే - అది శాశ్వతమైనదయ్యా -2
కోటి, కోటి స్తోత్రం డాడి (తండ్రి)- 2 "స్తోత్ర"
2. రేయంతా కాచితివి - మరుదినమిచ్చితివి -2
మరువని నా స్నేహమా - కలసి సంతోషింతును -2
కోటి, కోటి స్తోత్రం డాడి (తండ్రి)- 2 "స్తోత్ర"
3. నీసేవ మార్గములో - ఉత్సాహం నొసగితివి -2
ఉరికురికి పనిచేయ - నాకారోగ్యమిచ్చితివి
కోటి, కోటి స్తోత్రం డాడి (తండ్రి)- 2 "స్తోత్ర"
4. వేదన ధుఖ:మైనా - ఎన్నడు విడదీయదు -2
యేసయ్యా నీ నీడలో దిన దినం జీవింతును -2
కోటి, కోటి స్తోత్రం డాడి (తండ్రి)- 2 "స్తోత్ర"

పాట:268

స్వస్థపరచు యెహోవానీవే నీరక్తంతో మమ్ము కడుగు యేసయ్యా
మా ఆరోగ్యం నీవే - ఆదరణ నీవే - ఆనందం నీవేగా "స్వస్థ"
1. ఒక్క మాట మాత్రం నీవు సెలవిమ్ము వదలి పోవును వ్యాది బాదలన్నీ
శ్రమపడువారిని సేదతీర్చి సమకూర్చుము వారికి ఘనవిజయం "స్వస్థ"
2. పాపపు శాపము తొలగించుము అపవాది కట్లను విరిచివేయుము
క్రీస్తుతో నిత్యము ఐక్యముగా నీ మహిమలో నిత్యము వశింపనిమ్ము "స్వస్థ"

పాట:269
షారోను రోజా యేసే - పరిపూర్ణ సుందరుడు
ప్రేమ మూర్తియని - ఆదరించు వాడని
ప్రాణ ప్రియుని - కను గొంటిని
అడవులైనా లోయలైనా- ప్రభు వెంట నేనువెళ్ళెదను
1. యేసుని ఎరుగని వారెందరో వాంచతో వెళ్ళుటకు ఎవరువున్నారు (2)
దప్పికతో ఉన్న ప్రభువునకే (2)- శిలువను మోసే వారెవ్వరు
అడవులైనా లోయలైనా ప్రభు వెంట నేనువెళ్ళెదను "షారోను"
2. సీయోను వాసి జడియకుము పిలిచిన వాడు నమ్మదగిన వాడు (2)
చేసిన సేవను మరువకా (2) - ఆధరించి బహుమతులెన్నో

ఇచ్చును
అడవులైనా లోయలైనా ప్రభు వెంట నేనువెళ్ళెదను "షారోను"

పాట:270
సంతోషం నాకు సంతోషం - యేసు నాలో ఉంటే సంతోషం
సంతోషం నీకు సంతోషం - యేసు నీలో ఉంటే సంతోషం
హల్లేలుయా ఆనందమే - ఎల్లవేళ నాకు సంతోషమే

1. గంతులు వేసి చప్పట్లు కొట్టి దావీదువలె పాడనా...
నాకై రక్తాన్ని చిందించి శుద్ధునిగాచేసిన
యేసంటే నాకు సంతోషం - 2 || హల్లేలూయా ||
2. ఆత్మతోను సత్యముతోను ఆరాధన చేయనా...
నాకై ఆత్మను ప్రోక్షించి పరలోకం చేర్చిన
యేసంటే నాకు సంతోషం - 2 || హల్లేలూయా||

పాట:271
హల్లేలూయా పాట - యేసయ్య పాట
పాడాలి ప్రతి చోట... - పాడాలి ప్రతి నోట
అ.ప.హల్లేలూయా హల్లేలూయా హల్లేలూయా (4)
1. కష్టలెన్నో కలిగినా - కన్నీరుయే మిగిలినా
స్తుతి పాటలే పాడుమా - ప్రభు యేసునే వేడుమా"2"
2. చెరసాలలో వేసినా- బంధాలు బిగియించినా

స్తుతి పాటలే పాడుమా - ప్రభు యేసునే వేడుమా"2"

పాట:272

హల్లేలూయ స్తుతి మహిమా ఎల్లపుడు దేవుని కిచ్చెదము
ఆ... హల్లెలూయ, హల్లెలూయ. హల్లెలూయ -2
"హల్లేలూయ"

1. అల సైన్యములకు అధిపతియైన - ఆ దేవుని స్తుతించెదము - 2
అల సంద్రములను దాటించిన - ఆ యెహోవాను స్తుతించెదము - 2 "హల్లే"

2. ఆకాశము నుండి మన్నాను పంపిన - ఆ దేవుని స్తుతించెదము - 2
బండనుండి మధుర జలమును పంపిన - ఆ యెహోవాను స్తుతించెదము - 2 "హల్లే"

3. పరలోకము నుండి ధరకేతించిన - దేవుని స్తుతించెదము - 2
నసియించు దానిని వెదకి రక్షించిన - యేసుని స్తుతించెదము - 2 "హల్లే"

పాట:273

హే ప్రభుయేసు హే ప్రభుయేసు హే ప్రభు దేవసుతా
సిల్వధరా - పాపహరా - శాంతికరా "హే ప్రభు"

1. శాంతి సమాధానాధిపతీ - స్వాంతములో ప్రశాంతనిధి
శాంతిస్వరూప జీవనదీపా - శాంతి సువార్తనిధీ "సిల్వ"

2. తపములు తరచిన నిన్నేకదా - జపములు గొలిచిన నిన్నేగదా
విఫలులు చేసిన విజ్ఞాపనలకు -సఫలత నీవెకదా "సిల్వ"

3. మతములు వెదకిన నిన్నేకదా - వ్రతములుగోరిన నిన్నేగదా
పతితులు దేవుని సుతులని నేర్పిన - హితమతి నీవెగదా "సిల్వ"

4. పలుకులలో నీ శాంతికథ - తొలకరి వానగా కురిసెగదా
మలమల మాడిన మానవ హృదయము- కలకల లాడెగదా "సిల్వ"